


www.navabhoomi.in | epaper.navabhoomi.in
RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 24 మంగళవారం జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 279
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## డ్రగ్స్ కేసులో సినీహీరో శ్రీరామ్ అరెస్ట్



2 తెలుగులో అనేక సినిమాల్లో నటించిన శ్రీరామ్

## బీజేపీకి షాక్.. విసవదార్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఆప్ ఘన విజయం



4 మోదీ సొంత గడ్డపై ఆప్ గెలుపు విసవదార్‌లో బీజేపీకి ఘోర పరాజయం

## ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఫోన్ టాపింగ్

టాలీవుడ్‌కు షాకింగ్

ఉలిక్కి పడ్డ సినీ జీవులు




2

## నిన్ను చంపేస్తాం!



5 మెదక్ ఎంపీ రఘు నందనరావుకు బెదిరింపుకాల్

## భగ్గుమన్న చమురు ధరలు



10 ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్ రంగంలో సంక్షోభం

## దళిత పైలట్‌కు ఘోర అవమానం



11 'నీకు విమానం నడిపే అర్హత లేదు.. పోయి చెప్పులు కుట్టుకో... అన్న అధికారి

# భీకర యుద్ధం



- ఇజ్రాయిల్ దాడుల్లో 500 మంది మృతి : ఇరాన్ మీడియా
- దాడుల్లో సుమారు మూడు వేల మందికి గాయాలు
- ఇరాన్ ఆంక్షలు విధించడం వల్ల దేశంలోకి వెళ్లలేకపోతున్న పలు మీడియా సంస్థలు
- ఇరాన్‌లో మృతుల సంఖ్య ఎక్కువగానే ఉందన్న మానవ హక్కుల సంస్థ

**టెహ్రాన్-నవభూమిబ్యూరో:** ఇజ్రాయిల్ చేపడుతున్న దాడుల్లో ఇప్పటి వరకు 500 మంది మరణించినట్లు ఇరాన్ మీడియా ప్రకటించింది. జూన్ 13వ తేదీ నుంచి ఇరాన్‌పై ఇజ్రాయిల్ అటాక్ చేస్తున్న విషయం తెలిసిందే. మృతుల సంఖ్యపై ఇవాళ ఆ దేశ ఆరోగ్యశాఖ ప్రకటన చేసింది. ఇజ్రాయిల్ నిర్వహించిన దాడుల్లో సుమారు మూడు వేల మంది గాయపడినట్లు ఇరాన్ స్టేట్ మీడియా తెలిపింది. అయితే అంతర్జాతీయ మీడియాపై ఇరాన్ ఆంక్షలు విధించడం వల్ల పలు మీడియా సంస్థలు ఆ దేశంలోకి వెళ్లలేకపోతున్నాయి. ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇరాన్‌లో ఎంత నష్టం జరిగిందన్న దానిపై స్పష్టమైన అంచనా వేయడం వీలుకావడం లేదు. ఇరాన్‌లో పనిచేస్తున్న మానవ హక్కుల సంస్థ మాత్రం మృతుల సంఖ్య రెట్టింపుగా ఉండే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నది. ఫోర్డో భూగర్భ అణు కేంద్రంపై ఇవాళ జరిగిన దాడులు గురించి ఇజ్రాయిల్ రక్షణ దళాలు ప్రకటన చేశాయి. ఫోర్డో అణు కేంద్రానికి వెళ్లే మార్గాలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. యాక్సెస్ రూట్లను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఆదివారం తెల్లవారుజామున అమెరికాకు చెందిన బీ2 బాంబర్లు.. ఫోర్డో న్యూక్లియర్ సైట్‌పై బంకర్ బస్టర్ బాంబర్లతో దాడి చేసిన విషయం తెలిసిందే.

ఇరాన్ గగనతలంలోకి కమర్షియల్ విమానాలు ప్రవేశించడం లేదు. ప్రస్తుత డేటా ప్రకారం ఇరాన్ గగన క్షేత్రాన్ని కమర్షియల్ ఫ్లయిట్స్ దూరంగా పెట్టినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో పాటు ఇరాక్, సిరియా, జోర్డాన్, లెబనాన్ ఎయిర్‌స్పేస్‌ను కూడా విమానాలు వాడుకోవడంలేదు. దుబాయ్ ఎయిర్‌పోర్టులో ఇవాళ సుమారు 120 విమానాలు ఆలస్యం అయ్యాయి. జోర్డాన్‌లోని క్వీన్ అలియా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 40 శాతం విమానాలు రద్దు అయ్యాయి. దుబాయ్‌కి వెళ్లే విమానాలను జూలై 3వ తేదీ వరకు యునైటెడ్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. దుబాయ్, దోహాలకు బ్రిటీష్ ఎయిర్‌వేస్ తన విమానాలను రద్దు చేసింది.

# కొండాపై చర్యలు!

- కొండాపై చర్యలు తీసుకోవాల్సిందేనంటున్న వరంగల్ జిల్లా నేతలు
- అసమ్మతుల రాగాలాపనలపై నివేదికలు తెప్పించుకున్న అధినాయకత్వం
- పరిశీలకుల నుంచి తెప్పించుకున్న నివేదికలపై చర్చలు
- కొండా మురళీ సొంత పార్టీ నేతలపై చేసిన విమర్శలపై ఆరా
- కొండాపై కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయం..!?

2



వరంగల్-నవభూమిబ్యూరో

తెలంగాణ కాంగ్రెస్‌లో కొండా దంపతుల తీరు వివాదాస్పదంగా మారుతోంది. మంత్రిగా ఉంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తాజాగా, కొండా మురళీ సొంత పార్టీ నేతల పైన చేసిన కామెంట్స్ పెద్ద ఎత్తున దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యల పైన పార్టీ అధినాయకత్వానికి ఫిర్యాదులు అందాయి. పార్టీ రాష్ట్ర నాయకత్వం పరిశీలకుల నుంచి నివేదికలు తీసుకుంది. వరంగల్ జిల్లా నేతలు తాజా పరిణామాలపైన గుర్రుగా ఉన్నారు. తాజాగా అందిన నివేదికల ప్రకారం కొండా మురళీ పైన చర్యలకు పార్టీ నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం.

కొండా దంపతులు కాంగ్రెస్‌లో వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్

# టీ-కాంగ్రెస్‌లో స్థానిక జగడం

- స్థానిక సంస్థల ఎన్నికలపై టీకాంగ్రెస్ కసరత్తు
- అత్యధిక శాతం గెలుపొందేందుకు వ్యూహం
- జిల్లాలు,మండలాల నుంచి పార్టీ నేతలపై నివేదికలు
- తెప్పించుకున్న పరిశీలకురాలు మీనాక్షి నటరాజన్
- పార్టీలో అనైక్యత,సీనియర్ల మధ్య విభేదాలు
- మంత్రులు,ఎమ్మెల్యేలకు మధ్య వివాదాలు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

టీ-కాంగ్రెస్‌లో 'స్థానిక' జంఝాటం మొదలైంది. ఈ క్రమంలోనే 'పంచాయతీరాజ్ సంఘటన్' పేరుతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ ని విజయతీరాలకు చేర్చేందుకు, స్థానికంగా నాయకుల మధ్య సఖ్యతను పెంచేందుకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు.

తెలంగాణ కాంగ్రెస్‌లో పెద్ద గుబులే కనిపిస్తోంది. జిల్లాలు, మండలాల వారీగా నాయకులపరిస్థితిపై నివేదికలు తెప్పించుకుంటున్న పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్.. అనేక సమస్యలు ఉన్నట్టుగా గుర్తించారు. పార్టీలోనే ఐక్యత లేకపోవడం.. సీనియర్ వర్సెస్ సీనియర్ అన్నట్టుగా కొన్ని జిల్లాల్లో వ్యవహారాలు నడుస్తుండడం గమనించారు. ఇక, మంత్రులకు -ఎమ్మెల్యేలకు మధ్య వివాదాలు కూడా కొన్ని జిల్లాల్లో కొనసాగుతున్నాయి. మరోవైపు.. పార్టీలో 'కోవర్టులు' ఉన్నారన్నది కీలక విషయం. దీనికితోడు.. సొంత పార్టీ ప్రభుత్వంపైనే కొందరు తీవ్ర విమర్శలు చేయడం.. మీడియా మీటింగులు పెట్టి విమర్శలు గుప్పించడం వంటివి రాజన్ కు.. తీవ్ర తలనొప్పిగా మారింది. అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారన్నది నటరాజన్ ఆవేదనగా ఉంది. కలసి కట్టుగా ముందుకు సాగకపోవడం కూడా.. చర్చకు వస్తోంది. ఈ ప్రభావం వచ్చే స్థానిక ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆమె యోచిస్తున్నారు. ఈ క్రమంలోనే 'పంచాయతీరాజ్ సంఘటన్' పేరుతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ ని విజయతీరాలకు చేర్చేందుకు, స్థానికంగా నాయకుల మధ్య సఖ్యతను పెంచేందుకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా అంతర్గత కుమ్ములాటలు లేకుండా చూడాలని.. పార్టీ అధికారంలో ఉన్న విషయాన్ని అందరూ గ్రహించేలా చేయాలని కూడా ఆమె దిశానిర్దేశం చేశారు. "ఒకవైపు వ్యతిరేక మీడియా ఉంది. మరోవైపు.. మనలో మనమే తన్నుకుంటున్నాం. ఈ పరిస్థితి ఎక్కడా లేదేమో." అని తీవ్ర నిర్వేద వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ క్రమంలోనే స్థానికంగా జరిగే ఎన్నికలకు పార్టీని ఇప్పటి నుంచి సమాయత్తం చేయడం..


# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్సు

- ఫ్రీ బస్సు కారణంగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం
- కూటమి ప్రభుత్వ కార్యక్రమం సుపరిపాలనలో తొలి అడుగు
- స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడి
- గత వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్న సీఎం
- ఏడాది పాలన పూర్తి సందర్భంగా సమావేశం హాజరైన సీఎం చంద్రబాబు

2

అమరావతి-నవభూమిబ్యూరో

డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడాది కాలంలోనే చేసి చూపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఊహించిన దానికంటే ఎక్కువగానే పనులు చేశామని, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన



# రెండేళ్లలో డజను పెళ్లిళ్లు

- రెండేళ్లలో డజను పెళ్లిళ్లు
- డబ్బున్న పురుషులే టార్గెట్
- నిత్య పెళ్లికూతురి మోసాలు
- అండగా మరో ముగ్గురు.. అంతా కలిసి కోట్లు దండుకుంటున్నారు
- అమలాపురం ఎస్పీకి బాధితుల ఫిర్యాదు



2

**అమలాపురం-నవభూమిబ్యూరో:** భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి విడాకుల కోసం ప్రయత్నిస్తున్న వారే ఆమె లక్ష్యం. ఇలా రెండేళ్లలో ఏకంగా డజను పెళ్లిళ్లు చేసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఈ నిత్య పెళ్లికూతురి బాగోతంపై పలువురు బాధితులు అమలాపురంలోని జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం చేయాలని ఎస్పీ

## జగన్ పర్యటన వల్ల మరొకరు బలి

### జగన్ ర్యాలీ కారణంగా సకాలంలో వైద్యం అందక ఓ యువకుడు

2

సత్తెనపల్లి-నవభూమిప్రతినిధి

వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన వల్ల మరొకరు బలయ్యారు. జగన్ ర్యాలీ కారణంగా సకాలంలో వైద్యం అందక ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. జూన్ 18వ తేదీన సత్తెనపల్లికి చెందిన 22 ఏళ్ల తెల్లజర్ల మధు కళ్లు తిరిగిపడిపోయాడు. దీంతో అతడ్ని స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మధును పరీక్షించిన వైద్యులు అతడికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని ధ్రువీకరించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు తీసుకెళ్లమని సూచించారు. ఈ నేపథ్యంలోనే అంబులెన్సులో మధును గుంటూరుకు తరలించారు. అయితే, సత్తెనపల్లిలో వైసీపీ శ్రేణుల ర్యాలీలో

# 15 ఎకరాలున్న రైతుకూ రైతు భరోసా

- తెలంగాణ రైతులకు భారీ శుభవార్త..
- ఒక్కొక్కరి అకౌంట్‌లోకి రూ. 90,000..
- తాజాగా రూ. 513 కోట్లను విడుదల
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను సకాలంలో అందించి అన్నదాతలకు ఆసరాగా నిలుస్తోంది రేవంత్ సర్కార్. వానాకాలం సీజన్ మొదలు కావడంతో రైతు భరోసా నిధులను శరవేగంగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తుంది. జూన్ 16 నుంచి రైతు భరోసా నిధుల పంపిణీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. జూన్ 23న 15 ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు అందనున్నాయి.

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతు భరోసా పథకం తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ పథకం కింద ప్రతి ఎకరాకు రూ. 6వేలు పెట్టుబడి సాయం రైతులకు అందిస్తుంది రేవంత్ సర్కార్. ఈ ఏడాది వానాకాలం సీజన్ కు సంబంధించిన నిధులను జూన్ 16 న సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం

# వైసీపీ కీలక భేటీ

- కేసుల వేళ జగన్ ఊహించని నిర్ణయం
- 25న పార్టీ ముఖ్యులతో సమావేశం
- తాడేపల్లికి రావాల్సిందిగా ఆహ్వానాలు
- ముఖ్య నేతల సమావేశంలో జగన్ దిశా నిర్దేశం

2



అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలను అమలు చేస్తోంది. రాజకీయంగానూ రూటు మార్చింది. జగన్ ను రాజకీయంగ ఉక్కిరి బిక్కిరి చేసేలా కొత్త కార్యాచరణ తో ముందుకు వెళ్తోంది. అటు మాజీ సీఎం జగన్ సైతం కూటమిని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా సింగయ్య మరణం విషయంలో కొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. జగన్ తో పాటుగా పార్టీ ముఖ్య నేతల పైనా కేసు నమోదైంది. ఈ సమయంలోనే జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2
హైదరాబాద్
మంగళవారం
24 । జూన్ । 2025

# అంగన్‌వాడీల భవన నిర్మాణాల ప్రక్రియ వేగవంతం



హైదరాబాద్, జూన్ 22 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించింది. ఈ ఏడాది 1,148 అంగన్‌వాడీ భవనాలను నిర్మించాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటికే 813 చోట్ల స్థలాలను గుర్తించారు. మండలానికి రెండు చొప్పున 1,144 గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించాలని లక్ష్యం పెట్టుకోగా 549 గ్రామాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. ప్రధానంగా భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో స్థలాల గుర్తింపునకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి అధికారులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. దీంతో స్థలాల గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఉపాధి హామీ నిధుల ద్వారా ఒక్కో పంచాయతీ భవన నిర్మాణ కోసం రూ.20 లక్షలు ఖర్చు చేయనున్నారు. అంగన్‌వాడీ భవనం కోసం ఉపాధి హామీ నిధుల ద్వారా రూ.8 లక్షలు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.2 లక్షలు, మహిళా శిశు సంక్షేమం నుంచి రూ.2 లక్షలతో కలిపి రూ.12 లక్షలు వెచ్చించనున్నారు. మార్చి నాటికి నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికార యంత్రాంగం కసరత్తులు చేస్తోంది. ఈ భవనాలన్నీ ఒకేలా ఉండేలా నమూనా రూపొందించాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. స్థలాల గుర్తింపు ప్రక్రియ చివరి దశలో ఉన్న నేపథ్యంలో త్వరలో నూతన భవనాలకు శంకు స్థాపన చేస్తామని ఆమె తెలిపారు.

## నవ వార్త




## దూకుడు పెంచిన సిట్.. మాజీ సీఎస్ కీలక వాంగ్మూలం



**హైదరాబాద్-నవభూమి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) దూకుడు పెంచింది. అందులోభాగంగా సోమవారం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్( ఎస్ఐబీ) రివ్యూ కమిటీ ప్యానల్‌ను తప్పుదోవ పట్టించిందని తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి వాంగ్మూలం ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కోసం ఎస్ఐబీ పంపిన నెంబర్లపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు మాజీ సీఎస్ ఈ సందర్భంగా వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు స్టేట్‌మెంట్‌ను సైతం సిట్ అధికారులు రికార్డు చేశారు. మావోయిస్టు సానుభూతిపరులు ఉగ్రవాద సంబంధిత సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నారని ఎస్ఐబీ నుంచి రివ్యూ కమిటీకి లేఖ ఇచ్చినట్లు గుర్తించారు.

మరోవైపు ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ నేతల వాంగ్మూలాలను సిట్ అధికారులు నమోదు చేస్తున్నారు. ఆ క్రమంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఇక సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి బరిలో దిగిన సమయంలో.. ఆయనతోపాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్లు సైతం ట్యాప్ అయినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించారు. అలాగే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత బిళ్ల సుధీర్ రెడ్డి వాంగ్మూలాన్ని సైతం నమోదు చేశారు. ఆ క్రమంలో వాంగ్మూలాల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రండి



**కామారెడ్డి-నవభూమి:** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పీసీసీ లీగల్ సెల్ కామారెడ్డి జిల్లా చైర్మెన్ దేవరాజు గౌడ్ ఫోన్‌ను ట్యాపింగ్ చేసినట్లు తేలడంతో విచారణకు హాజరుకావాలని ఆయన్ను సిట్ బృందం ఆదేశించింది. కామారెడ్డిలో పోటీ చేసిన కేసీఆర్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు ముఖ్య నేతల ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి.నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేయగా ఎన్నికల వ్యవహారాన్ని చూసుకున్న ఆయన సోదరుడు కొండల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ముఖ్యనేతలపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిఘా పెట్టింది. క్రియాశీలకంగా పనిచేసిన దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ బృందం గుర్తించింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు దేవరాజ్‌కు ఫోన్‌చేసి వారం రోజుల్లో జూబ్లీహిల్స్ పీఎస్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు.

## ఈటెల రూట్ ఎటు...టార్గెట్ చేస్తున్నారుగా ?

**హైదరాబాద్-నవభూమి:** బీజేపీలో నాలుగేళ్ళ క్రితం చేసిన తెలంగాణా సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న ధీటైన పోరాటం చేసిన వారుగా ఈటెల రాజెందర్ కి ఎంతో పేరుంది. ఆయనది తెలంగాణా రాష్ట్ర రాజకీయాల్లో పాతికేళ్ల చరిత్ర. అనేక పర్యాయాలు ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. అంతే కాదు మంత్రిగా కూడా వివిధ కీలక శాఖలకు పనిచేశారు కేసీఆర్ కి తలలో నాలుకగా ఆనాటి టీఆర్ఎస్ లో నంబర్ టూ గా వ్యవహరించేవారు. అయితే తరువాత కాలంలో కేసీఆర్ తో విభేదాలు రావడంతో పాటు పార్టీలో కేటీఆర్ ప్రాధాన్యత పెరగడంతో ఈటెలని మెల్లగా సైడ్ చేస్తూ వచ్చారన్నారన్న భావం ఆయన వర్గంలో కలిగింది. ఇక కారు పార్టీకి తామూ యజమానులమని ఆయన ప్రకటించిన తరువాత దారులు వేరయ్యాయి. ఒక ఫైన్ మార్నింగ్ ఆయనను పార్టీ దూరం పెట్టేసింది. ఆ సమయంలో విపక్షంలో కాంగ్రెస్ బీజేపీ రెండూ ఉన్నాయి. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలో చేరితేనే తెలంగాణాలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నుంచి రక్షణ ఉంటుందని భావించి కాంగ్రెస్ ఉంచి మంచి ఆహ్వానం ఉన్నా సరే ఈటెల కమలం తీర్థం పుచ్చుకున్నారు. ఇది వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం అంటున్నారు. ఇక చూస్తే బీజేపీలో చేరినా ఈటెలకు అక్కడ సరైన ప్రాధాన్యత లేదని అంటున్నారు. బీజేపీలో మొదటి నుంచి ఉన్న బలమైన బీసీ నేత బండి సంజయ్ కే ప్రాముఖ్యత ఉంటూ వచ్చింది. ఇక ఆయన కేంద్ర మంత్రి కూడా అయ్యారు. బీజేపీలో ఎవరు చేరినా టికెట్ ఇచ్చి ఎంపీ ఎమ్మెల్యేలు చేస్తారు కానీ పదవుల విషయానికి వచ్చేసరికి మాత్రం పార్టీలో మొదటి నుంచి ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తారు అన్నది అందరికీ తెలిసిందే. దాంతోనే ఈటెల వర్గం కలత చెందుతోంది అంటున్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన ఈటెలకు కచ్చితంగా కేంద్ర మంత్రి పదవి ఖాయమని అనుకున్నారు. అయితే అది దక్కలేదు. ఇక తెలంగాణా బీజేపీ అధ్యక్ష పదవి కూడా దక్కలేదు. దాంతో ఆయన వర్గం అసంతృప్తితో రగులుతోంది అని అంటున్నారు. దాంతోనే ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద విచారణ కమిటీ వేస్తే దాని ముందుకు వెళ్ళిన ఈటెల కేసీఅర్ ని సమర్ధిస్తూ మాట్లాడారు. కేసీఆర్ తప్పేమీ లేదని మీడియా ముఖంగానే చెప్పారు. దాంతో బీజేపీ నేతలు షాక్ తిన్నారు. ఈటెల ఎందుకిలా మాట్లాడుతున్నారు ఆయన మనసులో ఏముంది అన్నది కమలనాధులలో చర్చగా మారింది. ఇక లేటెస్ట్ గా చూస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈటెల మీద పరోక్ష విమర్శలు చేస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఏవరైనా సరే కాళేశ్వరం ప్రాజెక్ట్ ని సమర్ధించడం ముమ్మాటికీ తప్పు అని బండి హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీలో ఉంటే పార్టీ స్టాండ్ మేరకే మాట్లాడాలని అంతే తప్ప వ్యక్తిగతాలు ఎవరికీ ఉండరాదని ఈటెలకు స్ట్రాంగ్ గానే చెప్పేశారు. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అని అవినీతి అక్రమాలలో కూడుకున్న ప్రాజెక్ట్ అది అని బండి సంజయ్ అన్నారు. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్ట్ ని సమర్ధించడం ఎంత మాత్రం మంచిది కాదని ఈటెలకు సూచించారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతితో పాటు ఫోన్ ట్యాపింగ్ మీద కూడా సీబీఐ విచారణకు ఆయన డిమాండ్ చేశారు. ఇవన్నీ పక్కన పెడితే ఈటెల పార్టీ స్టాండ్ కి యాంటీగా వెళుతున్నారు అని బండి సంజయ్ చెప్పకనే చెప్పారా అన్న చర్చ సాగుతోంది. మరో వైపు చూస్తే ఈటెల బీఆర్ఎస్ నేతలకు మళ్ళీ టచ్ లోకి వచ్చారని గుసగుసలు గుప్పుమంటున్నాయి. ఈటెల బీఆర్ఎస్ లో తిరిగి చేరుతారని ఆయనను చేర్చుకోవడానికి కూడా బీఆర్ఎస్ అధినాయకత్వం సుముఖంగా ఉందని కూడా గాసిప్స్ పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్సు

**(1వపేజీ తరువాయి)**అనుభవంతో, ప్రతిసారీ సమర్ధవంతమైన, సుపరిపాలన అందించానని గుర్తుచేశారు.

**గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం**
ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారి అసమర్థ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పెట్టుబడి దారుల్లో విశ్వాసం దెబ్బతిన్నదని ఆరోపించారు. 3 రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రగతి ఆగి పోయిందని, ఈ 'మూడు ముక్కలాట'తో రాష్ట్రా నికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, వైసీపీ హయాంలో నిధులు పక్కదారి పట్టి దుర్వినియో గం అయ్యాయని విమర్శించారు.

**అధికారంలోకి రాగానే కీలక నిర్ణయాలు, సంక్షేమానికి పెద్దపీట**
తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి కీలక దస్త్రాలపై సంతకాలు చేశామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యా ప్తంగా 213 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పథకం హామీని నిలబెట్టుకున్నామని, అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామని తెలిపారు.

**శాంతిభద్రతలు, అభివృద్ధి పనులు**
రాయలసీమలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని, గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి నిర్మాణ పనులను తిరిగి పట్టాలెక్కించామని, మూడేళ్లలో పూర్తి చేసి ప్రధాని మోదీని ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తా మని అన్నారు.

పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారని, విశాఖ రైల్వే జోన్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

**స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 మా లక్ష్యం**
స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనే ధ్యేయంగా పనిచేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2.6 లక్షలుగా ఉందని, 2047 నాటికి దీనిని రూ.55 లక్షలకు పెంచడమే లక్ష్యమని నిర్దేశించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరాయంగా రెవెన్యూ వృద్ధి చెందుతుందని, 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ గణనీయంగా పెరగాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీ-4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలివితేటలను ఆచరణలో పెట్టినప్పుడే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు.

## మాగంటి గోపినాథ్ క్షుద్రపూజల కారణంగానే చనిపోయారా..?



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ జూన్ 8న కన్నుమూసిన సంగతి తెలిసిందే. జూన్ 5న ఆయనకు గుండెపోటు రావడంతో హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చేర్చారు. మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ జూన్ 8న ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆయన మూత్రపిండాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. అయితే ఆయన మృతి విషయంపై తాజాగా ఓ సంచనల విషయం వెలుగులోకి వచ్చింది. క్షుద్రపూజల కారణంగానే అతడు చనిపోయినట్లు ఓ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ ప్రముఖ కన్వెన్షన్ నిర్వాహకుడు ఓ వ్యక్తిని బెదిరిస్తూ.. మాగంటి గోపినాథ్ తాను చేసిన పూజల కారణంగానే చనిపోయినట్లు వెల్లడించాడు. తనతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని పూజ స్టార్ట్ చేస్తే శవాలు లేవాల్సిందేనంటూ ఓ బీఆర్ఎస్ నేతకు ధమ్కీ ఇచ్చిన ఆడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. నగరానికే చెందిన ఓ బీఆర్ఎస్ నేతకు కన్వెన్షన్ నిర్వాహకుడు కాల్ చేశాడు. తన దారికి అడ్డొస్తున్నావని.. నీ ప్రాణానికే ప్రమాదమంటూ డెడ్లీ వార్నింగ్ ఇచ్చాడు.'గట్టిగా యాది పెట్టుకో.. ఇయ్యాల్టి నుంచి 15 రోజులు. నీ డౌన్‌పాల్ స్టార్ అవుతది. సేమ్ మాగంటి గోపినాథ్ మీద ఎద్దైతే స్టార్ చేసిన్నో నీ మీద కూడా అదే స్టార్ట్ చేసిన. 15 రోజుల లోపల నువ్వు అదే స్మశానంలో ఎండ్ అయితవ్. రాసిపెట్టుకో. నాతో పెట్టుకున్నవ్.. సేమ్ పూజ స్టార్ట్ చేసిన శుక్రవారం పూట 15 రోజుల లోపల నువ్వు నాశనం అయిపోతవ్. మాగంటికి వచ్చిన రోగం వచ్చి సస్తవ్. 15 రోజులు రాసిపెట్టుకో ఇయ్యాల్టి నుంచి. అల్రెడీ పూజ స్టార్ట్ చేసిన 15 రోజులు అంతే. నన్ను బెదిరిస్తవా.. నువ్వెంత నీ బతుకెంత..? రూ. 100 కోట్లు ఖర్చు పెట్టయినా సరై నిన్ను రోడ్డు మీదకు తీసుకొస్తా. నీకు కిడ్నీ రోగమొస్తది. రేపు పొద్దుట్నుంచి ఎక్కడ నొప్పి స్టార్ట్ అయితదో సూడు. చెప్పి చేస్తున్న నీ పని ఖతం.' అంటూ ఆ ఫోన్ కాల్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. ప్రస్తుతం ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. మాగంటి క్షుద్ర పూజల కారణంగానే చనిపోయాడా ? అనే చర్చ మ్మొదలైంది.అయితే సాంకేతికత అభివృద్ధి చెంది మనిషి అంతరిక్షం వైపు దూసుకెళ్తున్నా.. కొందరిలో మాఢ నమ్మకాల జాడ్యం పోవటం లేదు. ఇంకా క్షుద్రపూజలు, బనామతి అంటూ అంధత్వంలో కొట్టుమిట్టాడుతున్నారు. మంత్రాలకు చింత కాయలు రాలవనే.. సామెతను మరిచిపోయి ఒకరమైన చీకటి ప్రపంచంలో బతుకీడుస్తున్నారు. అందుకు తాజా వైరల్ ఆడియోనే నిదర్శనం.

# డ్రగ్స్ కేసులో పోలీసుల అదుపులో హీరో?

**చెన్నై-నవభూమి:**తమిళ సినీ పరిశ్రమలో డ్రలిగ్స్ కేసు మరోసారి చర్చనీయాంశమైంది. ప్రముఖ నటుడు శ్రీరామ్ (అసలు పేరు శ్రీకాంత్)ను చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రలిగ్స్ కొనుగోలు కేసులో అదుపులోకి తీసుకున్నట్టు మీడియాలో వార్తల వస్తున్నాయి. %దీఎ: ఎబజుఖుఎఱ ఐవంఎ ఎ 23 జీబఅవ 2025 4:29 ుపీ ూఘ్తుతీవ%: తమిళ సినీ పరిశ్రమలో డ్రలిగ్స్ కేసు మరోసారి చర్చనీయాంశమైంది. ప్రముఖ నటుడు శ్రీరామ్ (అసలు పేరు శ్రీకాంత్)ను చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ పోలీసులు డ్రలిగ్స్ కొనుగోలు కేసులో అదుపులోకి తీసుకున్నట్టు మీడియాలో వార్తల వస్తున్నాయి. ప్రముఖ తమిళ రాజకీయ నాయకుడు, మాజీ ఏఐఏడీఎంకే నేత ప్రసాద్ వద్ద నుండి మాదక ద్రవ్యాలు కొనుగోలు చేసినట్లు ఆరోపణల నేపథ్యంలో శ్రీరామ్‌పై కేసు నమోదైంది. తిరుపతికి చెందిన శ్రీకాంత్ నటనపై ఆసక్తితో చెన్నై వెళ్లి సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. తమిళంలో 'రోజా కూటం' సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమా తెలుగులో 'రోజా పూలు'గా విడుదలైంది. అప్పటికే తెలుగులో శ్రీకాంత్ అనే హీరో ఉండటం వల్ల తన పేరును శ్రీరామ్‌గా మార్చుకున్నారు. ఆ తర్వాత 'ఒకరికి ఒకరు', 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే', 'పోలీస్ పోలీస్' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ! ఇటీవల శ్రీరామ్ 'హరికథ' అనే వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కాగా డ్రలిగ్స్ కేసులో ఆయన పేరు బయటకు రావడం కోలీవుడ్‌లో సంచలనంగా మారింది. చెన్నై నార్కోటిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ అధికారులు శ్రీరామ్‌ను అదుపులోకి తీసుకొని, నుంగంబాక్కం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ రెండు గంటలపాటు ఆయనను విచారించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ శాంపిల్స్ సేకరించారు. ఈ కేసులో శ్రీరామ్‌తో పాటు ప్రసాద్, మరో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ అయ్యారని మీడియాలో వార్తలు వస్తున్నాయి. వారిని విచారిస్తున్న సమయంలో శ్రీరామ్ పేరు బయటకు రావడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. పూర్తి ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. శ్రీరామ్ అరెస్ట్ కావడంతో తమిళ సినీ పరిశ్రమలో కలకలం రేగింది. 'స్నేహితులు' సినిమాలో అగ్రహీరో విజయ్, జీవాతో కలిసి నటించిన శ్రీరామ్, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో పలు చిత్రాల్లో తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. తాజాగా ఆయన నటించిన 'ఎర్రచీర' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ కేసులో ఇంకా ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయోనన్న ఉత్కంఠ కోలీవుడ్‌ను చుట్టుముట్టింది. సినీ, రాజకీయ రంగాల్లో ఈ ఘటన పెద్ద దుమారం రేపుతోంది.

## 'నిన్ను చంపేస్తాం'.. మెదక్ ఎంపీ రఘునందన్‌కు బెదిరింపు కాల్..

**మెదక్-నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ప్రముఖులకు భద్రతా సవాళ్లు ఎదురవుతున్నాయి. తాజాగా.. బీజేపీ నేత, మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావుకు ఒక బెదిరింపు కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. 'ఈరోజు సాయంత్రంలోగా నిన్ను లేపేస్తాం' అంటూ ఫోనులో ఒక వ్యక్తి హెచ్చరించాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునని చెప్పుకున్న ఆ గుర్తుతెలియని వ్యక్తి, o912143352974 నంబర్ నుంచి ఈ బెదిరింపు కాల్ చేసినట్లు తెలుస్తోంది. 'దమ్మంటే కాపాడుకోండి' అంటూ సవాలు విసరడం ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది. ఈ సంఘటన.. ప్రజా ప్రతినిధులకు ఎదురయ్యే భద్రతాపరమైన ముప్పును మరోసారి స్పష్టం చేసింది. ఈ బెదిరింపు కాల్ రఘునందన్ రావుకు మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో ఒక ప్రైవేటు పాఠశాల కార్యక్రమంలో పాల్గొంటున్న సమయంలో వచ్చింది. ఆయన పర్సనల్ అసిస్టెంట్ (పీఏ) ఈ ఫోన్ కాల్‌ను స్వీకరించి మాట్లాడారు. వెంటనే అప్రమత్తమైన రఘునందన్ రావు, ఈ విషయాన్ని రాష్ట్ర డీజీపీ, సంగారెడ్డి జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ప్రజా ప్రతినిధుల భద్రతకు సంబంధించి ఇలాంటి బెదిరింపులను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకుంటారు. కాల్ వచ్చిన నంబర్, మాట్లాడిన వ్యక్తి వివరాలపై నిఘా వర్గాలు, సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడిన వారి ఆచూకీని గుర్తించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తారు.

ఈ బెదిరింపు కాల్ రావడానికి కొన్ని రోజుల ముందే.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, మావోయిస్టుల ఏరివేతకు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' వర్షాకాలంలోనూ కొనసాగుతుందని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఈ ఆపరేషన్లు ఆగబోవని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీకి మావోయిస్టుల పేరుతో బెదిరింపు కాల్ రావడం గమనార్హం.

మావోయిస్టులు సాధారణంగా ప్రభుత్వ విధానాలపై తమ వ్యతిరేకతను ఈ తరహా బెదిరింపులు, దాడుల ద్వారా వ్యక్తం చేస్తుంటారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్-మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో.. ఈ బెదిరింపు కాల్‌ను పోలీసులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు.

# ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఫోన్ టాపింగ్

**హైదరాబాద్-నవభూమి:**ఫోన్ ట్యాపింగ్ లో తీగలు కదుపుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణలో టెలిఫోన్ ట్యాపింగ్ అనేది గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సాగిందని ప్రచారంలో ఉన్నా.. చాలా ఏళ్ల తరబడి ఈ వ్యవహారం నడుస్తున్నదని స్వయానా ఇంటెలిజెన్స్ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు వెల్లడించారని సమాచారం. ఇదిలాఉంటే తాజాగా టాలీవుడ్ నుంచి తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు భరత్ భూషణ్ ఫోన్ ట్యాపింగ్ విషయం తాజాగా చర్చనీయాంశం అయింది.

గడిచిన బీఆరెస్ ప్రభుత్వ పాలనలో భరత్ భూషణ్ ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆరోపణలు రాగా విచారణ నిమిత్తం సోమవారం ఉదయం సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో 2023 ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచి ఆపై 6 నెలల వరకు భరత్ ఫోన్ ట్యాప్ చేసి సంభాషణలు విన్నట్లు తేలిందని సమాచారం. ప్రస్తుతం ఈ అంశంపై పోలీసులు విస్తృతంగా విచారణ నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే ఈ కేసు విషయంలో విచారణకు రావాలని సిట్ నుంచి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డిలకు సైతం పిలుపు వెళ్లింది.

## జగన్ పర్యటన వల్ల మరొకరు బలి

**(1వపేజీ తరువాయి)**మధు ఉన్న అంబులెన్స్ ఇరుక్కుపోయింది. ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దాదాపు గంట సేపు ట్రాఫిక్‌లోనే ఇరుక్కుపోయింది. దీంతో సకాలంలో వైద్యం అందక మధు చనిపోయాడు. కాగా, అదే రోజు వైఎస్సార్ సీపీ కార్యకర్త సింగయ్య కూడా చనిపోయాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు సింగయ్య తలను తొక్కుకుంటూ వెళ్లిపోయింది. దీంతో ఆయన చనిపోయాడు. ఈ కేసులో కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## రెండేళ్లలో డజను పెళ్లిళ్లు

**(1వపేజీ తరువాయి)**కార్యాలయంలో ఫిర్యాదు అందజేశారు.
కోనసీమ జిల్లా రామచంద్రపురం ప్రాంతానికి చెందినట్లుగా భావిస్తున్న బేతి వీర దుర్గనీలిమ అనే యువతి, మరో ముగ్గురు సభ్యులతో కలిసి ముఠాగా ఏర్పడింది. రెండేళ్లలో 12మందిని పెళ్లి చేసుకుంది. వీరి టార్గెట్ ఒక్కటే.. డబ్బు! ముందుగా... భార్యతో విభేదాలు వచ్చి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నవారు, పెళ్లికాని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ధనవంతులను టార్గెట్ చేసుకున్నారు. భార్యకు దూరంగా ఉండే భర్తలతో నీలిమ పరిచయం చేసుకుని సన్నిహితంగా ఉండేది. తనను పెళ్లి చేసుకునే వరకు కథ నడిపేది. నీలిమ కుటుంబ సభ్యులుగా.. దుర్గ అనే మహిళ, వీరలక్ష్మి, కళ్యాణ్ అనే వ్యక్తులు సహకరించేవారు. పెళ్లి చేసుకున్న తర్వాత నీలిమ అత్తవారి ఇంటికి వెళ్లేది కాదు. భర్త ఎదురుతిరిగితే కేసులు పెడతామని బెదిరించేది. రహస్య పెళ్లి, కాపురానికి సంబంధించిన ఫొటోలు దగ్గర పెట్టుకుని, వాటినే చూపిస్తూ ఎందరినో బ్లాక్‌మెయిల్ చేసి రూ.లక్షల్లో దోచుకునేవారు. ఇలా రెండేళ్ల కాలంలో 12మందిని పెళ్లి చేసుకుని వారి కుటుంబాల నుంచి రూ.కోట్లలో ఆస్తులు, డబ్బులు కాజేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.

## 15 ఎకరాలున్న రైతుకూ

**(1వపేజీ తరువాయి)**రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. అయితే కేవలం ఆరు రోజుల్లోనే రూ. 7,700 కోట్లు పంపిణీ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. జూన్ 23 న ఏకంగా 15 ఎకరాలు వరకు ఉన్న రైతులకు రైతు భరోసా నగదును అకౌంట్లలో జమ చేయనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలో 15 ఎకరాలు ఉన్న రైతుకు రూ. 90,000 రైతు భరోసా నగదు జమ కానుంది. ఇందుకోసం తాజాగా రూ. 513 కోట్లను విడుదల చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఇప్పటి వరకూ రూ.8,284 కోట్ల నగదును 67.01 లక్షల మంది రైతుల అకౌంట్లలో జమ చేసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

## వైసీపీ కీలక భేటీ

**(1వపేజీ తరువాయి)**జేగన్‌పై కేసుతో ఏపీలో కొత్త రాజకీయం కనిపిస్తోంది. జగన్ పల్నాడు పర్యటన నుంచి కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జగన్ పర్యటన సమయంలో కార్యకర్తలు ప్రదర్శించిన వివాదాస్పద ఫ్లెక్సీలు, జగన్ కామెంట్స్ పైన సీఎం చంద్రబాబుతో సహా టీడీపీ నేతలు ఫైర్ అయ్యారు. ప్లకార్డులు ప్రదర్శించిన వారిని అరెస్ట్ చేసారు. ఇక.. అదే పర్యటన సమయంలో మరణించిన సింగయ్య జగన్ కారు కింద పడి ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో జగన్ ను చేర్చటం తో ఈ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. జగన్ ను ఏ-2గా నమోదు చేయగా, పార్టీ నేతలు వైవీ పేర్ని, రజనీ పైన కేసు నమోదు చేసారు. దీంతో, తాజా పరిణామాల పైన జగన్ పార్టీ ముఖ్య నేతలతో చర్చించారు. కీలక భేటీకి నిర్ణయించారు.

**పార్టీ నేతలకు పిలుపు:** ఈ కేసులు.. టీడీపీ చేస్తున్న ప్రచారం తో జగన్ అలర్ట్ అయ్యారు. ఈ నెల 25న పార్టీ ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేసారు. పీఏసీ సభ్యులు.. రీజనల్ కో ఆర్డినేటర్లు.. పార్టీ ముఖ్యులను తాడేపల్లి కి రావాల్సిందిగా సమాచారం ఇచ్చారు. జగన్ లక్ష్యంగా జరుగుతున్న రాజకీయం వేళ కొత్త వ్యూహం తో జగన్ ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. దీని పైన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో జగన్ దిశా నిర్దేశం చేయనున్నారు. ఉద్దేశ పూర్వకంగా తన పైన ప్రచారం చేస్తున్నారనే అభి ప్రాయంతో జగన్ ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. జగన్ పర్యటనలకు బ్రేక్ వేసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారనేది వైసీపీ నేతల వాదన. కాగా.. ఇక, జగన్ జూలై 8వ తేదీన వైఎస్సార్ జన్మదినం నాడు జగన్ ఇడుపుల పాయ వెళ్లనున్నారు. ఆ రోజు నుంచే జిల్లాల పర్యటన లు ప్రారంభించాలని జగన్ భావిస్తున్నట్లు పార్టీ నేతల సమాచారం.

## కొండాపై చర్యలు!

**(1వపేజీ తరువాయి)**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నివాసంలో జిల్లా పార్టీ నేతలు సమావేశమయ్యారు. కొండా దంపతులు సొంత పార్టీ నేతలపై చేస్తున్న వాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండా మురళి చేసిన అనుచిత వ్యాఖ్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. మంత్రి సురేఖతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు మొదటి నుంచి దూరం దూరంగానే ఉంటున్నారు. ఐదారుగురు ఎమ్మెల్యేలతో కొండా దంపతులకు రాజకీయ వైరం కొనసాగుతోంది. నర్సంపేట ఎమ్మెల్యేతో తొలి నుంచీ రాజకీయ విభేదాలు ఉన్నాయి.ఇటీవలి కాలంలో పరకాల, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి ఎమ్మెల్యేలతో కూడా విభేదాలు వచ్చాయి. గతంలో మంత్రి సురేఖపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్‌లతో పాటు అప్పటి ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి కూడా వరంగల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఫిర్యాదు చేశారు. వరుస వివాదాల నేపథ్యంలో పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ జిల్లా పార్టీ పైన నివేదిక కోరినట్లు తెలుస్తోంది. పార్టీ పీసీసీ పరిశీలకులు జిల్లాలో పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కొండా మురళీ వ్యాఖ్యల వివాదం పైన టీపీసీసీ చీఫ్ కు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ నాయకత్వం పైన తాజా పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. కొండా మురళీ వ్యాఖ్యలపైన పార్టీ నాయకత్వం చర్యలకు సిద్దమైనట్లు చెబుతున్నారు. దీంతో, పార్టీ ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందనే ఉత్కంఠ జిల్లా నేతల్లో కొనసాగుతోంది.

## టీ-కాంగ్రెస్‌లో స్థానిక జగడం

**(1వపేజీ తరువాయి)**నాయకుల మధ్య వివాదాలు, విభేదాలను తగ్గించేదిశగా అడుగులు వేయడం.. పొరపొచ్చాలను సాధ్యమైనంతగా చిన్న స్థాయిలోనే నిలువరించే దిశగా చర్యలు తీసుకునేందుకు నటరాజన్ చర్యలు తీసుకుంటున్నారు. మరి ఏమేరకు అవి సక్సెస్ అవుతాయో చూడాలి.

### పెళ్లైన రెండు నెలలకే నవవధువు ఆత్మహత్య

**ఖమ్మం-నవభూమి:** ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన, వివాహ బంధాల్లో పెరుగుతున్న వేధింపులు.. వాటి దుష్పరిణా మాలపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది.

పెళ్లైన కేవలం రెండు నెలల్లోనే.. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన ఒక యువతి... భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది.

## క్యాన్సర్‌తో బాధపడుతున్న వృద్ధురాలు.. చెత్తకుప్ప వద్ద పడేసిన మనవడు



**ముంబై- నవభూమి:** క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల వృద్ధురాలి పట్ల ఆమె కుటుంబం దారుణంగా ప్రవర్తించింది. మనవడు ఆమెను చెత్తకుప్ప వద్ద పడేశాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం ఆరే కాలనీలో రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్ప దగ్గర 60 ఏళ్ల వృద్ధురాలు పడి ఉన్నది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానికంగా ఇది కలకలం రేపింది.కాగా, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. వృద్ధురాలిని యశోద గైక్వాడ్‌గా గుర్తించారు. స్కిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న తనను మనవడు చెత్తకుప్ప వద్ద పడేసినట్లు పోలీసులకు ఆమె తెలిపింది. తన కుటుంబ సభ్యులు మలాడ్, కాండివాలిలో నివసిస్తున్నట్లు చెప్పింది. దీంతో పోలీసులు ఆమె ఫొటోను ఆయా పోలీస్ స్టేషన్లకు పంపారు.మరోవైపు చర్మ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆ వృద్ధురాలిని హాస్పిటల్‌లో చేర్చేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే ఆమె ఆరోగ్య పరిస్థితి చూసి అడ్మిట్ చేసుకునేందుకు పలు ఆసుపత్రులు నిరాకరించాయి. చివరకు శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆ వృద్ధురాలిని కూపర్ ఆసుపత్రిలో చేర్చారు. ఆమె కుటుంబ సభ్యుల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆ వృద్ధురాలిని చెత్తకుప్ప వద్ద మనవడు ఎందుకు పడేశాడు అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ | మంగళవారం | 24 । జూన్ । 2025

## యుద్ధపు మృదంగాలు వినిపిస్తుంటే... శాంతి గొంతు ఎక్కడ?

ప్రపంచం మరల యుద్ధ భీతితో జారిపోతున్న సమయంలో మానవ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత భయంకర సవాల్ ఇదే. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగిసే సూచనలు కనిపించకముందే, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది. మూడేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్ ఉదంతం ఇప్పటికే యూరప్‌లో లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. అటు, గాజా నుంచి పెరగుతున్న శవాల శబ్దం, ఇటు ఇరాన్‌లో హెచ్చుతున్న బాంబుల శబ్దం ఇవన్నీ శాంతి దిక్కులను మూసేస్తున్న ఘట్టాలే.

ఇకనైనా మానవ సమాజం ప్రశ్నించాలి ఈ యుద్ధాలు ఎవరి కోసం? ఎవరు గెలుస్తున్నారు? ఎవరు నష్టపోతున్నారు?

యుద్ధంలో గెలిచే దేశాలు కూడా ప్రాణ నష్టానికి గురవుతాయి. ప్రజలు ఆకలిచావులకు గురవుతారు. శతాబ్దాల సాంస్కృతిక వారసత్వం మట్టికరుస్తుంది. అభివృద్ధి అగమ్యగోచరమైన కలగా మిగులుతుంది. శత్రువులపై అణు ఆయుధాలు ప్రయోగించే భయం రోజుకో కొత్త రూపంలో ఎదురు చూస్తోంది. ఒక వేళ అణ్వాయుధాలు వినియోగిస్తే, ప్రపంచం మొత్తాన్ని ఒక్కేసారి బూడిద చేయగలిగే స్థాయిలో ఇప్పుడు 9 దేశాలు సిద్ధంగా ఉన్నాయని గుర్తించాలి. ఉత్తర కొరియా, పాకిస్థాన్ లాంటి దేశాల వద్ద ఉన్న అణ్వాయుధశక్తి ప్రపంచ శాంతికి మరింత పెద్ద ముప్పు. అణు బాంబుల పర్వతం మీద మానవ సమాజం నడుస్తున్నది. కానీ, దిగువన బతుకుతున్న పేదల శరీరాలే మొదట విరిగిపోతాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వలస కార్మికులు ప్రధానంగా భారతదేశం నుండి వెళ్లిన వాళ్లు ఈ యుద్ధాలకు మొదటి బలులు. రాజధానులలో నూతన బాంకర్ల కోసం నిర్ణయాలు తీసుకుంటున్న నేతలు, కార్మికుల విషయంలో మాత్రం మౌనంగా ఉంటున్నారు.

ఈ నేపథ్యంలో, ప్రపంచవ్యాప్తంగా శాంతి మార్గం వైపు చైతన్య ప్రబోధన అవసరం. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు తమ భూమికను మరింత ప్రాభవవంతంగా నిర్వహించాలి. శాంతి దౌత్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రతి యుద్ధం అనంతర శాంతి యజ్ఞం అనివార్యం.

కానీ ఎందుకు మేము యుద్ధం చేసి శాంతిని వేడుకోవాలి?

ఈ ప్రశ్నలపై సమిష్టిగా ఆలోచించే సమయం ఇది. ప్రజల ఆకాంక్షలు హింసను వ్యతిరేకిస్తాయి. మానవత్వాన్ని నిలబెట్టే శక్తులు ముందుకు రావాలి. రాజ్యాలు, పాలకులు ఒకవేళ జవాబుదారీతనాన్ని మర్చిపోతే, ప్రజల చైతన్యం దాన్ని రిపఃరిణితం చేయగలదన్న నమ్మకం మాకు ఉంది.యుద్ధాల మధ్య శాంతి మాటలు ఒక అగ్నిగుండంలో తడి చీరను వేయడమే. కానీ, అదే తడి చీర భవిష్యత్తులో మంటలను ఆర్పే మొదటి ప్రయత్నమవుతుంది.

ఒకప్పుడు రాజ్యాలను గెలవడం కోసం, తర్వాత వనరుల కోసం, ఇప్పుడు ప్రాధాన్యతలు మారినా... యుద్ధాల చరిత్ర మాత్రం మారలేదు. వాస్తవానికి, యుద్ధం అనేది ఏ చట్టానికి లోబడి ఉండని విధ్వంసకర మానవ స్వభావం. విజయం పేరు మీద చంపుకోవడం, దహనం చేయడం, మానవ హక్కులను కాలరాసే పని... ఇవే అందులో భాగం.ఉక్రెయిన్-రష్యా యుద్ధం మూడు సంవత్సరాలు దాటింది. యుద్ధం ప్రారంభమైపోయినప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని చారిత్రక నగరాలైన కీవ్, మారియుపోల్ లాంటి ప్రాంతాలు శ్మశాన నగరాలుగా మారిపోయాయి. మునుపటి కాలంలో టూరిజానికి ప్రఖ్యాతమైన నగరాలు ఇప్పుడు శవాల రాలిపాటలుగా తయారయ్యాయి. పోరాటం చేస్తున్న రెండు దేశాలూ లక్షలాది మందిని కోల్పోయాయి. పునర్నిర్మాణం ఒక అగ్రాధ్యాయంగా మారిపోయింది అభివృద్ధి మాట అక్కర్లేదు.ఇప్పుడే మరో భయంకర దశ ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సజీవ మున్నాగ భీకరత. ఇది పశ్చిమాసియాలో యుద్ధపు నిప్పులు రగిలించడమే కాక, ప్రపంచాన్ని అణు భయానికి గురిచేస్తోంది. ఇప్పటికే ప్రపంచ దేశాలు అణ్వాయుధాల కలుపుగోలు కుదించేందుకు చేసిన లాంటి ఒప్పందాలు చాలావరకు ప్రతిష్టకు మాత్రమే పరిమితమయ్యాయి. ఉత్తర కొరియా, పాకిస్థాన్ వంటి దేశాల్లో ఉన్మాదపు పాలకుల చేతుల్లో అణ్వాయుధాలు ఉండటం మనిషే మనిషికి శత్రువుగా మారిన దుస్థితిని సూచిస్తోంది.ఇజ్రాయెల్‌హమాస్ మధ్య జరుగుతున్న ముష్కర చర్యలు కూడా ఈ ప్రాంతాన్ని మానవహక్కుల విమర్శలకు గురి చేస్తూ ఉన్నాయి. హమాస్‌ను అణచివేసే పేరుతో మొత్తం గాజా ప్రజలపై జరుగుతున్న దాడులు పాశవికత్వానికి పరాకాష్ఠ. లక్షలాది పశ్చిమాసియా ప్రజలు ఆశ్రయాలు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. శాంతి కోసమే పుట్టిన ఐక్యరాజ్యసమితి ఈ నరహింసకాన్ని తిలకించే స్థాయికి దిగజారింది.భారత్%-%పాకిస్తాన్ మధ్య జరిగే సరిహద్దు ఘర్షణలు ఆరంభంలోనే ముగియడం సానుకూల సూచిక. కానీ, ఆకాశంలో పదునైన విమానాలు ఎగిరేంత వరకూ పరిస్థితులు బాగానే ఉన్నాయన్న భ్రమలే ప్రమాదం.ప్రపంచదేశాల దౌత్యకౌశల్యానికి అసలు పరీక్ష ఇది. యుద్ధాలు విజయం చేకూర్చవు. అవి కాలం, సంపద, మానవతా విలువలను భస్మం చేస్తాయి. ఈ శతాబ్దంలోనూ మనం యుద్ధమే పరిష్కారమని నమ్ముకుంటే, అది మన సామూహిక అసమర్థతకు చిహ్నం.ఈ క్షణంలో మానవ సమాజం తీసుకోవాల్సిన మార్గం ఒక్కటే శాంతి, న్యాయం, మానవహక్కుల పరిరక్షణను పట్టుదలగా కొనసాగించాలి.అణు ఆయుధాల వినాశనాన్ని నియంత్రించాలి.

సమస్యలను సంభాషణ ద్వారానే పరిష్కరించాల్సిన అవసరం ఉంది.యుద్ధాలు నాశనం చేస్తాయి. శాంతి మాత్రమే మానవాళికి గమ్యం చూపగలదు.

ప్రపంచం మరల యుద్ధ భీతితో జారిపోతున్న సమయంలో మానవ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత భయంకర సవాల్ ఇదే. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగిసే సూచనలు కనిపించకముందే, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది. మూడేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్ ఉదంతం ఇప్పటికే యూరప్‌లో లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. అటు, గాజా నుంచి పెరగుతున్న శవాల శబ్దం, ఇటు ఇరాన్‌లో హెచ్చుతున్న బాంబుల శబ్దం ఇవన్నీ శాంతి దిక్కులను మూసేస్తున్న ఘట్టాలే.యుద్ధంలో గెలిచే దేశాలు కూడా ప్రాణ నష్టానికి గురవుతాయి. ప్రజలు ఆకలిచావులకు గురవుతారు. శతాబ్దాల సాంస్కృతిక వారసత్వం మట్టికరుస్తుంది. అభివృద్ధి అగమ్యగోచరమైన కలగా మిగులుతుంది. శత్రువులపై అణు ఆయుధాలు ప్రయోగించే భయం రోజుకో కొత్త రూపంలో ఎదురు చూస్తోంది. ఒక వేళ అణ్వాయుధాలు వినియోగిస్తే, ప్రపంచం మొత్తాన్ని ఒక్కేసారి బూడిద చేయగలిగే స్థాయిలో ఇప్పుడు 9 దేశాలు సిద్ధంగా ఉన్నాయని గుర్తించాలి.

# అమెరికా దాడికి వ్యతిరేకంగా ప్రపంచమంతా ఒక్కటవ్వాలి!

## అమెరికా ఇరాన్‌పై బాంబు దాడికి వ్యతిరేకంగా ఉద్యమించండి!





“బంకర్ బస్టర్” అని పిలువబడే అత్యంత ప్రాణాంతకమైన మాసివ్ ఆర్డినెన్స్ పెనెట్రేటర్‌ను ఉపయోగించి ఇరాన్ యొక్క అణు కేంద్రాలు మరియు కీలకమైన యురేనియం సుసంపన్నత సౌకర్యాలపై బాంబు దాడి చేయడం ద్వారా, అమెరికా ఏ అంతర్జాతీయ చట్టానికి లేదా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విధానాలకు కట్టుబడి లేదని ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఇరాన్ యొక్క అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు అమెరికా (యు ఎస్)-జియోనిస్ట్ అపవిత్ర సంబంధాల సమన్వయ తోనూ, మార్గదర్శకత్వంతోను జరిగాయని కూడా ఇది నిస్సందేహంగా రుజువు చేస్తుంది.ఐక్యరాజ్యసమితి మరియు దాని చార్టర్ మరియు సంబంధిత అంతర్జాతీయ సంస్థలను మరియు చట్టాలను దాని నయా వలసవాద రాజకీయ సాధనాలుగా స్థాపించడానికి చొరవ తీసుకున్న స్వయం ప్రకటిత అంతర్జాతీయ పోలీసు అయిన అమెరికా, అమెరికా పౌరుల ప్రయోజనాలకు(యాంకీ ) అనుకూలంగా ఉన్నప్పుడు వాటిని ఉల్లంఘించడానికి ఎటువంటి సంకోచం లేదు. యుద్ధానంతర అనేక అంతర్జాతీయ సంస్థలలో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సభ్యుడిగా మరియు అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (ఐఏఈఏ)మరియు అణ్వస్త్ర వ్యాప్త నిరోధక ఒప్పందం మొదలైన అణు సంబంధిత ఒప్పందాలలో సభ్యుడిగా అమెరికా డిఫాక్టో వీటో అధికారాన్ని కలిగి ఉన్నప్పటికీ, ఈ నియమాలు మరియు నిబంధనలన్నింటినీ క్రమపద్ధతిలో మరియు ఏకపక్షంగా ఉల్లంఘిస్తున్న ఏకైక దేశం అమెరికా.పశ్చిమ ఆసియాలోని దాని సైనిక స్థావరం అయిన ఇజ్రాయెల్‌తో సమన్వయం చేసుకుంటూ ఇరాన్ యొక్క అణు సంస్థాపనలపై ఏకపక్షంగా దాడి చేయడం ద్వారా, అమెరికాచే ఆమోదించబడిన అన్ని అంతర్జాతీయ చట్టాలు మరియు నిబంధనలను ఉల్లంఘిస్తోంది. వాస్తవానికి, ఇది హిరోషిమా మరియు నాగసాకిపై బాంబు దాడిలో అమెరికా ఇప్పటికే చేసిన అత్యంత నేరపూరిత మరియు ఉగ్రవాద చర్యలకు, వియత్నాం, ఆఫ్ఘన్ మరియు ఇరాక్ దురాక్రమణలకు, ప్రపంచవ్యాప్తంగా తన అనుచరులను ఉపయోగించి మరియు తన ఆజ్ఞలను నడిపేవారిని ఉపయోగించి ప్రపంచ ప్రజలపై చేసిన నేరాలకు కొనసాగింపుగా ఉంది. స్థానిక అమెరికా స్థిరనివాసుల పట్ల వలసవాదిగా, రక్షణ లేని మరియు అమాయక స్థానిక అమెరికన్లను నిర్మూలించడంలో అమెరికా చేసిన మూకుమ్మడి హత్యల పర్వంలో ప్రపంచ చరిత్రలో అసమానమైనది.ఇప్పుడు అమెరికా యొక్క ఈ ప్రత్యక్ష దాడితో, మొత్తం మధ్యప్రాచ్యం ప్రపంచంలోని అత్యంత అల్లకల్లోలమైన భౌగోళిక రాజకీయ కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. పెద్ద సంఖ్యలో అమెరికా సైనిక స్థావరాలను కలిగి ఉన్న మొత్తం గల్ఫ్ సహకార సమితి దేశాలను ముంచెత్తుతోంది. అమెరికా(యాంకీ) మిత్రదేశాలన్నీ, ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ నుండి వచ్చినవి. అమెరికాను సవాలు చేయకపోయినా, చైనా నేతృత్వంలోని షాంఘై సహకార సంస్థ వంటి గ్రూపులు, వారి స్వార్థ ప్రయోజనాల కోసం, అధికారిక ప్రకటనలు జారీ చేయడం తప్ప ప్రేక్షకులుగా మిగిలిపోయాయి. అత్యంత సిగ్గుచేటు ఏమిటంటే, ఫాసిస్ట్ భారత పాలన, స్వయం ప్రకటిత ‘ప్రజాస్వామ్య తల్లి’, ప్రయోజనం లేని ఐక్యరాజ్యసమితి తీర్మానం మరియు ఇరాన్‌పై జియోనిస్ట్ సమ్మెపై షాంఘై సహకార సం౹ ప్రకటనకు కూడా దూరంగా ఉండటంతో, అమెరికా సహాయకుడిగా మరియు జియోనిస్ట్ మిత్రుడిగా తన పాత్రను కొనసాగిస్తోంది. ఇరాన్‌పై ఈ చట్టవిరుద్ధమైన మరియు నేరపూరితమైన అమెరికా దాడి మరోసారి మొత్తం ఐక్యరాజ్యసమితి వ్యవస్థ యొక్క అసంబద్ధత మరియు అర్థరహితతను బహిర్గతం చేస్తున్నది .ఇది ప్రపంచ ప్రజల ప్రధాన శత్రువు అయిన అమెరికా అన్ని అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించినప్పుడు ఐక్యరాజ్యసమితి ప్రేక్షకుడి స్థాయికి దిగజారింది. అయితే, మధ్యప్రాచ్యంలో ఉద్భవిస్తున్న అల్లకల్లోల పరిస్థితి యొక్క మొత్తం భారాన్ని ప్రపంచంలోని కార్మికులు మరియు అణగారిన ప్రజలు భరించాల్సి ఉంటుంది. మరియు, ఎక్కువగా ప్రభావితమైనది గల్ఫ్‌లోని వలస కార్మికులు, ముఖ్యంగా ప్రపంచంలోని అత్యంత పేదలు నివసించే దేశాల నుండి, వారిలో ముఖ్యమైనది భారతదేశం. ఇక్కడ దాదాపు 10 మిలియన్ల మంది భారతీయ కార్మికులు గల్ఫ్‌లో పనిచేస్తున్నారు. ట్రంప్ ఇరాన్ పై చేసిన నేరపూరిత దాడితో సహా, ట్రంప్ వాదాన్ని వ్యతిరేకిస్తూ అమెరికాలో లక్షలాది మంది ముందుకు రావడం హృదయాన్ని ఉప్పొంగిస్తోంది. కార్మికవర్గం, అన్ని అణచివేతలకు గురైన ప్రజలు, అన్ని ప్రజాస్వామ్య శక్తులతో సహా ప్రపంచ ప్రజలు దృఢంగా ఉవ్వెత్తున ఉద్యమించాలి.అమెరికా సామ్రాజ్యవాదం మరియు సామ్రాజ్యవాదులు వెంట పరిగెత్తే కుక్కలను ( నడిపే దారుణమైన నేరాలకు రాజకీయ ప్రత్యామ్నాయాన్ని తీసుకురావడానికి ఇదే ఏకైక మార్గం. భారతదేశంలోని అన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక శ్రామిక మరియు అణచివేతకు గురైన ప్రజలు మరియు అన్ని రకాలుగా శాంతిని ప్రేమించే ప్రజాస్వామ్య శక్తులు ముందుకు రావాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఫాసిస్ట్ భారత పాలకులను అమెరికా సామ్రాజ్యవాదానికి సిగ్గులేని దాసత్వం చేయటం విరమించుకోవాలని ఒత్తిడి చేయాలి.

**అంతర్జాతీయ విభాగం**
**సిపిఐ, న్యూఢిల్లీ**
**తెలుగు స్వేచ్ఛానుసరణ: కొల్లిపర వెంకటేశ్వరరావు**
**కేంద్ర కమిటీ సభ్యుడు, సిపిఐ 9392325652**

# వ్యవసాయరంగంలో సవాళ్లు పరిష్కారాలు





భారతదేశంలో వ్యవసాయం కేవలం ఒక ఆర్థిక కార్యకలాపం కాదు. అది ఈ నేల గుండెచప్పుడు, దేశ సంస్కృతిలో అంతర్లీనంగా పెనవేసుకున్న జీవన విధానం. కోట్ల మంది భారతీయులకు అన్నం పెడుతూ, సగం మందికి పైగా జనాభాకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బతుకుదెరువునిస్తుంది. ఇది దేశంలోనే అతిపెద్ద ఉపాధి కల్పన రంగం, లక్షలాది శ్రామికులకు అండగా నిలుస్తూ, దేశ స్థూల విలువ జోడింపుకి గణనీయమైన వాటాను అందిస్తుంది. ఒకప్పుడు ఆహార కొరతతో అల్లాడిన మన దేశం, నేడు అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం, హరిత విప్లవం, తదనంతర విధానాల విజయాన్ని చాటుతుంది. విశాలమైన, నిరంతరం పెరుగుతున్న మన జనాభాకు ఆహార భద్రత కల్పించడంలో ఈ మార్పు కీలక పాత్ర పోషించింది, తద్వారా భారతదేశం ప్రపంచ వ్యవసాయ దిగ్గజాలలో ఒకటిగా నిలిచింది.

**భారత వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న అడ్డంకులు- సవాళ్లు:**

వ్యవసాయ రంగం ఎంత కీలకమైనదైనా, అది అనేక లోతైన, నిర్మాణాత్మక సవాళ్లతో సతమతమవుతోంది. ఈ సమస్యలు దాని పూర్తి సామర్థ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, కోట్లాది మంది రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని కూడా కదిలిస్తున్నాయి. అత్యంత తీవ్రమైన సమస్యలలో ఒకటి భూకమతాల విపరీతమైన విభజన, చిన్న కమతాలుగా మారిపోయి ఆర్థికంగా లాభదాయకం కాని పరిమాణాలకు కుంచించుకుపోతున్నాయి. దీనికి కారణం తరతరాలుగా పూర్వీకుల భూమి వారసుల మధ్య పంచుకుంటూ పోవడం. ఈ విభజన వల్ల యాంత్రీకరణ కష్టమై, ఖరీదైపోతుంది. నీరు, ఎరువులు వంటి వనరుల సరైన వినియోగం జరగదు. పైగా రైతులు పెద్ద ఎత్తున సాగు చేయలేకపోతారు. నాబార్డ్ సర్వే ప్రకారం దేశంలో సగటు భూకమతాల పరిమాణం 2016-17లో 1.08 హెక్టార్ల నుంచి 2021-22 నాటికి కేవలం 0.74 హెక్టార్లకు తగ్గిపోయింది. ఇది దాదాపు మూడింట ఒక వంతు తగ్గుదల. రుతుపవనాలపై ప్రమాదకరమైన ఆధారపడటం ఒక బలహీనతగా మిగిలిపోయింది. సాగునీటి సౌకర్యాలు పెరిగినప్పటికీ, దేశంలో దాదాపు 50 నుండి 51 శాతం నికర సాగు విస్తీర్ణం ఇంకా వర్షాధారంగానే ఉంది. ఇది వాతావరణ మార్పులు, అస్తవ్యస్తమైన వర్షపాతం, కరువులు, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులకు వ్యవసాయాన్ని గురిచేస్తుంది. ఈ అధిక ఆధారపడటం వల్ల వ్యవసాయ ఉత్పత్తిలో భారీ హెచ్చుతగ్గులు ఏర్పడి, లక్షలాది మంది రైతుల ఆర్థిక పరిస్థితిని అగమ్యగోచరంగా మారుస్తుంది.

సమయానికి, సరసమైన ధరలకు అప్పులు అందకపోవడం చిన్న, సన్నకారు రైతుల కష్టాలను మరింత పెంచుతోంది. అధికారిక రుణ సంస్థలు విస్తరించినప్పటికీ, చాలా మంది రైతులు, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారు లేదా తగిన పూచీకత్తు లేనివారు, ఇంకా అనధికార వడ్డీ వ్యాపారులపై ఆధారపడవలసి వస్తుంది. ఈ వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీ రేట్లను వసూలు చేసి, రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కొంతవరకు ఆదుకున్నప్పటికీ, డిసెంబర్ 31, 2024 నాటికి 7.72 కోట్ల మంది రైతులకు ?10.05 లక్షల కోట్ల రుణ పరిమితితో ఇది ప్రయోజనం చేకూర్చింది. కౌలుదారులు, భూమి పత్రాలు లేని వారికి సమాన ప్రాతిపదికన రుణాలు అందడంలో ఇంకా సవాళ్లున్నాయి. పంట బీమా ప్రవేశం కూడా మెరుగుపడినప్పటికీ, వాతావరణ షాక్‌ల నుండి రైతులకు మరింత బలమైన రక్షణ కల్పించడానికి గణనీయంగా బలోపేతం కావాలి.

చివరగా పంట కోతానంతర నష్టాలు, అసమర్థమైన సరఫరా గొలుసులు వ్యవసాయ రంగానికి భారీ నష్టాన్ని చేకూరుస్తున్నాయి. తగినంత శీతల గిడ్డంగులు, ఆధునిక గోదాములు, పటిష్టమైన రవాణా వ్యవస్థలు లేకపోవడం వల్ల, చాలా వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు చేరకముందే లేదా ప్రాసెసింగ్ కాకముందే పాడైపోతున్నాయి. 2022లో నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ చేపట్టిన అధ్యయనం ప్రకారం ధాన్యం, ఇతర తృణధాన్యాలలో పంట కోతానంతర నష్టాలు 3.89% నుండి 5.92% మధ్య ఉండగా, పండ్లు, కూరగాయలలో 5% నుండి 15% వరకు నష్టాలు సంభవిస్తున్నాయి. ఇది రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగించడమే కాకుండా ఆహార ద్రవ్యోల్బణం, వనరుల వృథాకు దారితీస్తుంది. ప్రత్యక్ష మార్కెటింగ్ అనుసంధానాలు లేకపోవడం వల్ల రైతులు తరచుగా మధ్యవర్తుల ద్వారా విక్రయించాల్సి వస్తుంది, ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది.

**శ్రేయస్సు దిశగా - వ్యవసాయ రంగానికి పరిష్కార మార్గాలు:**

ఈ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సాంకేతిక పురోగతి, పటిష్టమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, లక్ష్యిత విధాన సంస్కరణలను సమగ్రంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. తద్వారా వ్యవసాయ రంగాన్ని నిజంగా బలంగా, లాభదాయకంగా మార్చవచ్చు. భూ కమతాల విభజన వల్ల కలిగే నష్టాలను తగ్గించడానికి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహించడం, బలోపేతం చేయడం అత్యవసరం. ఈ సంఘాలు చిన్న, సన్నకారు రైతులను ఏకం చేయడం ద్వారా ఉత్పత్తిని పెద్ద ఎత్తున సేకరించడానికి, తక్కువ ధరకు ముడిసరుకులను కొనుగోలు చేయడానికి, యంత్రాలను పంచుకోవడానికి, మార్కెట్లో మెరుగైన ధరల కోసం సమిష్టిగా బేరం చేయడానికి వీలు కల్పిస్తాయి. 2028 నాటికి 10,000 కొత్త రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ లక్ష్యం ఒక స్పష్టమైన వ్యూహాత్మక దిశను సూచిస్తుంది. వీటితోపాటు, భూ యజమానులు, కౌలుదారులు ఇద్దరికీ రక్షణ కల్పించే సరైన చట్టపరమైన నిబంధనలతో కంట్రాక్ట్ ఫార్మింగ్, భూమి కౌలు నమూనాలను ప్రోత్సహించడం కూడా కమతాల ఏకీకరణ లేకుండానే పెద్ద ఎత్తున సాగు చేయడానికి సహాయపడుతుంది. ‘ప్రతి బొట్టుకు అధిక పంట’ అనే నినాదంతో సాగునీటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అత్యవసరం.

పెద్ద సాగునీటి ప్రాజెక్టులు ముఖ్యమైనప్పటికీ, మైక్రో ఇరిగేషన్ పద్ధతులైన - డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలను వేగవంతం చేయాలి. ఈ పద్ధతులు నీటిని సమర్థవంతంగా ఉపయోగించడమే కాకుండా, విభిన్న భూభాగాలకు కూడా అనుకూలంగా ఉంటాయి.

పంట కోతానంతర నష్టాలను గణనీయంగా తగ్గించడానికి, మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరచడానికి, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలపై గణనీయమైన, నిరంతర పెట్టుబడి పెట్టడం అనివార్యం. ఇందులో ఆధునిక శీతల గిడ్డంగులు, శీతలీకరించిన రవాణా నెట్‌వర్క్‌లు, సమగ్ర లాజిస్టిక్స్ పరిష్కారాలు ఉన్నాయి.

**కేంద్ర ప్రభుత్వ కృషి:**

2016 నుండి 2024 డిసెంబర్ వరకు సుమారు 95 లక్షల హెక్టార్ల భూమిని మైక్రో-ఇరిగేషన్ కిందకు తీసుకువచ్చారు. అంతేకాకుండా, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, వాటర్‌షెడ్ అభివృద్ధి, సాంప్రదాయ నీటి వనరుల పునరుజ్జీవనం వంటి వాటిలో భారీ పెట్టుబడులు వర్షాధార ప్రాంతాల్లో నీటి లభ్యతను గణనీయంగా పెంచి, వాతావరణ మార్పులకు వ్యవసాయాన్ని మరింత తట్టుకునేలా చేస్తాయి. ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన పథకానికి నిరంతర ఆర్థిక మద్దతు, సమర్థవంతమైన అమలు అవసరం. రైతులకు ఆర్థిక సమగ్రతను, రుణ లభ్యతను పటిష్టం చేయడానికి, బ్యాంకింగ్ రంగం సాంప్రదాయ రుణ నమూనాలకు మించి కొత్త ఆవిష్కరణలు చేయాలి. ఆధార్, యుపిఐ వంటి డిజిటల్ సాంకేతికతలను ఉపయోగించడం వల్ల రుణాల పంపిణీ వేగవంతమవుతుంది, లావాదేవీల ఖర్చులు తగ్గుతాయి. రైతుల మధ్య ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, వారి నిర్దిష్ట అవసరాలు, పంట చక్రాలకు అనుగుణంగా రుణ ఉత్పత్తులను రూపొందించడం వల్ల ప్రస్తుత లోపాలను పూడ్చవచ్చు. అంతేకాకుండా, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన వంటి పంట బీమా పథకాలను బలోపేతం చేయడం, క్లెయిమ్ ప్రక్రియలను సరళీకరించడం, అవగాహనను పెంచడం, సకాలంలో నష్టపరిహారం చెల్లించడం ద్వారా ఊహించని సంఘటనల నుండి రైతులకు నిజమైన రక్షణ కల్పించడం అత్యవసరం. ఈ పథకం ద్వారా 2025 ఫిబ్రవరి నాటికి గత తొమ్మిదేళ్లలో 23.22 కోట్ల మందికి పైగా రైతులకు ?1.75 లక్షల కోట్ల క్లెయిమ్‌లను పంపిణీ చేసింది, 2023-24లో రైతు నమోదు 25% వృద్ధిని చూపింది. పిఎం కిసాన్ వంటి ప్రత్యక్ష ఆదాయ మద్దతు పథకాలు, 2024 జూలై నాటికి 11 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు ?3.24 లక్షల కోట్ల ప్రయోజనాలను అందించాయి. ఇవి కీలకమైన ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తాయి. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, కోతానంతర నిర్వహణ మౌలిక సదుపాయాలు, సామూహిక వ్యవసాయ ఆస్తుల కోసం ఆర్థిక సహాయం అందించే ?1 లక్ష కోట్ల పథకంలో, 2024 ఆగస్టు నాటికి ?47,575 కోట్ల విలువైన 74,508 ప్రాజెక్టులకు అనుమతులు లభించాయి, మొత్తం ?78,596 కోట్ల పెట్టుబడిని సమీకరించింది. ఈ చొరవ గోదాములు వంటి కీలక ఆస్తులను సృష్టిస్తోంది. 2024 ఫిబ్రవరి నాటికి 11,284 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో వ్యవసాయ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించడం వల్ల పచ్చి వ్యవసాయ ఉత్పత్తులకు గణనీయమైన విలువను జోడించవచ్చు. వృథాను తగ్గించవచ్చు. అదనపు గ్రామీణ ఉపాధిని సృష్టించవచ్చు. రైతు మార్కెట్లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ కోసం నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఇ-నామ్)లో 2024 అక్టోబర్ నాటికి 1.78 కోట్ల మంది రైతులు, 2.62 లక్షల మంది వ్యాపారులు నమోదు చేసుకున్నారు. రైతు-వినియోగదారుల డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వంటి ప్రత్యక్ష మార్కెటింగ్ మార్గాలను ప్రోత్సహించడం వల్ల మధ్యవర్తుల సంఖ్యను తగ్గించి, రైతులకు మెరుగైన ధరలను అందించవచ్చు.


**వ్యూహాత్మక దృష్టి అవసరం:**

అనేక రంగాలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం ద్వారా, నిరంతర విధాన మద్దతు, తాజా సాంకేతిక పురోగతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, భారతదేశం తన వ్యవసాయ రంగంలోని అపారమైన సామర్థ్యాన్ని నిజంగా ఆవిష్కరించగలదు. తద్వారా 2025 తర్వాత కూడా ఆహార భద్రతతో పాటు స్థిరమైన వృద్ధి, పెరిగిన రైతు ఆదాయాలు, విస్తృత గ్రామీణ శ్రేయస్సును నిర్ధారించగలదు.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**



## నిధి చాలా సుఖమా!



‘ధన దారాదులు వృద్ధి చెందితే దుఃఖించాలి కాని, సంతృప్తి చెందరాదు. మోహమాయ పెరిగితే ప్రపంచంలో ఎవనికి శాంతి కలుగుతుంది?’ అని పై ఉపనిషత్ వాక్య భావం. ధనదారాదులంటే డబ్బు, భార్యా పిల్లలు మొదలైనవి. ఇవి పెరిగే కొద్దీ సమస్యలే తప్ప మనశ్శాంతి లభించదు కదా! ధనం పట్ల ఏ రకమైన యావ లేని మహానుభావుని జీవిత వృత్తాంతం ఒకటి ఈ సందర్భంగా తెలుసుకుందాం. తంజావూరు దగ్గర ‘తిరువయ్యూరు గ్రామంలో ఒక భిక్షుకుడు చిరుతలు వాయిస్తూ పాడుతున్నాడు. చేతిలో తంబురా.. వీపున పాత్ర ఉన్నవి. గృహస్తులు భిక్ష వేస్తున్నారు. ఈ లోపల ఆ పాత్రలో ఒక బ్రాహ్మణుడు బియ్యం వేశాడు. భిక్షుకుడు వెంటనే వణికిపోయాడు. ఎందుకంటే బియ్యంతోపాటు అందులో బంగారు నాణేలు ఉన్నాయి. అది చూసి వెంటనే బియ్యాన్ని నడివీధిలో పారబోశాడు. నాణేలతో బియ్యం మైలపడ్డా యనుకున్నాడేమో! అని బ్రాహ్మణుడు ఆశ్చర్యపోయాడు.ఆ భిక్షుక గాయకునికి బంగారం అంటే వైరాగ్యం. తంజావూరు పాలకుడు శరభోజి మహారాజు అతనికి ఎలాగైనా ధనం సమర్పించాలని వ్యర్థ ప్రయత్నాలు చాలా చేశాడు. చివరకు బియ్యంలో నాణేలు నింపి భిక్ష వెయ్యమని బ్రాహ్మణుడిని నియోగించాడు. అదీ ఇలా విఫలం అయింది. అంతటి ‘వైరాగ్యం’ కలిగిన గాయకుడు సామాన్యుడా! శ్రీరామచంద్రుని కల్యాణ గుణాలను కీర్తిస్తూ కృతులను విరచించిన భారతీయ వాగ్గేయకారులలో మొట్టమొదటివాడు, త్యాగరాజు. ‘నిధి చాలా సుఖమా! రాముని/ సన్నిధి సేవ సుఖమా! నిజముగ పల్కు మనసా..’ మొదలైన కీర్తనలు ఆయన వైరాగ్యాన్ని, రామభక్తిని వేనోళ్ల నిరూపిస్తాయి. రాజులెంత గొప్పవాళ్లు అయినా వారిని స్తుతించరాదని ఈ కీర్తనలోనే.. ‘మమతా బంధనయుత నరస్తుతి సుఖమా..’ అని బాహాటంగా చెప్పాడు. తన సంగీతాన్నంతా సర్వేశ్వరుడైన శ్రీరామచంద్రునికి సమర్పించుకున్న మహాభక్తుడుగా, ‘నాదబ్రహ్మ’గా పేరు గాంచిన సంగీత చక్రవర్తి త్యాగరాజు.

## వంట చేస్తుండగా ఊడిన గ్యాస్ పైప్.. తర్వాత ఏం జరిగిందంటే?..



**హైదరాబాద్ - నవభూమి:** ఓ మహిళ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పింది. వంట చేస్తుండగా స్టవ్ కు ఉన్న గ్యాస్ పైప్ ఒక్కసారిగా ఊడిపోయింది. అదేసమయంలో కిచెన్‌లో ఉన్న మహిళ తెలివిగా వ్యవహరించారు. సిలిండర్‌ను వంట గది నుంచి హాల్‌కి తీసుకొచ్చారు. కిచెన్‌తోపాటు, హాల్ తలపులు, కిటికీలు తెరిచి ఉంచటంతో గ్యాస్ మొత్తం బయటకు వెళ్లిపోయింది. కొద్దిసేపటి తర్వాత ఆ మహిళతోపాటు మరో వ్యక్తి సిలిండర్‌ను పైకి లేపడానికి ప్రయత్నించారు. ఇంతలో కిచెన్‌లో ఒకసారిగా మంట చెలరేగడంతో పేలుడు సంభవించింది.అయితే సిలిండర్‌ను ఇరుకుగా ఉన్న కిచెన్ నుంచి బయటకు తీసుకొచ్చి హాల్‌లో వేయడంతో ప్రమాద తీవ్రత తగ్గింది. గ్యాస్ బండలో కొద్దిమొత్తంలో ఉన్న ఎల్పీజీ బయటకు వెళ్లే వరకు ఆ పైప్ ముఖద్వారం వద్ద మంటలు ఎగసిపడుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ఇదంతా హాల్‌లో ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఈ నెల 18న మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే ఎక్కడ జరిగిందో తెలియరాలేదు. ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పుడు ఇది తెగ వైరల్ అవుతున్నది.

## బీజేపీకి షాక్.. విసవదార్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ఆప్ ఘన విజయం



**అహ్మదాబాద్ -నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. గుజరాత్‌లోని విసవదార్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో బీజేపీ కి గట్టి షాక్ తగిలింది. గుజరాత్‌లోని విసవదార్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థిపై ఆప్ బలపర్చిన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 17 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.లూథియానా (పంజాబ్), కాళీగంజ్ (పశ్చిమబెంగాల్), కాడి, విసవదార్ (గుజరాత్), నీలంబూర్ (కేరళ) స్థానాలకు ఈనెల 19న ఉప ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈరోజు ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఇందులో విసవదార్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి గోపాల్ ఇటాలియా ఘన విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో గోపాల్ ఇటాలియాకు 75,000 కంటే ఎక్కువ ఓట్లు రాగా, కిరీట్ పటేల్‌కు 58,000 కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయి. కాగా, గత ఎన్నికల్లో విసవదార్ నుంచి గెలుపొందిన ఆప్ ఎమ్మెల్యే భయానీ భూపేంద్రభాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో గతవారం ఉప ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో ఆ స్థానాన్ని మళ్లీ ఆమ్ ఆద్మీ పార్టీనే కైవసం చేసుకుంది.

## పార్టీ అధ్యక్ష పదవికి మరోసారి లాలూ యాదవ్ నామినేషన్



**బీహార్-నవభూమి:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ పార్టీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ . మరోసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేశారు. ఆయన ఇప్పటివరకు 12 పర్యాయాలు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు 13వ సారి పార్టీ అధ్యక్షుడు కాబోతున్నారు.లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. లాలూజీ మరోసారి పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడంతో పార్టీలో కార్యకర్తల నుంచి నాయకుల వరకు ప్రతిఒక్కరిలో సంతోషం వెల్లివిరిసిందని తేజస్వి అన్నారు. లాలూ నేతృత్వంలో బీహార్‌లో మరోసారి ఆర్జేడీ అధికారంలోకి రాబోతోందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## ఐపీఎల్ విజయోత్సవాలపై బీసీసీఐ కఠిన నిబంధనలు



**బెంగళూరు-నవభూమి:** బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. ఐపీఎల్ విజేతలు సెలబ్రేషన్స్‌కు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను రూపొందించింది. ఈ విషయాన్ని బోర్డు సెక్రెటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. తొక్కిసలాట ఘటనను బీసీసీఐ తీవ్రంగా పరిగణిస్తోందని వెల్లడించారు.టైటిల్ గెలిచిన 3 నుంచి 4 రోజుల తర్వాతే సెలబ్రేషన్స్ చేసుకోవాలి.ఏదైనా వేడుకను నిర్వహించడానికి ముందు జట్లు బీసీసీఐ నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలి.బోర్డు నుంచి ముందస్తు లిఖిత పూర్వకమైన అనుమతి లేకుండా ఈవెంట్‌లను నిర్వహించకూడదు
నాలుగు అంచెల భద్రత తప్పనిసరి.అన్ని వేదికల వద్ద, రవాణా సమయంలో మల్టీ లేయర్డ్ సెక్యూరిటీ ఉండాలి.జిల్లా పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికారుల నుంచి అనుమతి పొందాలి.ఈవెంట్ షెడ్యూల్ అంతటా ఆటగాళ్లకు, సిబ్బందికి రక్షణ కల్పించాలి. ఎయిర్‌పోర్టు నుంచి ఈవెంట్ వేదిక వరకు భద్రత ఉండాలి
వేడుకలు చట్టబద్ధంగా,సురక్షితంగా కొనసాగడానికి పౌర, చట్టాన్ని అమలు చేసే సంస్థలు అనుమతి ఇవ్వాలి.

## పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను బహిష్కరించిన అఖిలేశ్ యాదవ్

**లక్నో-నవభూమిబ్యూరో:** ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న తరుణంలో, ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ముగ్గురు సిట్టింగ్ శాసనసభ్యులను పార్టీ నుంచి బహిష్కరిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటంతో పాటు, బీజేపీతో వీరికి సన్నిహిత సంబంధాలున్నాయని ఎస్పీ తీవ్ర ఆరోపణలు చేసింది.

వివరాల్లోకి వెళితే, గోసాయిగంజ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభయ్ సింగ్, గౌరీగంజ్ ఎమ్మెల్యే రాకేశ్ ప్రతాప్ సింగ్, ఉంచహార్ శాసనసభ్యుడు మనోజ్ కుమార్ పాండేలను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించినట్లు సమాజ్‌వాదీ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించింది. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారని, మత ప్రాతిపదికన ప్రజలను విభజించే భావజాలం కలిగిన పార్టీతో చేతులు కలిపారని ఎస్పీ తన ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపించింది.తమ రాజకీయ వైఖరిని సరిదిద్దుకోవడానికి ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు తగినంత సమయం ఇచ్చామని, అయినప్పటికీ వారిలో మార్పు రాలేదని పార్టీ అధిష్ఠానం పేర్కొంది. ఈ నేపథ్యంలో, పార్టీ ప్రయోజనాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, వీరిని బహిష్కరించడం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేసింది.2024లో జరిగిన రాజ్యసభ ఎన్నికల సమయంలో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీ విప్‌ను ధిక్కరించి, బీజేపీ అభ్యర్థులకు అనుకూలంగా ఓటు వేశారని సమాజ్‌వాదీ పార్టీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. అప్పటి నుంచే వీరిపై పార్టీ నాయకత్వం గుర్రుగా ఉందని, సరైన సమయంలో చర్యలు తీసుకుంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. తాజా నిర్ణయంతో ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఈ పరిణామం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# బీజేపీ ఎంఎల్ఏకు సీటు ఇవ్వలేదని దాడి



**ఝాన్సీ-నవభూమి:** వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఒక ప్రయాణికుడు బీజేపీ ఎమ్మెల్యేకు సీటు ఇచ్చేందుకు నిరాకరించిన సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కుటుంబంతో వచ్చిన ఎమ్మెల్యే.. ఓ ప్రయాణికుడితో సీటు మార్చుకోవాలని అనుకున్నారు. కానీ అతడు మాత్రం అంగీకరించ లేదు. దీంతో ఎమ్మెల్యే అనుచరులు, అభిమానులు సదరు ప్రయాణికుడిపై దాడికి పాల్పడ్డారు. ఇష్టం వచ్చినట్లుగా కొట్టారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ.. ఎమ్మెల్యే తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రజలకు సాయం చేసే స్థితిలో ఉన్న మీరే.. ఓ ప్రయా ణికుడిపై ఇలా దాడి చేయించడం బాగాలేదంటూ కామెంట్లు చేస్తున్నారుఈ సంఘటన ఉత్తర ప్రదేశ్‌లో వందే భారత్ రైలులో చోటుచేసుకుంది. ఝాన్సీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ తన భార్య, కుమారుడితో కలిసి తన నియోజకవర్గానికి వెళ్లేందుకు సిద్ధం అయ్యారు. అందుకోసం వందేభారత్ రైళ్లో టికెట్లు కూడా బుక్ చేసుకున్నారు. జూన్ 19వ తేదీన ప్రయాణానికి కూడా సిద్ధం అయ్యారు. అయితే ఎమ్మెల్యేకు కంపార్ట్మెంట్ వెనుక భాగంలో సీటు లభించగా.. ఆయన భార్య, కుమారుడికి మాత్రం ముందు భాగంలో సీటు వచ్చింది. దీంతో ఆయన కుటుంబ సభ్యుల పక్కనే ఎమ్మెల్యేను కూర్చోబెట్టాలని.. అతడి వెంట వచ్చిన వారు సీటు మార్పిడి కోసం ఓ వ్యక్తిని అడిగారు. అయితే ఆ వ్యక్తి తాను రిజర్వ్ చేసుకున్న సీటును వదులుకోవడానికి నిరాకరించారు. "ఎమ్మెల్యే ఎక్కడైనా కూర్చోవచ్చు, కానీ నేను నా సీటును వదులుకోను" అని ఆ ప్రయాణికుడు స్పష్టంగా చెప్పాడు. దీంతో తీవ్ర కోపోద్రిక్తులైన ఆయన అనుచరులు.. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న బోగీలోకి చేరి గొడవ చేయడం ప్రారంభించారు. ఎమ్మెల్యే చెబుతున్నా వినవా అంటూ అతడిపై దాడి చేశారు. దీంతో అతడి ముక్కు నుంచి రక్తం కారింది. తీవ్ర గాయాలు కూడా అయ్యాయి. అయితే గొడవ జరిగిన సమయంలో పలువురు దీన్ని వీడియోగా తీయగా.. సోషల్ మీడియాలో పెట్టగా నెట్టింట వైరల్ అయింది. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ.. ఇది సరైన పద్ధతి కాదంటూ కామెంట్లు చేస్తున్నారు.ఎమ్మెల్యే అయినంత మాత్రానా.. ప్రయాణికులకు ఇష్టం లేకుండా వారిని సీట్ల నుంచి లేపడం సరికాదంటూ చెప్పుకొస్తున్నారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు ప్రజలకు సేవ చేయాలి తప్ప, వారిని ఇబ్బంది పెట్టకూడదని వివరిస్తున్నారు. మరోవైపు బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ సైతం ఈ ఘటనపై ఝాన్సీలోని ప్రభుత్వ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భార్య, కుమారుడితో రైళ్లో ప్రయాణిస్తున్నప్పుడు.. ఓ సహ ప్రయాణికుడు తమతో అసభ్యంగా ప్రవర్తించాడని పేర్కొన్నారు. మరోవైపు బాధితుడు మాత్రం తానేమీ అలా చేయలేదని.. సీటు మార్పిడి చేయనందుకే తనపై దాడి చేసి, పోలీసులతో ఫోన్ చేయించి మరీ బెదిరించారని వివరిస్తున్నాడు. అయితే తాజాగా ఈ ఘటనపై ఝాన్సీ రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విపుల్ కుమార్ శ్రీవాస్తవ స్పందించారు. సీసీటీవీ ఫుటేజీ సేకరించి.. దాని ఆధారంగానే తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

## డీఎన్ఏ ద్వారా 251 మృతదేహాల గుర్తింపు



**అహ్మదాబాద్-నవభూమి:** జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో కాలి బూడిదైన మృతదేహాలను గుర్తించే ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ దుర్ఘటనలో మొత్తంగా 274 మంది ప్రాణాలు కోల్పోగా.. ఇప్పటి వరకు 251 మంది మృతదేహాలను డీఎన్ఏ పరీక్షల ద్వారా విజయవంతంగా గుర్తించారు. గుర్తించిన వారిలో 245 మృతదేహాలను ఇప్పటికే వారి బాధిత కుటుంబాలకు అప్పగించినట్లు అధికారులు ఆదివారం తెలిపారు. ఇన్ని రోజులు గడుస్తున్నా.. ఇంకా కొన్ని మృతదేహాల గుర్తింపు అంతుచిక్కకుండా ఉండటంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కనీసం చివరి చూపు చూసుకునే వీలైనా దొరకలేకపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లండన్‌కు వెళ్లాల్సిన ఆ విమానం మధ్యాహ్నం 1:39 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరిన కొద్ది నిమిషాలకే మెఘానినగర్‌లోని ఒక హాస్టల్ సముదాయంపై కూలిపోయింది. విమానం కూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగడంతో.. ప్రమాదంలో ఉన్న 241 మంది ప్రయాణికులు, స్థానిక ప్రజలు సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే విమాన శకలాలు పడి కొందరు, మంటల్లో కాలిపోయి మరికొందరు మృతదేహాలు పూర్తిగా నాశనం అయ్యాయి. ఎవరూ గుర్తించలేని విధంగా మారిపోయాయి. దీంతో మృతదేహాలను సాధారణ పద్ధతుల్లో గుర్తించడం అసాధ్యమైంది. అందుకే అధికారులు డీఎన్ఏ పరీక్షలు చేస్తూ మృతదేహాలను గుర్తిస్తున్నారు.అయితే మృతుల కుటుంబ సభ్యుల నుంచి డీఎన్ఏ శాంపిల్స్ సేకరించేటప్పుడు.. 72 గంటల్లోనే మృతదేహాలను అప్పగిస్తామని అన్నారు. కానీ ప్రమాదం జరిగి 13 రోజులు కావొస్తుండగా.. ఇంకా కొందరి మృతదేహాలను గుర్తించలేకపోయారు. ఇదే విషయమైన అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 251 మృతదేహాలను డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించామని తెలిపారు. వీరిలో 176 మంది భారతీయులు, 49 మంది బ్రిటన్ దేశస్తులు, ఏడుగురు పోర్చుగీసు వారు, ఒక కెనడియన్ మరియు 12 మంది ప్రయాణికులు కానివారు ఉన్నారని పేర్కొన్నారు.మరణించిన వారిలో 70 మంది అహ్మదాబాద్ నుంచి, 24 మంది వడోదర నుంచి, 26 మంది ఆనంద్ నుంతి, 11 మంది ఖేడా నుండి ఉండగా.. మిగిలిన వారు రాజస్థాన్, మణిపూర్, నాగాలాండ్, మహారాష్ట్ర, బీహార్ మరియు దయ్యూ వంటి ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారని డాక్టర్ జోషి వివరించారు. నమూనాలను సరిపోల్చే ప్రక్రియ ఎంతో సున్నితమైనదని.. దీనికి చట్టపరమైన నిబంధనలు కూడా ఉంటాయని డాక్టర్ జోషి అన్నారు. "అందుకే ఈ ప్రక్రియను చాలా జాగ్రత్తగా మరియు వేగంగా పూర్తి చేస్తున్నాము. ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ, ఇతర సంస్థలు, స్థానిక అధికారులు, ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రభుత్వంలోని ఇతర విభాగాలు, వివిధ ఏజెన్సీలు కలిసి పనిచేస్తున్నాయి. మృతుల అవశేషాలను వారి కుటుంబాలకు వీలైనంత త్వరగా అప్పగించడానికి కృషి చేస్తున్నాయి" అని ఆయన తెలిపారు.శనివారం అధికారులు ఎనిమిది మంది బాధితుల కుటుంబాలను మళ్లీ సంప్రదించాల్సి వచ్చిందని, మొదట ఇచ్చిన నమూనాలు సరిపోలకపోవడంతో ఇతర దగ్గరి బంధువుల నుండి కొత్త నమూనాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యల వల్లే ఆలస్యం జరుగుతోందని కూడా డాక్టర్ రాకేష్ జోషి వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు.

## దళిత పైలట్‌కు ఘోర అవమానం



**బెంగళూరు-నవభూమి:** ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగోలో కులవివక్ష కలకలం రేపుతోంది. శిక్షణలో ఉన్న ఓ పైలట్‌ను ఇండిగో సంస్థలోని ముగ్గురు ఉన్నతాధికారులు ఘోరంగా అవమానించి, వేధింపులకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. అతడ్ని కులం పేరుతో దూషించిన ఆ ముగ్గురు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. దళిత సామాజిక వర్గానికి చెందిన శిక్షణ పైలట్ (35) ఇండిగో సంస్థలో కులవివక్షపై బెంగళూరు పోలీసులకు తొలుత ఫిర్యాదు చేయడంతో అక్కడ 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేశారు. అక్కడ నుంచి ఈ కేసును ఇండిగో ప్రధాన కార్యాలయం ఉన్న గురుగ్రామ్‌కి బదిలీ చేశారు. ఏప్రిల్ 28న గురుగ్రామ్‌లోని ఇండిగో విమానయాన సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో శిక్షణాధికారి తన పట్ల నీచంగా మాట్లాడినట్టు బాధితుడు వాపోయాడు. "నీకు విమానం నడిపే అర్హత లేదు.. పోయి చెప్పులు కుట్టుకో... నువ్వు ఇక్కడ గుమస్తా ఉద్యోగానికి కూడా పనికిరావు' అంటూ పరుషమైన పదజాలంతో అవమానించడాని పైలట్ ఆరోపించారు. తన సామాజిక స్థితిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ఉద్యోగానికి తనతో రాజీనామా చేయించేందుకు ఉద్దేశపూర్వకంగానే వారు కులవివక్ష ప్రదర్శించిన వేధింపులకు గురి చేశారని ఆరోపణలు చేశాడు.

అనవసరమైన శిక్షలు, వేతనంలో అన్యాయంగా కోతలు, చిన్న చిన్న కారణాలకే నోటీసులు ఇవ్వడం వంటి చర్యలతో 'వృత్తిపరమైన హింస'కు పాల్పడ్డారని ఫిర్యాదులో బాధితుడు తెలిపాడు. 'వాళ్లు చేసిన వ్యాఖ్యలు కేవలం అవమానకరమైనవే కాదు.. నా సామాజిక స్థితిని చిన్న చూపు చూసే ఉద్దేశంతో చేశారన్నది స్పష్టంగా కనిపిస్తుంది.. మాటల దాడి మాత్రమే కాదు, వృత్తిపరమైన వేధింపులు కూడా కొనసాగాయి' అని అన్నారు. దీనిపై పై అధికారులతో పాటు ఇండిగో ఎథిక్స్ కమిటీకి కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధిత ట్రెయినీ పైలట్ ఆరోపించాడు. దాంతో చివరికి ఎస్సీ/ఎస్టీ సెల్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని వివరించాడు.అయితే, ఈ ఆరోపణలపై ఇండిగో ఇంకా స్పందించలేదు. కానీ, దాని అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రం 'కుల, మత, లింగ, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, శారీరక వైకల్యం, కుటుంబ నేపథ్యంతో సంబంధం లేకుండా వైవిధ్యం, సమానత్వం కోసం మేము ప్రయత్నిస్తుంటాం' అని పేర్కొనడం గమనార్హం. బాధితుడి ఫిర్యాదు మేరకు తపస్ దే, మనీష్ సహ్నీ, కెప్టెన్ రాహుల్ పాటిల్ అనే ముగ్గురు అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. చట్టపరంగా ఇది తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ఈ కేసు దర్యాప్తులో ఉందని అధికారులు తెలిపారు. దీనిపై ఆధారాలు సేకరించామని, ఇరు వాంగ్మూలాలను రికార్డు చేశామని పోలీసులు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఎలాంటి అరెస్టులు కూడా చేయలేదని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ ఇది.

## 11 ఏండ్లలో 29 వేల మందిని బలి తీసుకున్న ముంబై లోకల్ రైళ్లు



**ముంబై-నవభూమి:** దేశ ఆర్థిక రాజధాని ముంబై ప్రజా రవాణా వ్యవస్థలో సబర్బన్ రైల్వే వ్యవస్థ అత్యంత ప్రధానమైనవి. ఉరుకులు పరుగుల జీవనం గడిపే కోట్లాది మంది రవాణా కష్టాలను లోకల్ రైళ్లు తీరుస్తాయి. నిత్యం రద్దీగా ఉంటే ఈ రైళ్లు.. ఉదయం, సాయంత్రం వేళల్లో జనంతో కిక్కిరిసిపోతాయి. కనిసం నిలబడటానికి కూడా జాగా లేక ప్రజలు వేలాడబుతూ ప్రయాణాలు చేయడం సర్వసాదారణం. అయితే ముంబై ప్రజల జీవనంలో భాగమైన లోకల్ రైళ్లు.. వారి ప్రాణాలను కూడా బలితీసుకుంటున్నాయి. మహానగరంలో ప్రతిరోజూ ఏదో ఒక మూల రైలు ప్రమాదాల్లో ప్రజలు చనిపోతూనే ఉన్నారు. ఇలా గత పదకొండేండ్ల కాలంలో ఏకంగా 29 వేల మందికిపైగా రైలు ప్రమాదాల్లో మరణించారు. వారిలో 8,416 మంది బాధితులను ఇప్పటికీ గుర్తించకపోవడం గమనార్హం. సమాచార హక్కు చట్టం ద్వారా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.2014 నుంచి 2024 వరకు ముంబై సబర్బన్ రైల్వే పరిధిలో మొత్తం 29,048 మంది మరణించాని ప్రభుత్వ రైల్వే పోలీసులు గణాంకాలు వెల్లడించాయి. వీరిలో అత్యధికులు అంటే 15 వేల మందికిపైగా పట్టాలు దాటుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇక కిక్కిరిసిన రైళ్లలో వేలాడుతూ ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కిందపడి 6500 మంది చనిపోయారు. రైల్వే పట్టాలు దాటుతూ చనిపోయేవారే అధికంగా ఉంటున్నారని జీఆర్పీ అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో వారి శరీర భాగాలు ముక్కలు ముక్కలుగా కావడంతో బాధితులను గుర్తించడం కష్టసాధ్యమవుతున్నదని తెలిపారు.ముంబై సబర్బన్ రైల్వేలో వెస్ట్రన్ లైన్, సెంట్రల్ లైన్ హార్బర్ లైన్ అనే మూడు ప్రధాన మార్గాలున్నాయి, ఇవి నగరం నలుమూలలా ప్రజలను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. లోకల్ రైళ్లు ప్రతిరోజు తెల్లవారుజామున 4 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు నడుస్తాయి. కొన్ని మార్గాల్లో తెల్లవారుజామున 2.30 లేదా 3 గంటల వరకు కూడా సేవలు అందిస్తాయి. కాగా, సబర్బన్ రైల్వేలో అత్యంత పొడవైన మార్గం పన్వేల్ నుంచి దహాను రోడ్ వరకు ఉంది. ఈ మెము రైల్వే లైను 131 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ మార్గంలో 21 స్టాపులు ఉంటాయి.

## హైదరాబాద్‌లో అమెజాన్ ఎట్‌హోమ్ డయాగ్నోస్టిక్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** హైదరాబాద్ సహా ఆరు నగరాల్లో ఇంటివద్ద నుంచే డయాగ్నోస్టిక్స్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు అమెజాన్ ఇండియా ఆదివారం ప్రకటించింది. అమెజాన్ యాప్ ద్వారా వినియోగదారులు ల్యాబ్ టెస్టులు, అపాయింట్‌మెంట్స్ షెడ్యూల్, ట్రాక్ చేయటం, డిజిటల్ రిపోర్టులను పొందటం.. వంటివి చేయవచ్చునని కంపెనీ తెలిపింది. ఆరెంజ్ హెల్త్ ల్యాబ్స్‌తో కలిపి ఈ సేవల్ని బెంగళూరు, ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఈ సేవల్ని తీసుకొస్తున్నట్టు అమెజాన్ ఒక ప్రకటనలో తెలిపింది. అమెజాన్ మెడికల్ ద్వారా కంపెనీ తన ఫార్మసీ, క్లినికల్ సేవల్ని అనుసంధానం చేస్తున్నట్టు ప్రకటించింది. ప్రైమ్, నాన్-ప్రైమ్ మెంబర్స్ అందరూ టెలీమెడిసిన్ కన్సల్టేషన్ సర్వీస్, డెలివరీ బెనిఫిట్స్ పొందవచ్చునని పేర్కొన్నది. అమెజాన్ క్లినిక్ ద్వారా కస్టమర్లు లైసెన్స్‌డ్ డాక్టర్ల ద్వారా ప్రాథమిక వైద్య చికిత్సలను అందుకోవచ్చునని తెలిపింది.

## ఇరాన్‌లో అణు స్థావరాలపై దాడి.. భారత్‌కు పొంచి ఉన్న ముప్పు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా ఆదివారం వైమానిక దాడులు జరిపింది. అయితే ఫోర్డ్ అణు కేంద్రంపై దాడి కారణంగా.. ఆ ప్రభావం భారత్‌తోపాటు పొరుగుదేశం పాకిస్థాన్‌పై ఉంటుందనే చర్చ జరుగుతోంది. అందుకు కారణం.. మధ్య ఆసియా నుంచి వీచే గాలులు.. భారత ఉప ఖండాన్ని ప్రభావితం చేస్తుంది. ఇంకాచెప్పాలంటే.. చెర్నోబిల్ విషాదం లేదా ఫుకుషిమా ప్రమాదం వలే దీని ప్రభావం ఉంటుందని అంటున్నారు.ఇరాన్ అణు కేంద్రాలపై దాడి జరిగితే రేడియోధార్మిక వ్యర్థాలు విడుదలవుతాయి. ఈ వ్యర్థాలు గాలితో కలిసి భారత్‌తో సహా మొత్తం ఆసియా ఖండానికి వ్యాపిస్తాయి. అసలు అయితే భారత్.. జెట్ స్ట్రీమ్, పశ్చిమ గాలుల మార్గంలో ఉంది. ఇందులో వ్యర్థాలు గాలితోపాటు ఇతర దేశాలకు వ్యాపిస్తాయి. ఈ విషపూరిత గాలి 140 కోట్లకు పైగా ప్రజలను నివసించే ప్రాంతాలను ప్రభావితం చేయనుంది.న్యూఢిల్లీ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సనా రెహ్మాన్ చెబుతున్న మాటల ప్రకారం.. జెట్ స్ట్రీమ్ అనేది ట్రోపోస్పియర్‌పై పొరల ద్వారా అడ్డంగా ప్రవహించే జియోస్ట్రోఫిక్ గాలి. ఇది సాధారణంగా 20 వేల నుంచి 50 వేల అడుగుల ఎత్తులో పశ్చిమం నుంచి తూర్పు వైపునకు వీస్తుంది. వివిధ ఉష్ణోగ్రతలతో గాలులు కలిసే చోట జెట్ స్ట్రీమ్ అభివృద్ధి చెందుతుంది. అందువల్ల ఉపరితల ఉష్ణోగ్రత సాధారణంగా జెట్ స్ట్రీమ్ ఎక్కడ ఏర్పడుతుందో నిర్ణయిస్తుంది. అంటే జెట్ స్ట్రీమ్ అనేది పశ్చిమ గాలుల్లో ఒక భాగం. ఇవి ఎగువ ట్రోపోస్పియర్‌లో కేంద్రీకృతమై ఉంటాయి.

## కాల్పుల్ని పసిగట్టే సెన్సార్లు.. అటు జూమ్ చేసే కెమెరాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీలో పెరుగుతున్న తుపాకీ హింసను నియంత్రించేందుకు పోలీసులు నడుం బిగించారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఓ కొత్త నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా అడ్వాన్స్‌డ్ సెన్సార్లు, హై-రెజల్యూషన్ కెమెరాలను ఉపయోగించనున్నారు. 500 మీటర్ల నుంచి ఒక కిలోమీటరు పరిధిలో జరిగిన కాల్పులను గుర్తించ గల ఈ సెన్సార్లను నగరంలోని వ్యూహాత్మక ప్రదేశాల్లో అమరుస్తున్నారు.ఈ సెన్సార్లు కాల్పుల శబ్దాన్ని పసిగట్టిన వెంటనే, దగ్గర్లోని పీటీజెడ్ (పాన్-టిల్ట్-జూమ్) కెమెరాలకు సిగ్నల్ పంపుతాయి. ఆ కెమెరాలు వెంటనే కాల్పులు జరిగిన దిశగా తిరిగి, ఘటన మొత్తాన్ని రికార్డు చేస్తాయి. అంతేకాకుండా దాడి చేసిన వారిని, వారు పారిపోవడానికి ఉపయోగించిన వాహనాలను గుర్తించడానికి సహాయ పడతాయి. ఈ వ్యవస్థలో ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలు కూడా ఉంటాయి.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 | హైదరాబాద్ మంగళవారం 24 । జూన్ । 2025

## 6 రోజులు భారీ వర్షాలు.. ఐఎండీ హెచ్చరికలు జారీ



**న్యూఢిల్లీ-నవభూమి:** గత కొన్ని రోజులుగా విరామం ఇచ్చిన వర్షాలు ఇప్పుడు మళ్లీ దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. జూన్ 23 నుంచి 28 మధ్య భారీస్థాయిలో వర్షాలు పడే అవకాశమున్నట్టు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వర్షాలు ప్రధానంగా పశ్చిమ, కేంద్రీయ, దక్షిణ భారత ప్రాంతాల్లో ఎక్కువగా కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్, హర్యానా, ఉత్తరా ఖండ్, ఈస్ట్ రాజస్థాన్ ప్రాంతాలలో వర్షాలు పడతాయని అంచనా. అలాగే దక్షిణ హిమాచల్ ప్రదేశ్, లడాఖ్, కశ్మీర్, జమ్మూ, పంజాబ్ వంటి ప్రాంతాల్లో వానలు ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. ఈ వర్షాలు జూన్ 24 నుంచి ఢిల్లీ, %చీజ=% ప్రాంతాల్లో తీవ్రంగా ఉంటాయని వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఈ క్రమంలో జూన్ 23 నుంచి 25 వరకు జమ్మూ కశ్మీర్ లడఖ్ ప్రాంతాల్లో ఉండగా, పంజాబ్, హర్యానాలో జూన్ 23 నుంచి 25 వరకు వర్షాలు కురియనున్నాయి. మరోవైపు ఉత్తరప్రదేశ్?లో జూన్ 24 నుంచి 25 వరకు ఉంటాయని అంచనా. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో జూన్ 23 నుంచి 26 వరకు వానలు ఉండగా, ఈస్ట్ రాజస్థాన్ ప్రాంతాల్లో జూన్ 23 నుంచి 28 వరకు వానలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది.

## భర్త నచ్చలేదని.. పెళ్లయిన నెలరోజులకే భార్య ఏం చేసిందంటే..




**ఛత్తీస్‌గఢ్-నవభూమి:** సోనమ్ భర్త రాజారఘువంశీని హత్య చేసిన ఉదంతం మరువక ముందే అలాంటి తరహాలోనే మరో ఘటన జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని బలరాంపూర్ జిల్లాలో ఈ షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. . పెళ్లైన నెల రోజులకే నవవధువు భర్తకు చికెన్ బిర్యానీలో పురుగుల మందు కలిపి తినిపించి చంపేసింది. అబ్బాయి నచ్చలేదని చెప్పినా ఇంట్లో వాళ్లు బలవంతంగా వివాహం చేయడంతో.. ఆమె ఈ నేరానికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, పెళ్లయిన నాటి నుంచి మూడుసార్లు భర్తను చంపడానికి ప్రయత్నించి విఫలమైంది. చివరగా నాల్గవ ప్రయత్నంలో అనుకున్నట్టుగానే హత్య చేసింది.వివాహం అయిన 36 రోజులకే ఓ మహిళ తన భర్తకు విషం ఇచ్చి చంపింది. జార?ండ్‌లోని గర్వా జిల్లాలో ఈ దారుణ ఘటన వెలుగు చూసింది. పోలీసుల ప్రకారం, 22 ఏళ్ల బుధ్‌నాథ్ కు, ఛత్తీస్‌గఢ్ లోని బిషన్పూర్ గ్రామానికి చెందిన 19 ఏళ్ల సునీతా సింగ్ కు మే 11న వివాహం జరిగింది. పెళ్లి అనంతరం కొన్ని రోజులు అత్తమామల ఇంట్లో ఉన్న సునీత.. తర్వాత పుట్టింటికి వెళ్లింది. అత్తమామలు, భర్త నుంచి పదే పదే పిలుపులు వచ్చినప్పటికీ ఆమె మెట్టినింటికి వెళ్లేందుకు ఇష్టపడలేదు. దీంతో జూన్ 5న ఈ వివాదంపై ఊళ్లో పంచాయతీ జరిగింది. అనంతరం సునీత అయిష్టంగానే అత్తమామల ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. భర్తతో కలిసి జీవించడం ఆమెకు అస్సలు నచ్చలేదు. దీంతో భర్తను వదిలించుకోవాలని హత్యా ప్రయత్నాలు మొదలుపెట్టింది.అబ్బాయి నచ్చలేదని ఎంత మొత్తుకున్నా వినకుండా సునీతకు ఆమె కుటుంబం బలవంతంగా పెళ్లి చేసింది. వివాహం జరిగిన మూడు-నాలుగు రోజుల నుంచి ఆమె భర్తను చంపేందుకు కుట్ర పన్నినట్లు పోలీసుల విచారణలో తేలింది. భర్త కోసం చికెన్ బిర్యానీ వండి అందులో విషం కలిపినట్లు వెల్లడించాడు. భోజనం చేసి పడుకున్న బుధ్‌నాథ్ ఎంతసేపటికి మేల్కొకపోవడంతో అతడి తల్లికి అనుమానం వచ్చి చూడగా అప్పటికే చనిపోయాడు. దీంతో ఆమె రాంకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు మృతుడి సునీతను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసులు ఆమెను కఠినంగా విచారించడంతో అసలు నిజం ఒప్పుకుంది.

## అమెరికా అస్త్రాలివే



**ఇజ్రాయెల్-నవభూమి:** ఇజ్రాయెల్‌కు తోడుగా యుద్ధరంగంలోకి దిగి ఇరాన్‌లోని అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసిన అమెరికా.. అందుకు ప్రధానంగా ఉపయోగించింది బీ2 స్టెల్త్ బాంబర్లు, జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు, తొమహాక్ క్షిపణులనే. వాటి ప్రత్యేకతలివే.. బీ-2 స్పిరిట్ బాంబర్లు: ప్రస్తుతం అమెరికా వద్ద 21 బీ-2 బాంబర్లున్నాయి. శత్రు రేడార్లకు చిక్కకుండా దాడులు చేయగలగడమే వీటి ప్రత్యేకత. రేడార్లు వెలువరించే సంకేతాలను ప్రతిఫలింపజేయకుండా వాటిని శోషించుకునే శక్తి వీటికి అత్యధికంగా ఉండడమే ఇందుకు కారణం. అలా రేడార్ సంకేతాలను ప్రతిఫలింపజేసే శక్తినే 'రేడార్ క్రాస్ సెక్షన్' అంటారు. దీన్ని స్క్వేర్ మీటర్లలో కొలుస్తారు. రేడార్ క్రాస్ సెక్షన్ ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ స్టెల్త్ సామర్థ్యం ఉన్నట్టు. బీ2 బాంబర్ల రేడార్ క్రాస్ సెక్షన్ కేవలం 0.0001 స్క్వేర్ మీటర్స్. అంటే..్ణఅంత పెద్ద విమానమూ రేడార్ల దృష్టిలో ఒక పురుగుతో సమానం. సాధారణ విమానాలనైతే రేడార్లు 400 కిలోమీటర్ల దూరంలోనే కనుక్కోగలుగుతాయి. కానీ, బీ2 బాంబర్లను అలా గుర్తించలేవు. అందుకే... ఫోర్డో అణు కేంద్రం వద్ద ఇరాన్ మోహరించిన ఎస్300 రక్షణ వ్యవస్థ వీటిని ఏమీ చేయలేకపోయింది. బీ2 బాంబర్ల రేంజ్.. దాదాపుగా 11,265 కిలోమీటర్లు. మధ్యలో ఒక్కసారి గాల్లోనే ఇంధనం ఎక్కిస్తే.. దాదాపు 18,500 కి.మీ వెళ్లగలవు. వీటి పేలోడ్ సామర్థ్యం దాదాపుగా 18,144 కిలోలు. అందుకే.. అత్యంత బరువైన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులను వీటి నుంచి ప్రయోగిస్తారు. ఈ బీ2 స్టెల్త్ బాంబర్లను అమెరికా తొలిసారి 1999లో కొసావో యుద్ధంలో ఉపయోగించింది. చివరిసారిగా.. కిందటి సంవత్సరం అక్టోబరులో యెమెన్‌లోని హూతీ రెబెల్స్ తలదాచుకున్న అండర్‌గ్రౌండ్ బంకర్లపై దాడికి వాడింది. ఇరాక్, అఫ్ఘానిస్థాన్, లిబియా దేశాల్లో జరిగిన యుద్ధాల్లో అమెరికా వీటిని ఉపయోగించింది. అయితే.. ఒక్కో బీ2 బాంబర్ తయారీకీ దాదాపు 200 కోట్ల డాలర్ల దాకా (దాదాపు రూ.17 వేల కోట్లు) ఖర్చయుంది కాబట్టి.. అమెరికా వీటిని అరుదైన సందర్భాల్లో మాత్రమే వాడుతుంటుంది.

## ప్రయాణికుడి పొట్టలో 67 కొకైన్ క్యాప్సూల్స్



**ముంబై-నవభూమి:** తన పొట్టలోనే మాదక ద్రవ్యాలను దాచుకొని స్మగ్లింగ్ చేసిన విమాన ప్రయాణికుడిని అరెస్టు చేసినట్టు ఆదివారం ముంబైలోని రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపారు. ఐవరీకోస్ట్ దేశానికి చెందిన ఓ వ్యక్తి ఈ నెల 19న సియెర్రాలియోన్ నుంచి ముంబై వస్తూ పొట్టలో 67 కొకైన్ క్యాప్సూల్స్‌ను దాచుకున్నాడు. వాటి బరువు 1,139 గ్రాములు, విలువ రూ.11.39 కోట్లు. అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా కొకైన్‌ను స్మగ్లింగ్ చేస్తున్నట్టు అంగీకరించాడు. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వాటిని బయటకు తీశారు.సియెర్రాలియోన్ నుంచి ముంబైకి

ఈ నెల 19వ తేదీన సియెర్రాలియోన్ నుంచి ముంబైకి వచ్చిన నిందితుడిపై అధికారులు అనుమానం వ్యక్తం చేయడంతో డీటెయిల్డ్ స్కానింగ్ నిర్వహించారు. ఆ సమయంలో ఆయన మర్మంగా వ్యవహరించడంతో ఐదుమందితో కూడిన దర్యాప్తు బృందం అతన్ని అదుపులోకి తీసుకుంది.

**1.1 కిలోల కొకైన్ విలువ రూ.11 కోట్లు**

అతనిపై మెడికల్ పరీక్షలు చేయగా పొట్టలో బహుళ మాదకద్రవ్యాలు ఉన్నట్లు నిర్ధారించబడింది. మొత్తం 1,139 గ్రాముల బరువుతో 67 కొకైన్ క్యాప్సూల్స్ బయటకు తీసేలా ఆసుపత్రిలో ప్రత్యేక చికిత్స అందించారు. మార్కెట్ విలువ సుమారు రూ.11.39 కోట్లుగా అధికారులు అంచనా వేశారు.

# ఇజ్రాయేల్‌కు వార్నింగ్




**ఇజ్రాయెల్-నవభూమి:** తమ అణు కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులపై ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు.

### సంచలనంగా మారిన ఖమేనీ షేర్ చేసిన ఫోటో

ఇజ్రాయేల్‌కు తీవ్ర హెచ్చరికలు చేసిన ఖమేనీ.. చేసిన తప్పుకు శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. "జియోనిస్టు శత్రువు (ఇజ్రాయేల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు) ఒక పెద్ద తప్పు చేశాడు. ఒక తీవ్రమైన నేరం చేశాడు. అతడు శిక్ష అనుభవిస్తున్నాడు, ప్రస్తుతం శిక్ష అనుభవిస్తున్నాడు" అని ఖమేనీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఇజ్రాయేల్‌కు వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ఇప్పుడు సంచలనంగా మారింది. పుర్రె బొమ్మపై యూదులు, ఇజ్రాయేలీలు సంప్రదాయానికి ప్రతీకగా భావించే ఆ దేశ జాతీయ జెండాలోని 'స్టార్ ఆఫ్ డేవిడ్' ఉన్నట్లు కనిపిస్తోంది.

**ఇజ్రాయేల్‌పై భారీ మిస్సైల్ దాడి**

ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరికలకు కొద్ది గంటల ముందే అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయేల్‌పై టెహ్రాన్ భారీ దాడి చేసింది. అత్యంత భారీ క్షిపణి ఖోర్రమ్‌షహర్-4 సహా కనీసం 40 మిస్సైళ్లను ప్రయోగించినట్లు ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటించింది. ఖమేనీ ప్రధాన సలహాదారు హొసేన్ షరియత్మదారీ.. 'తక్షణమే బదులిచ్చే సమయం ఆసన్నమైంది' అని ప్రకటించారు. 'మొదటి చర్యగా బహ్రెయిన్‌లోని అమెరికా నౌకాదళం లక్ష్యంగా మిస్సైల్ దాడి చేయాలి. అదే సమయంలో అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ నౌకల కోసం హర్మూజ్ జలసంధిని మూసివేయాలి' అని ఆయన ఇరానియన్ మీడియాతో అన్నారు.


ఇరాన్‌పై జూన్ 13న ఇజ్రాయేల్ ప్రారంభించిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్' తరువాత ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున (జూన్ 22న) అమెరికా ఇరాన్‌లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ న్యూక్లియర్ కేంద్రాలపై భారీ బాంబులతో దాడి చేసింది. ఇందులో -2 స్టెల్త్ బాంబర్లు, 30 టామాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లు, %ఖీ-22, యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. దాడుల అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. 'ఇరాన్ శాంతిని వదిలిపెట్టి ధైర్యం చేయవద్దు. లేకపోతే మేము మరింత వేగంగా, తీవ్రమైన దాడులకు దిగుతాం... చాలా లక్ష్యాలను నిమిషాల్లో నాశనం చేయగలుగుతాం' అని హెచ్చరించారు.ప్రతీకార చర్యలు మరింత ఉద్రిక్తతలకు దారి తీస్తాయన్న అంచనాలతో గల్ఫ్ ప్రాంతంలో భయాలు వ్యక్తమవుతున్నాయి. సముద్ర మార్గాల భద్ర తపై ఆందోళనలు పెరుగుతున్న వేళ, అంతర్జాతీయ సమాజం ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాలను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. ఇక ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసేస్తే, అంతర్జాతీయ చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## వైట్ హౌస్ ఆవరణలో ఇరాన్ జెండాలు




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 6:40 కి దాడులు మొదలుపెట్టి 7:05కి ముగించింది. ఈ 25 నిమిషాల్లో ఇరాన్ లోని మూడు అణుస్థావరాలే లక్ష్యంగా బంకర్ బ్లస్టర్ బాంబులు, తోమహాక్ క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. అలా పని పూర్తి చేసిన అనంతరం అమెరికా యుద్ధ విమానాలు తిరిగి ఈ ఉదయం వెనక్కి వచ్చాయి. 'ఆపరేషన్ మిడ్ నైట్ హామర్' పేరుతో ఇరాన్ లోని ఫోర్డో, నటాంజ్, ఇస్ఫాహాన్ అణుశుద్ధి కేంద్రాలపై దాడులు జరిపినట్లు అమెరికా సైన్యం ప్రకటించుకుంది. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యంలోని పలు నగరాల్లో యుద్ధ వ్యతిరేక నిరసనలు తీవ్రతరమయ్యాయి. %ూశ్రీంశీ =ఖుఎ% - వైసీపీ 'యువత పోరు' కాదు.. ముసలి పోరు! అవును... ఇజ్రాయెల్ - ఇరాన్ ఉద్రిక్తతల నడుమ.. అమెరికా రణరంగంలోకి దిగడంతో పశ్చిమాసియా ఒక్కసారిగా భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ ఉద్రిక్తతల వేళ.. అమెరికా ప్రధాన నగరాల్లో ఇరాన్ మద్దతు ప్రదర్శనలు చేపట్టారు. ఇందులో భాగంగా నేరుగా అమెరికా అధ్యక్ష భవనం "వైట్ హౌస్" ఆవరణలోనే ట్రంప్ వ్యతిరేక నినాదాలతో ప్రదర్శన జరగడం గమనార్హం. ఈ సందర్భంగా... 'ఇరాన్ పై యుద్ధం వద్దు'.. 'ఇజ్రాయెల్ కు మద్దతు ఇవ్వడం ఆపండి'.. 'గాజాలో నరమేధం ఆగిపోవాల్సిందే' అంటూ అధ్యక్షుడు ట్రంప్ ను ఉద్దేశించి పలువురు ఇరానియన్లు నినాదాలు చేశారు. ఈ విధంగా సాగుతున్న యుద్ధ వ్యతిరేకత నినాదాలతో అమెరికాలోని పలు ప్రధాన నగరాలు మారుమ్రోగుతున్నాయి. %ూశ్రీంశీ =ఖుఎ% - చాట్ మీ వాళ్లకు చూపించనా? న్యూడ్ కాల్ చేస్తావా? మైనర్ బెదిరింపు ఈ నిరసనల నేపథ్యంలో... అక్కడి భద్రతా బలగాలు అప్రమత్తం అయ్యాయి. వాస్తవానికి ఇరాన్ పై అమెరికా దాడుల అనంతరం పలు సున్నితమైన ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. దౌత్య కార్యాలయాలతో పాటు మతపరమైన కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టం చేసినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. కాగా... ఇరాన్ పై అమెరికా దాడుల అనంతరం ట్రంప్ మరోసారి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇందులో భాగంగా... శాటిలైట్ చిత్రాలను గమనించినట్లయితే.. ఇరాన్ లోని అన్ని అణుకేంద్రాలకు తీవ్ర నష్టం జరిగినట్లు అర్థమవుతోందని అన్నారు. ఈ సమయంలో... 'తుడిచిపెట్టుకుపోయాయ్' అని అనడం సరైన పదమేమో అని రాసుకొచ్చారు.

## చాట్ మీ వాళ్లకు చూపించనా? మైనర్ బెదిరింపు



**అదిలాబాద్-నవభూమి:** కొన్ని తరహా నేరాల్ని కొన్ని వయస్కుల వారే చేస్తారన్న భావన ఉండేది. కానీ.. ఇప్పుడది పోయింది. దీనికి సంబంధించిన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది మాత్రం నిర్భయ ఉదంతం తర్వాతే. మారిన కాలానికి తగ్గట్లు మైనర్ అని పిలిచే దానికి ఇప్పుడున్న 18 ఏళ్ల వయసును తగ్గించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. తాజా ఉదంతం చూస్తే.. ఈ వాదనలో తప్పు లేదనిపించక మానదు. ఆన్ లైన్ లో స్నేహం పేరుతో పరిచయమైన మైనర్ అమ్మాయికి మైనర్ బాలుడు చేసిన పని.. తదనంతరం చోటుచేసుకున్న పరిణామాల గురించి తెలిస్తే నోట మాట రాదంతే. ఇంతా చేస్తే ఈ దారుణ అక్కడెక్కడో ఉన్న బీహార్‌లోనో.. యూపీలోనో కాదు తెలంగాణలో చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే.. అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని ఒక మైనర్ బాలికకు అదే మండలానికి చెందిన మరో గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలుడు పరిచయమయ్యాడు. కొంతకాలం వారి చాటింగ్ జరిగింది. తనకు నలిగ్నంగా వీడియో కాల్ చేయాలని అడిగాడు. ఒకవేళ అలా చేయని పక్షంలో సదరు చాటింగ్ ను ఆమె తల్లిదండ్రులకు చూపిస్తానని బెదిరించాడు. దీంతో బెదిరిపోయిన సదరు బాలిక.. మైనర్ బాలుడు చెప్పినట్లే న్యూడ్ కాల్ చేసింది. ఈ కాల్‌ను రికార్డు చేసిన బాలుడు తన స్నేహితులకు షేర్ చేశాడు. ఇలా మానసికంగా.. శారీరకంగా వేధింపులకు గురి చేసిన ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత బాలికకు సాయంగా రంగంలో కి షీటీం దిగి.. నిందితుల్ని అరెస్టు చేశారు. ఈ ఎనిమిది మందిలో ఇద్దరు మైనర్లు (16 ఏళ్లు, 15 ఏళ్లు) కాగా.. మిగిలిన ఆరుగురు వంశీక్రిష్ణ (20), పవర్ తరుణ్ (18), సాబ్లె బాలవంత్ సింగ్ (18), గుండల్వార్ వరుణ్ (18), కారడ్ సుధీర్ (28), ముర్కుటే విఠల్ (23) మీద ఫోక్సో కేసు నమోదు చేశారు. వీరిని న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా.. మైనర్లు ఇద్దరిని నిజామాబాద్ లోని జువైనల్ హోంకు తరలించగా.. మిగిలిన ఇద్దరిని రిమాండ్‌కు తరలిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి వేధింపులకు.. బెదిరింపులకు బెదరకుండా పోలీసుల్ని ఆశ్రయిస్తే.. మంచిదన్న విషయాన్ని బాలికలు గుర్తించాలి.

## 12 బంకర్ బస్టర్ బాంబులూ చాల్లేదా?



**ఇజ్రాయెల్-నవభూమి:** ఇరాన్ అణు కార్యక్రమంలో అత్యంత ముఖ్యమైనది.. ఫోర్డో అణు కేంద్రం. ఇరాన్ ఈ యురేనియం శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని 2006లో ప్రారంభించింది. ప్రపంచానికి దీని గురించి తెలిసింది 2009లో. దరిమిలా..ఈ కేంద్రానికి సంబంధించిన కీలక పత్రాలను ఇజ్రాయెల్ నిఘా వర్గాలు ఇరాన్ నుంచి దొంగిలించాయి. ఆ పత్రాల్లో ఉన్న వివరాల ప్రకారం.. ఫోర్డో అణు కేంద్రం.. భూగర్భంలో దాదాపుగా 80 నుంచి 90 మీటర్ల లోతున ఉంది. ఇక.. కేవలం 5్న శుద్ధి చేసిన యురేనియం తయారీ కోసం, 3000 సెంట్రీఫ్యూజులతో ఈ అణు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఇరాన్ తొలినాళ్లలో ప్రకటించింది. అయితే.. 2011 సెప్టెంబరు నాటికి 20్న శుద్ధి చేసిన యురేనియాన్ని ఇక్కడ ఉత్పత్తి చేయడం ప్రారంభించింది. వైద్య ప్రయోజనాల నిమిత్తమే.. 20్న శుద్ధి చేసిన యురేనియాన్ని ఇరాన్ ఈ ప్లాంటులో ఉత్పత్తి చేస్తున్నట్టు 2012 జనవరిలో అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) ప్రకటించింది. 2016లో.. ఇరాన్ ఈ కేంద్రానికి రక్షణగా రష్యాకు చెందిన ఎస్-300 క్షిపణి వ్యవస్థను మోహరించింది. ఈ కేంద్రంలో ఇరాన్ నెలకు సగటున 60్న శుద్ధిచేసిన 55 కిలోల యురేనియాన్ని ఉత్పత్తి చేయగలదని అంచనా. అయితే.. ఇక్కడ 83.7 శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించినట్టు అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ 2023 మార్చిలో వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే.. ఇజ్రాయెల్ దృష్టి ఈ అణు కేంద్రంపై పడింది. ఒకవేళ ఐఏఈఏ ప్రకటన నిజమై 83.7్న శుద్ధి చేసిన యురేనియాన్ని గనక ఇరాన్ ఉత్పత్తి చేస్తుంటే అది తమకు ప్రమాదమేనని భావించిన ఇజ్రాయెల్ ఈ నెల 13న ఇరాన్‌పై భీకర దాడులు ప్రారంభించింది. ఆరోజు ఇజ్రాయెల్ ఈ ప్లాంట్‌పై కూడా దాడులకు యత్నించింది. కానీ.. భూగర్భంలో దాదాపు 90 మీటర్ల లోతున ఉండడంతో అణు కేంద్రానికి ఏమీ కాలేదు. అంత లోతుకు వెళ్లి యురేనియం శుద్ధి కేంద్రాన్ని నాశనం చేయాలంటే.. అమెరికా వద్ద ఉన్న బంకర్ బస్టర్ బాంబులు, దాన్ని ప్రయోగించే సామర్థ్యం ఉన్న బీ2 స్టెల్త్ బాంబర్ విమానాలు కావాలి. అందుకే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ట్రంప్‌తో పలుమార్లు చర్చలు జరిపారు.'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరిట..ఫోర్డో అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని అమెరికా 12 బంకర్ బస్టర్ బాంబు (జీబీయూ-57)లను ప్రయోగించినట్టు సమాచారం. ఇందుకోసం అమెరికా డజను బీ2 స్టెల్త్ బాంబర్లను ఉపయోగించింది. మిసోరీ (అమెరికా)లోని వైట్‌మ్యాన్ ఎయిర్‌ఫోర్స్ నుంచి బయల్దేరిన బీ2 స్టెల్త్ బాంబర్లు నిరంతరాయంగా 37 గంటలపాటు ప్రయాణించి (గాల్లోనే వాటికి రీఫ్యూయెలింగ్ చేశారు) దాడులు చేశాయి. ఎందుకలా అంటే.. 13,600 కిలోల బరువుండే బంకర్ బస్టర్ బాంబులను ప్రయోగించడం.. ఒక్క బీ2 స్టెల్త్ బాంబర్లకే సాధ్యం. అవి ప్రపంచంలో ఒక్క అమెరికా అమ్ములపొదిలో మాత్రమే ఉన్నాయి. ఇక.. జీబీయూ-57 పెనెట్రేటర్లు భూమి లోపల 60 మీటర్ల లోతున ఉండే అత్యంత పటిష్ఠమైన కాంక్రీటు కట్టడాలను సైతం బదాబదలు చేస్తాయి. అంతకన్నా లోతున ఉండే నిర్మాణాలపై దాడి చేయాలంటే.. ఒకదాని తర్వాత ఒకటిగా బంకర్ బస్టర్ బాంబులను జారవిడుస్తారు. మొదటి బాంబు తాకిడికి దాదాపు 200 అడుగుల లోతు దాకా గొయ్యి పడడంతో.. ఆ తర్వాత వేసే బాంబులు అంతకన్నా లోతుకు వెళ్లి విధ్వంసం సృష్టిస్తాయి. అయితే.. ఇదంతా చెప్పుకోవడానికి బాగానే ఉంటుందిగానీ.. దీంట్లో ఒక చిన్న లొసుగు ఉంది. మొదటి బంకర్ బస్టర్ బాంబు పడ్డ చోటే రెండోదీ పడాలని లేదు. ఈ కచ్చితత్వం లేకపోవడం వల్ల 60 మీటర్ల కన్నా లోతున ఉండే నిర్మాణాలను నాశనం చేయడం అంత సులువైన పని కాదు. అందుకే.. తొలుత ఈ కేంద్రంపై రెండు బాంబులు వేస్తే చాలని భావించిన అమెరికా.. 12 బాంబులు వేయాల్సి వచ్చింది. కానీ.. కచ్చితత్వం లేకపోవడం వల్ల ఈ 12 బాంబులతో కూడా పని పూర్తి కాలేదని.. ట్రంప్ చెప్పినట్టుగా ఫోర్డో అణు కేంద్రమేమీ 'తుడిచిపెట్టుకు'పోలేదని.. అమెరికాకు చెందిన విశ్వసనీయ వర్గాలే తెలిపినట్టు 'న్యూయార్క్ టైమ్స్' ఒక కథనంలో వెల్లడించింది.

## చైనాను ప్రోత్సహిస్తామంటున్న అమెరికా.. మెలిక ఏమిటంటే..?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ ఇవ్వడంతో పరిస్థితులు ఒక్కసారిగా మరింత ఉధృతంగా మారిపోయాయి. పశ్చిమాసియాలో యుద్ధం అమెరికా ఎంట్రీకి ముందు ఒకలెక్క అగ్రరాజ్యం ఎంట్రీ తర్వాత మరో లెక్క అన్నట్లుగా పరిస్థితి మారిందని అంటున్నారు. ఈ సమయంలో ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా హార్మూజ్ జలసంధిని మూసివేయనుంది! అవును... ఇజ్రాయెల్ తో జరుగుతున్న యుద్ధంలో ఇరాన్‌పై అమెరికా దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై క్షిపణులు, బాంబులతో విరుచుకుపడింది. దీనిపై ఇరాన్ సీరియస్ గా ఉంది. ఈ సందర్భంగా స్పందించిన ఐ.ఆర్.జీ.సీ. నేవీ కమాండర్ బ్రిగేడియర్ జనరల్ అలిరేజా టాంగ్సిరి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇందులో భాగంగా.. "హార్మూజ్ జలసంధి కొన్ని గంటల్లోనే మూసివేయబడుతుంది" హెచ్చరిక జారీ చేశారు. దీంతో ఒక్కసారిగా ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ ప్రకటన అనంతరం ఇరాన్ పార్లమెంట్ కూడా దీనికి ఆమోదం తెలిపినట్లు ఆ చట్టసభ సభ్యుడు ఇస్మాయిల్ కౌసరి వెల్లడించారు. తుది నిర్ణయం సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ తీసుకోవాల్సి ఉంది! అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ద్వారా నిత్యం 2 కోట్ల బారెల్ల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. మరోవైపు ఇరాన్ ఉత్పత్తి చేసే ఆయిల్ లో 80% చైనా కొనుగోలు చేస్తుంది.. అది ఈ మార్గం ద్వారానే టెహ్రాన్ నుంచి బీజింగ్‌కు వెళ్తుంది! ఎల్.ఎన్.జీ ని అత్యధికంగా దిగుమతి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేస్తే... ఆ ప్రభావం మిగిలిన దేశాలకంటే ఎక్కువగా చైనా పైనే పడుతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో... చైనాను ఈ విషయంలో ప్రోత్సహిస్తామంటుంది అమెరికా. తాజాగా ఈ విషయంపై స్పందించిన అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఆదివారం చైనాకు ఈ మేరకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా... చైనా ప్రభుత్వం ఆ విషయం గురించి ఇరాన్ కు ఫోన్ చేయాలని తాము ప్రోత్సహిస్తున్నామని.. ఎందుకంటే చైనా తమ చమురు కోసం హార్మూజ్ జలసంధిపై ఎక్కువగా ఆధారపడుతుందని తెలిపారు. ఇదే సమయంలో.. మిగతా దేశాలు ఈ విషయంపై స్పందించాలని.. మాకంటే వారికే ఎక్కువగా నష్టం కలుగుతుందని రూబియో అన్నారు. ఇదే సమయంలో.. ఇరాన్ అలా చేస్తే, అది మరొక భయంకరమైన తప్పు అవుతుందని చెప్పిన రూబియో... ఆ నిర్ణయం అమలు చేస్తే అది వారికి ఎకనామిక్ సూసైడ్ లాంటిదని తెలిపారు. పైగా ఈ నిర్ణయం వల్ల అమెరికా కంటే మిగిలిన ప్రపంచ దేశాలకు ఆర్థికంగా ఎక్కువ నష్టమని రూబియో చెప్పుకొచ్చారు.

## ఇరాన్ అణు కేంద్రాలపై.. అమెరికా బాంబుల వర్షం

**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అమెరికా రంగంలోకి దిగింది. అగ్రరాజ్యం బీ2 బాంబర్లతో విరుచుకుపడింది. ఇరాన్‌లోని ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాలపై బీయూ-57 బంకర్-బస్టర్ బాంబులు, తొమహాక్ క్షిపణులతో భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో మూడు అణుకేంద్రాలు నేలమట్టమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిలువరించినట్లు.. ఈ విషయంలో తమ లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. అమెరికా సహకారానికి ఇజ్రాయెల్ కృతజ్ఞతలు తెలపగా.. ఇరాన్ అగ్గిమీద గుగ్గిలమైంది. "అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది. ముగించడం మా వంతు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వదేవ్ ఏకంగా "ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకుంటే.. ఆ దేశానికి న్యూక్లియర్ వార్‌హెడ్లను అందజేయడానికి ఎన్నో దేశాలు సిద్ధంగా ఉన్నాయి" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రేరేపిత మిలిటెంట్ గ్రూపులు హౌతీ, హమాస్ కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికాను హెచ్చరించాయి. అమెరికా దాడులకు ప్రతిగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర క్షిపణి దాడులు జరిపింది. టెల్‌అవీవ్, హైఫా తదితర ప్రాంతాల్లో తీవ్ర నష్టం నమోదైంది. తమ అమ్ముల పొదిలోని 'కోరంషహర్-4 మిసైల్'ను తొలిసారి ప్రయోగిస్తామని ఐఆర్‌జీసీ ఆదివారం ఉదయం ప్రకటించగా.. సాయంత్రానికి ఆ క్షిపణులను నిల్వ ఉంచిన కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేయడం గమనార్హం..!ఇరాన్‌కు రెండు వారాల సమయం ఇస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రెండ్రోజుల్లోనే రంగంలోకి దిగారు. ఆదివారం తెల్లవారుజామున ప్రణాళికను అమలు చేసి, సగం ప్రపంచం నిద్ర లేచేలోపే "ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. ఈ మూడు అణుస్థావరాలపై తాము విజయవంతమైన దాడిని పూర్తిచేశామని వైట్‌హౌసలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రపంచంలో మరే మిలటరీ ఇలా చేయలేదంటూ అమెరికా సైన్యాన్ని కొనియాడారు.



## అతిగా తింటే అనర్థమే!

గుమ్మడి విత్తనాలు.. అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో లభించే ప్రోటీన్, ఫైబర్,మంచి కొవ్వులు, విటమిన్లు, మినరల్స్.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. పరిమితికి మించితే మాత్రం.. ఆరోగ్యంపై చెడు ప్రభావాలను చూపిస్తాయి.గుమ్మడి విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. తక్కువ మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఎక్కువైతే.. కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, మలబద్ధకం, డయేరియా లాంటివి ఇబ్బంది పెడతాయి.వీటిలో క్యాలరీలు ఎక్కువే! మోతాదుకు మించి తీసుకుంటే.. బరువు పెరుగుతారు.

కొందరిలో గుమ్మడి విత్తనాలు అలెర్జీని కలిగిస్తాయి. గొంతులో చికాకు, దగ్గుతోపాటు తలనొప్పికీ కారణం అవుతాయి. ఇంకొందరిలో చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిస్తే.. గుమ్మడి విత్తనాలను తినకపోవడమే మంచిది.లోబీపీ (హైపోటెన్షన్) ఉన్నవారు.. గుమ్మడి గింజలకు దూరం పాటించాలి. ఇందులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు.. రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. కాబట్టి, లోబీపీ వారికి మరింత ఇబ్బందిని కలిగిస్తాయి.ఇక పిల్లలకు చాలా తక్కువగా అందివ్వాలి. లేకుంటే.. కడుపునొప్పి, విరేచనాలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది. కాబట్టి, పిల్లలతోపాటు పెద్దలు కూడా.. గుమ్మడి గింజలు తీసుకునేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి.



# చేనేతలో చిగురించిన శక్తి -ఆర్తి రాణా

## వెన్నెలకి తలుపు వేసినా.. కిటికీగా వెలిగిన మహిళా ఆశ"



**"ఎవరూ చెప్పలేదు ఆమెను చదవమని
ఎవరూ అనలేదు బయటకు రా అని
కానీ... ఆమెను ఆపిన చీకటి కన్నా
ఆమెలో అంతర్లీనమైన ఆశ పెద్దది!**

పుట్టింది ఒక చిన్న ఊరులో. ఉన్నదంతా మట్టికాటెరా, నెత్తిన బిందె, చేతిలో మగ్గం. చదువుకొనే అవకాశం లేకపోయినా, జీవితం ఎలా నడుస్తుందో కళ్లారా చూసిన యువతి. చిన్న వయసులో పెళ్లి, వెంటనే కుటుంబ బాధ్యతలు. అదే ఆమెకు వరదలా వచ్చిన బాధ్యతల జలధి. కానీ ఆ బాధ్యతల్లో ఆమె మునగలేదు తేలింది. తేలినదేగాక, అనేకమందిని ఆమె వెంట తీసుకెళ్లింది.

ఆర్తి రాణా పేరుని ఆమె ఊరు మొదటిసారి వినింది, ఆ తరువాత జిల్లా, రాష్ట్రం, ఇప్పుడు దేశమంతా గర్వంగా పలుకుతుంది.

నెయ్యడం ఆమెకు ఓ కళగా మొదలయింది. కానీ కాలక్రమంలో అదే ఆమెకు ఓ మార్గం అయ్యింది. మగ్గం ముట్టడమే ఆమెకు ప్రపంచాన్ని దర్శించే బిందువయింది. అది ఆమెకు చేతివృత్తుల ప్రాథమిక శిక్షణ ఇచ్చింది. కానీ జీవిత శిక్షణ ఆపలేని పట్టుదలే ఇచ్చింది.

ఆమెకు తొలిసారి గ్రామం దాటి వెళ్లే అవకాశం లభించింది 2008లో. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ప్రతినిధులు ఆమె పనితీరును చూసి ప్రోత్సహించారు. శిక్షణకు పంపించారు. ఆ శిక్షణ ఆమెకు చేతివృత్తిపై మరింత అవగాహన, నైపుణ్యాన్ని అందించడంతోపాటు ం తనకు తానే చెక్కుకునే బాటను చూపించింది. ఆమె చూసిన తొలి నగరం, ఎక్కిన మొదటి బస్సు, మసిపట్టిన చేతులు ఇవన్నీ ఆమెకు చీకటి తలుపులు తెరిచే అనుభవాలే అయ్యాయి. శిక్షణ అనంతరం ఆమె ఊరికి తిరిగి వచ్చింది. కానీ చేతిలో ఉన్నదల్లా విద్యాసర్టిఫికెట్ కాదు విశ్వాసం. అదే ఆమెకు మార్గం చూపించింది.

గ్రామాల్లో ఆడవాళ్లు బయటకు రావడం ఓ చిన్నవిషయం కాదు. వారు స్వయం సహాయక బృందాలలో చేరాలంటే, కుటుంబ అనుమతి అంటే ఓ యుద్ధమే. కానీ ఆర్తి అడుగులు అక్కడ ఆగలేదు. మొదట రెండు బృందాలు, తరువాత నాలుగు... మెల్లగా ఆమె ఊరు గమనించుకుంది. ఆర్థికంగా మహిళలు స్వతంత్రంగా నిలబడడం మొదలైంది. కుటుంబాలు చూసిన నిధి కరవులో ఆమె చూపిన ఆదాయ మార్గం చీకటిలో వెలుగు కాంతిలా మారింది.

ఇప్పటికి ఆమె నేతృత్వంలో నడిచిన బృందాలు 44 గ్రామాల్లో వ్యాపించాయి. పదివేల మందికిపైగా మహిళలు పది వేల రూపాయల ఆదాయంతో స్వయం ఉపాధికి నిలబడ్డారు. వారు తయారుచేసే ఉత్పత్తులన్నీ చేనేత వస్త్రాల నుంచి డోర్‌మ్యాట్లు, మొబైల్ కవర్లు, బాస్కెట్లు, శాండల్స్ వరకూ స్థానిక ముడిసరుకులతో రూపుదిద్దుకుంటున్నాయి. ఇవే ఇప్పుడు గ్రామ ఆర్థికతకు చక్రాలవంటివి.

పురస్కారాలు ఆమెను వెంబడించాయి. రాణీ ఝాన్సీ బ్రేవరీ అవార్డు, నారీ శక్తి పురస్కారం, గ్రామస్వరాజ్ అవార్డు... ఇవన్నీ ఆమె కృషికి వొంపుగా నిలిచిన గుర్తింపులే. కానీ ఆమె మాటల్లో అసలు గౌరవం వేరే ఉంది. "నాకు ఇవేవీ కావాలనుకోలేదు... మా ఊరిలోని ఆడపిల్ల ఒక్కరైనా చదవాలనుకుంటే, తలెత్తి భయపడకుండా చదువుకోవడం మొదలవ్వాలి. అదే నిజమైన పురస్కారం."ఆమె చూపిన మార్గం ఒక్క ఆర్థిక స్వావలంబన కోసం మాత్రమే కాదు. అది ఒక సమాజాన్ని, ఒక సాంప్రదాయాన్ని, ఒక తరం ఆలోచన విధానాన్ని మార్చే ప్రయత్నం. ఆమె చేతుల్లో మగ్గం తిరుగుతున్నది కాదు.. ఆ మగ్గంలోనే కొత్త జీవన ధ్వని వినిపిస్తోంది. ప్రతి తంతువూ ఆత్మవిశ్వాసంతో నెయ్యబడి, స్వేచ్ఛతో బట్టలుగా మారుతోంది.

ఆమె బట్టలు నేస్తోంది. కానీ, నిజంగా ఆమె భవిష్యత్తు నేస్తోంది.

పురస్కారాల హారాలు... మరింత బాధ్యత

ఆర్తి 2016లో రాణీ ఝాన్సీ బ్రేవరీ అవార్డు, 2022లో నారీ శక్తి పురస్కారం పొందారు. ఇప్పటికి దేశవ్యాప్తంగా ఎన్నో వేదికలపై ఆమె ప్రసంగించారు. ఆమె మాటల్లోనే

"పురుషాధిక్యానికి ఎదురు నిలవాలంటే, మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారాలి."

మహిళలిదే మార్పు శక్తి – గ్రామాల నావలై ముందుకు నడవాలి

ఆర్తి కథ ప్రతి గ్రామీణ యువతికి ఒక రూట్‌మ్యాప్. ఆమె రోల్‌మోడల్ కాదు వాకింగ్ మిరాకిల్. చదువు లేకపోయినా, ప్రోత్సాహం లేకపోయినా... ఒక దృఢ సంకల్పం ఉంటే మార్పు సాధ్యమే. ఒక మగ్గంతో ప్రారంభమైన ప్రయాణం వేల కుటుంబాలకు ఉపాధి మార్గంగా మారింది. ఆమె ఉదాహరణగా నిలుస్తూ చెబుతోంది

"స్వావలంబన అనేది లగ్జరీ కాదు... హక్కు!"

**–షహనాజ్**

# నూనె పెట్టే విధంబెట్టిదనిన!

ఒకప్పుడు చర్మానికి బంగారు వెలుగు, జుట్టుకు తళతళా మెరుపు రావడానికి నూనె పెట్టడం రోజూ చేసే అలవాటు. కానీ నేటి వేగవంతమైన జీవనశైలిలో నూనె పెట్టడం అనేది మరచిపోయిన పద్ధతులలో ఒకటిగా మారింది. ఫలితంగా వెంట్రుకలు పొడిబారడం, రాలిపోవడం, పొడిగట్టిపోవడం వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయి.

జుట్టు ఆరోగ్యం కోసం చేసే మొదటి పని.. నూనె పెట్టుకోవడం. దీనివల్ల వెంట్రుకలకు కావాల్సిన పోషణ అందుతుంది. జుట్టు తళతళా మెరిసిపోతుంది. ఇక పొడిబారిన జుట్టుకైతే.. నూనె దివ్యౌషధమే! అయితే.. కొందరు నూనె పెట్టుకోవడంలో కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. దాంతో జుట్టు ఆరోగ్యం మెరుగుపడక పోగా.. చుండ్రు, దురదతోపాటు ఇతర ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. ఈ క్రమంలో జుట్టుకు నూనె ఎలా పెట్టుకోవాలో నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.

నూనె పెట్టుకోవడం అంటే.. తలంతా పూసేయడం కాదు. కుదుళ్లకు పట్టేలా మసాజ్ కూడా చేయాలి. అప్పుడే నూనె పెట్టే ప్రక్రియ పూర్తయినట్టు లెక్క. మసాజ్ చేయడం వల్ల జుట్టుకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. వెంట్రుకలు ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. అదికూడా.. 5 నుంచి 10 నిమిషాల సున్నితంగా మసాజ్ చేస్తే సరిపోతుంది.కొబ్బరినూనె పెట్టుకోవడానికి ముందు.. దాన్ని గోరువెచ్చగా వేడిచేయాలి. అప్పుడే.. నూనె మాడులోకి ఇంకుతుంది. పోషకాలన్నీ కుదుళ్ల వరకూ వెళ్తాయి.ఇక నూనె పెట్టగానే తల దువ్వుకోవడం మంచిదికాదు. నూనె పెట్టడం వల్ల వెంట్రుకల మొదళ్లు బలహీనపడతాయి.



అలాంటి సమయంలో దువ్వడం, చిక్కులు తీయడం చేస్తే.. జుట్టు రాలిపోతుంది. దువ్వెనకు బదులుగా.. చేతి వేళ్లతోనే మెల్లగా చిక్కులు తీసుకోవడం మంచిది. జడను కూడా మరీ బిగుతుగా కాకుండా.. వదులుగా వేసుకోవాలి.నూనె పెట్టుకున్న వెంటనే షాంపూతో తలస్నానం చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. అలాగని.. రాత్రంతా అలాగే వదిలేయడమూ మంచిదికాదు. కనీసం గంట నుంచి రెండున్నర గంటల వరకు ఉంచుకోవడం బెటర్. అప్పుడే పోషకాలన్నీ కురులకు అందుతాయి. లేకుంటే.. నెత్తిలో దుమ్ము, సూక్ష్మజీవులు చేరే అవకాశం ఉంటుంది. చుండ్రు రావడానికి, వెంట్రుకలు రాలడానికి దారితీస్తుంది.చుండ్రు సమస్య ఉంటే.. నూనెకు దూరంగా ఉండటమే మంచిది. అలాంటి సమస్య ఉంటే.. మాడుకూ, జుట్టుకు తేమను అందించే హెయిర్ మాస్కులు వేసుకోవాలి.వారంలో రెండు సార్లు గోరువెచ్చని నూనె మర్దన చేయండి.నూనె మర్దన తర్వాత తలస్నానం చేసే ముందు తలపై తడి గుడ్డు లేదా బియ్యప్పిండి ఉపయోగించవచ్చు.హిమాలయ ప్రాంతాల్లో శీతాకాలంలో నూనె వేయడం మరింత లాభదాయకం.నూనె వేసే సమయంలో రెండు వేళ్లతో శిరస్సును మెల్లగా మసాజ్ చేయండి. ఇది నిద్రకూ మంచిది,

# చర్మసౌందర్యం కోసం 'నయా'సినమైడ్!



చర్మ సౌందర్యం, ఆరోగ్యం కోసం సి విటమిన్ తీసుకోవాలని వింటూ ఉంటాం. కానీ అంతకుమించి ఉపయోగకరమైన మరో విటమిన్ గురించిన సమాచారం ఇప్పుడు సౌందర్య ప్రపంచంలో వెలుగులోకి వచ్చింది. అదే 'నియాసినమైడ్'. దీని అసలు రూపం విటమిన్ బి3! చర్మానికి ఇది చేసే మేలు ఏమిటంటే...

చర్మం అడుగున కొల్లాజెన్ కణజాలం ఉత్పత్తిని వృద్ధి చేయడం ద్వారా చర్మం తనంతట తాను మరమ్మతు చేసుకునే స్వభావాన్ని పెంచే గుణం 'నియాసినమైడ్ (విటమిన్ బి3)'కు ఉంది. కాబట్టి చర్మ సౌందర్య చికిత్సలో ఈ విటమిన్‌ను జోడించడం ఎంతో అవసరం. అయితే అంతకన్నా ముందుగా నయాసినమైడ్ గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం.

**నియాసినమైడ్ అంటే?**

నీటిలో కరిగిపోయే తత్వం ఉన్న నియాసినమైడ్ చర్మ రంధ్రాలు కుంచించుకుపోయేలా చేసి, ముడతలు, సన్నని గీతలను తొలగిస్తుంది. అలాగే చర్మం నిర్జీవంగా మారకుండా నియంత్రిస్తుంది. పిగ్మెంటేషన్‌ను తొలగిస్తుంది. మన శరీరంలో జీవక్రియలు పెరగడానికి ఈ విటమిన్ ఎంతో అవసరం కూడా! అయితే నియాసినమైడ్‌ను మన శరీరం తనంతట తాను సరిపడా తయారు చేసుకోలేదు కాబట్టి బయట నుంచి ఈ విటమిన్ అందేలా చూసుకోవాలి.

**ఎందుకు అవసరం?**

విటమిన్ బి3తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎనిమిది వారాలు క్రమం తప్పకుండా ఈ విటమిన్ తీసుకుంటే చర్మం బిగుతుగా మారుతుంది. ముడతలు మాయమవుతాయి. మొటిమలకు కారణమయ్యే చర్మపు జిడ్డును నియంత్రించే గుణం కూడా దీని సొంతం. అదే విధంగా విటమిన్ బి3ని సోయా, గ్లిజరిన్, కోజిక్ యాసిడ్‌లతో కలిపి తీసుకుంటే రెట్టింపు ఫలితాలు పొందే వీలుంది. కాబట్టి నియాసినమైడ్‌ను క్రీమ్‌లు, సీరమ్, సన్‌స్క్రీన్ రూపంలో వాడవచ్చు.

ఎవరికి అవసరం?..విటమిన్ బి3తో తయారైన సౌందర్య సాధనాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించవచ్చు. అయితే సున్నితమైన చర్మం కలిగిన వారు కొంత అప్రమత్తంగా ఉండాలి. పొడిచర్మం కలిగిన వారు నియాసినమైడ్ రాసు కుంటే చర్మం తేమగా మారి, మాయిశ్చరైజర్లు, సీరమ్‌లు తేలికగా చర్మంలోకి ఇంకుతాయి. సౌందర్య ప్రపంచంలోకి సరికొత్తగా వచ్చిన ఈ పదం ప్రస్తుతం ఒక ట్రెండ్‌గా మారింది.

# వానల్లో మరింత జాగ్రత్తగా!



వానాకాలంలో ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటాం. అలానే ఈ సీజన్‌లో పెంపుడు జంతువుల ఆరోగ్యం, సంరక్షణ మీద కూడా దృష్టి పెట్టాలి. రెయినీ డేలోనూ పెట్స్

**హుషారుగా ఉండేందుకు ఏం చేయాలంటే...**

పొడిగా ఉండేలా: పెంపుడు కుక్కలు, పిల్లులు వానలో తడవకుండా చూసుకోవాలి. వాటి పాదాలు తడిగా లేకుండా పొడి వస్త్రం లేదా బ్లాటింగ్ పేపర్‌తో తుడవాలి. తర్వాత యాంటీ ఫంగల్ పౌడర్‌ను రోజుకు ఒకసారి వాటి పాదాల కింద చల్లాలి.

హెయిర్‌కట్: ఈ సీజన్‌లో పెట్స్ జుత్తు ఎక్కువగా ఉంటే వానల్లో తడిస్తే దురద పుడుతుంది. తొందరగా ఆరదు కూడా! కాబట్టి వాటి జుత్తు చిన్నగా కత్తిరించాలి. ముఖ్యంగా పాదాల మధ్య వెంట్రుకలను కత్తిరించాలి. అలానే కాలి గోళ్లను కూడా చిన్నగా కట్ చేయాలి.

క్రిమి, కీటకాలకు దూరంగా: వర్షాకాలంలో రకరకాల క్రిమి కీటకాలు పెట్స్‌ను ఇబ్బందికి గురిచేస్తాయి. అందుచేత పెట్స్ ఒంటి మీద, చెవులు, పాదాల దగ్గర ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయేమో గమనించాలి. క్రిములు ఉంటే వెంటనే తొలగించాలి. అలానే వాటి జుత్తును స్పెషల్ షాంపూతో శుభ్రం చేయాలి. వెటర్నరీ డాక్టర్‌ను సంప్రదించి యాంటీ-టిక్ ఆయింట్ మెంట్ తీసుకోవాలి. వాక్‌కు తీసుకెళ్లడం: వర్షాల వల్ల మీ పెంపుడు కుక్కను సాయంత్రం నడకకు తీసుకెళ్లడం మానేసి ఉంటారు. ఎండ ఉన్నప్పుడు కొద్దిసేపు మీ పెట్‌ను ఆరుబయటకు తీసుకెళ్లండి. అకస్మాత్తుగా వర్షం వస్తే తడవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా వాటికి డాగీ రెయిన్‌కోట్ వేయండి.

# కథలు రాస్తూ.. ఊహలు నిజం చేస్తూ..



క్రొవిడ్ ప్రబలిన రోజులవి. కామారెడ్డి దగ్గర్లోని ఓ పల్లె. అక్కడ ఓ పాతికేండ్ల యువతి భర్తను కరోనా కబళించింది. ఇద్దరు పిల్లల ఆ తల్లికి ఏం చేయాలో పాలుపోలేదు. భర్త బ్యాంకు ఖాతాలో ఎంత డబ్బుందో కూడా ఆమెకు తెలియదు. ఎలా తెలుసుకోవాలో అర్థం కాలేదు. ఆమె దీనస్థితిని ఎవరో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ పోస్టును చూసింది శ్రీఊహ. క్షణం ఆలస్యం చేయకుండా ఆయువతి దగ్గరికి వెళ్లింది. తనకు చేతనైన సాయం చేసి వచ్చింది. అయినా.. ఆమె మనసు కుదుటపడలేదు. స్మార్ట్‌ఫోన్ల రూపంలో అరచేతిలోకి వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేని స్థితిలో ఎందరో ఉన్నారు. వారికోసం కార్పొరేట్ కొలువును కాదనుకొని.. వీహబ్‌తో సరికొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టింది ఊహ.

'ఎవరీ ట్యాంక్‌బండ్ శివ?..' అని ఆరాతీసింది ఊహ. హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడేవారిని కాపాడటమే లక్ష్యంగా బతుకుతున్నవాడు. కాలుష్య కాసారంలోకి దిగడమే ఆశ్చర్యమైతే, ఎందరి ప్రాణాలో కాపాడటం అద్భుతం అనుకుంది. అతణ్ని కలిసింది. తన గాథంతా తెలుసుకుంది. 'శివ అంటే ఈడే' అనే కథను రాసింది. అదికాస్తా వైరల్ కావడంతో అప్పటి ఐటీ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్ ట్యాంక్‌బండ్ శివకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ప్రకటించారు.

ఇంతకీ ఎవరీ ఊహ. కొందరి వ్యథలు తీర్చాలనీ, మరికొందరి గాథలు ప్రపంచానికి చాటిచెప్పాలని భావిస్తున్న శ్రీఊహ చిక్కటి రచన చేసే చక్కటి సాహితీమూర్తి. సామాజిక కోణంలో సాగే ఆమె సాహితీ ప్రస్థానంలో రెండు పుస్తకాలు వెలుగు చూశాయి. ఆమెకు ప్రతిష్ఠాత్మక అవార్డులు తెచ్చిపెట్టాయి. సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ద్వారా ఎందరో మహిళల ఊహలకు రెక్కలు తొడుగుతున్న శ్రీఊహ కథ ఇది..శ్రీఊహ సజ్జ.. పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌లోనే! కోల్‌కతా ఐఐఎంలో ఎంబీఏ చేసింది. తర్వాత నల్సార్ లా యూనివర్సిటీలో పీజీ డిప్లొమా చదివింది. చదువు పూర్తవడంతోనే సాఫ్ట్‌వేర్ కొలువు కొట్టింది. ఏడాదికి రూ.30 లక్షల ప్యాకేజీ. తండ్రి జర్నలిస్ట్. తల్లి బ్యాంకర్. అన్నీ ఉన్నా.. ఏదో వెలితి. కామారెడ్డి యువతి కన్నీటి గాథ ఊహను కలిచివేసింది. కార్పొరేట్ ఉద్యోగానికి టాటా చెప్పింది. సామాజిక జీవనానికి శ్రీకారం చుట్టింది. నలుగురికీ మేలు చేయాలనే లక్ష్యంతో వీహబ్‌లో ఇన్నొవేషన్ ఎకో సిస్టమ్ సోషల్ సెక్టార్‌లో డైరెక్టర్‌గా పనిచేస్తున్నది.

'మహిళా సామాజిక వ్యవస్థాపకత' (సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్) ద్వారా అనేకమంది గ్రామీణ మహిళలను ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నది. ఆంత్రప్రెన్యూర్‌గా ఎదిగే క్రమంలో అతివలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరిస్తున్నది. సమాజంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి వ్యాపారాత్మక నమూనాలను వివరించి.. గ్రామీణ మహిళలను వ్యాపార రంగం వైపు అడుగులు వేయిస్తున్నది. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, విద్య, ఆరోగ్యం లాంటి అంశాల్లో మార్పు కోసం తనవంతుగా కృషి చేస్తున్నది.

వీహబ్‌లో చేరాక మహిళా ఆంత్రప్రెన్యూర్లను గుర్తించడం, వారిని ప్రోత్సహించడం పనిగా పెట్టుకుంది ఊహ. వారి ప్రయాణంలో ఉన్న ప్రతిబంధకాలను అధిగమించేందుకు చేయూతను ఇస్తున్నది. 'మహిళా పారిశ్రామికవేత్తల కోసం వ్యాపార ఆలోచనల అభివృద్ధి, వ్యాపార ప్రణాళికలు రూపొందించడం, ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగ సంస్థలు, పెట్టుబడిదారులు వంటి వ్యాపార భాగస్వాములతో సుస్థిర సంబంధాలు ఏర్పరచడం, కొత్త కార్యక్రమాలు రూపొందించడం, ప్రభుత్వ పథకాలు సంబంధిత ఆంత్రపెన్యూర్స్‌కు ఉపయోగపడే లా చూడటం, ఇన్నొవేషన్ ప్రోత్సా హకాలు, నిధుల సమీకరణ వంటి కార్యక్ర మాలను పర్యవేక్షించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, మారెట్ రీసెర్చ్, గవర్నమెంట్ రిలేషన్స్ తదితర టాస్కులు చేస్తుంటాను.

సృజనాత్మకత, పట్టుదల ఉన్న మహిళలను ప్రోత్సహిస్తే అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయి. వారి ప్రతిభకు తగ్గ వేదికను అందించడానికి అహరహం పని చేస్తున్నాను'



అని చెబుతున్నది ఊహ. ఈ ప్రయాణంలో కేవలం వీహబ్ టవర్‌కే పరిమితం కాలేదామె! కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి.. వేలాది మందికి వ్యాపార పాఠాలు నేర్పింది. ఎంతోమంది పట్టణ, గ్రామీణ మహిళలను వీహబ్‌కు రప్పించగలిగింది. ప్రభుత్వం నుంచి ఆర్థికంగా తోడ్పాటు అందేలా కృషి చేస్తున్నది.

**సాహితీ సాగు..**

ఊహకు సాహిత్యమంటే ప్రాణం. తీరిక సమయాల్లో మనసు కదిలించే కథలు రాయడం తనకు వారసత్వంగా అబ్బిన వ్యసనం అంటుందామె. ఈ సాహితీ సాగులో వెలువడిన సంకలనాలే 'ఇసుక అద్దం', 'బల్కావ్'. 'ఇసుక అద్దం'లో స్త్రీల సహజమైన శరీరధర్మాల చుట్టూ సమాజం అల్లిన మార్మిక భావజాలం, నిర్దేశించిన సౌందర్య ప్రమాణాలు, కెరీర్ కోసం పోటీ, కుటుంబ సంబంధాల్లో దూరాలు, నైతిక ప్రమాణాల్లో హిపోక్రసీ, పిల్లల పెంపకంలో సమస్యలు తదితర అంశాలను అధారంగా చేసుకొని అందమైన కథలు రాసిందామె! ఊహ తన కథల్లో పాత్రలను బాధితులుగా చిత్రీకరించదు. బలమైన వ్యక్తిత్వం ఉన్నవారిగా చూపుతుంది. ఇక రెండో పుస్తకం 'బల్కావ్'! అంటే బాల్కనీ అని అర్థం. తన సోలో బ్యాక్‌ప్యాక్ విహారాల్లోంచి ఇందులోని కథలు పుట్టాయి.



వీటిలో కొన్ని ప్రత్యక్షంగా చూసి రాసినవైతే, మరికొన్ని ఊహించి రాసినవి. ఆమె కథా వస్తువులు ఇప్పటి కాలజాలం నుంచి కొన్ని పుడితే వందలేండ్ల కిందటి గాథలు మరికొన్ని.

**వృత్తి.. ప్రవృత్తి.. సంతృప్తి..**

'ఇసుక అద్దం' పుస్తకానికి యండమూరి వీరేంద్రనాథ్ ఉగాది పురసారం, పురాణం శ్రీనివాస శాస్త్రి కథా పురసారం లభించాయి. అందులోని 'చుక పొడిచింది'కి వాయిస్ అఫ్ తెలంగాణ అవార్డు, హాసిని రామచంద్ర ఫౌండేషన్ కథా పురసారం, ఖమ్మం ఈస్థటిక్స్ పురసారం దక్కాయి. అలాగే ఈ పుస్తకం ద్వారా ఊహ కొన్ని సామాజిక సమస్యల గురించి ప్రస్తావించింది. దీనికిగానూ, గతేడాది విడుదలైన '50 ఇన్‌స్పైరింగ్ విమెన్ ఆఫ్ తెలంగాణ' ఫీచర్‌లో ఊహకు చోటు లభించింది. ఇసుక అద్దంలోని 'వాష్' అనే కథను ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీ పెద్దల సమక్షంలో ప్రెజెంట్ చేసే అవకాశం కూడా దక్కింది. 'ఇసుక అద్దం'లో ప్రస్తావించిన పలు అంశాలు కేస్ స్టడీస్‌లా తీసుకుంటామని ఢిల్లీ యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్ పేర్కొనడం ఊహ రచనా వైచిత్రిని తెలియజేస్తుంది. 'కొందరు చేస్తున్న వృత్తిలో సంతృప్తిని వెతుక్కుంటారు. మరికొందరు తమ ప్రవృత్తికి తగ్గ పనులు చేస్తూ ఆనందాన్ని పొందుతారు.



# భారీ నష్టాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు.. కుప్పకూలిన ఈ స్టాక్స్



**ముంబై-నవభూమి:**జూన్ 23, 2025 సోమవారం ఉదయం నుంచి భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అమెరికా ఇరాన్‌పై చేసిన వైమానిక దాడుల ప్రభావం గ్లోబల్ మార్కెట్లను కంపింపజేసింది. దీంతో శుక్రవారం నుంచి మొదలైన నష్టాల పరంపర సోమవారం మరింత ముదిరింది. ఉదయం 9:48 గంటల సమయంలో బీఎస్ఈ సెన్సెక్స్ 81,617 వద్ద ట్రేడ్ అవుతూ 906 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 50 ఇండెక్స్ 24,887 వద్ద ఉండగా ఇది 265 పాయింట్లు పడిపోయింది. బ్యాంక్ నిఫ్టీ 414 పాయింట్లు దిగజారగా, మిడ్‌క్యాప్ 100 సూచీ 351 పాయింట్లు నష్టపోయింది. చిన్న కంపెనీలు కూడా ఈ పతనానికి లోనయ్యాయి. కొద్దిగానే గడిచిన సమయంలోనే ఇన్వెస్టర్లు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను కోల్పోయారు. టాప్ నష్టాల్లో ఇన్ఫోసిస్, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, హీరో మోటోకార్ప్, ఎం అండ్ ఎం స్టాక్స్ ఉన్నాయి. మిగతా కొన్ని కంపెనీలు మాత్రమే లాభాల్లో కొనసాగుతున్నాయి. వాటిలో భారత్ ఎలక్ట్రానిక్స్, నెస్లే ఉన్నాయి. అంతర్జాతీయంగా కూడా పరిస్థితి అదే ఉంది. ఆస్ట్రేలియా మార్కెట్ 200 ఒక శాతం పడిపోయింది. హాంకాంగ్ మార్కెట్ 0.7 శాతం నష్టాన్ని చవిచూసింది. జపాన్ నిక్కీ సూచీ 0.5 శాతం తగ్గింది. ఈ గ్లోబల్ ట్రెండ్ దృష్ట్యా మార్కెట్లలో అస్థిరత స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు ఆయిల్ ధరలు కూడా పెరుగుతున్నాయి.

## ఈ ఏడాది లక్ష మంది టెకీలపై వేటు!.. ఇప్పటికే 62 వేల మందికిపైగా ఇంటికి!



**న్యూఢిల్లీ-నవభూమి:** టెక్ రంగంలో ఉద్యోగాల ఊచకోత ఈ ఏడాది కొనసాగుతున్నది. ఇంటెల్, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి దిగ్గజ సంస్థలను మొదలుకొని స్టార్టప్‌ల వరకూ భారీగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 62 వేల మందికిపైగా ఇంటికి పంపాయి. ఇప్పటికే ప్రకటించిన లేఆఫ్‌లను పరిశీలిస్తే ఈ ఏడాది తొలగించబోయే ఉద్యోగుల సంఖ్య లక్ష దాటింది. ప్రధాన టెక్ కంపెనీలన్నీ తమ వ్యాపార సరళి, నిర్వహణలో అనూహ్య మార్పులను చేపడుతుండటంతో, సెమికండక్టర్ తయారీ రంగం నుంచి సోషల్‌మీడియా రంగం వరకు ఉద్యోగాల తొలగింపు మొదలైంది. దీంతో ఉద్యోగాలు కోల్పోయిన వేలాది మంది పోటీ ప్రపంచంలో కొత్త అవకాశాల కోసం వెదుక్కునే పరిస్థితి ఏర్పడింది. హార్డ్‌వేర్ ఉత్పత్తులను తయారుచేసే ఇంటెల్, ఫిన్‌టెక్ కంపెనీ బ్లాక్, బ్లూ ఆరిజన్ వంటి స్పేస్ కంపెనీలు కూడా తమ సిబ్బందిని తగ్గించుకునే ప్రణాళికను ప్రకటించాయి. ఈ ఏడాది ఆయా టెక్ కంపెనీలు తొలగిస్తున్న ఉద్యోగుల సంఖ్య ఈ విధంగా ఉంది.

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..ఎంతకు చేరాయంటే

**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో ఇటీవల లక్ష రూపాయలకు చేరుకున్న 10 గ్రాముల పసిడి ధరలు ఇంకా అలాగే కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో వీటి ధరలు భారీగా పుంజుకున్నాయి. కానీ నేడు (జూన్ 23, 2025న) గత ధరలతో పోలిస్తే స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ఇటీవల భారీగా పెరిగిన తర్వాత గోల్డ్ రేట్లు కొంత వరకు తగ్గడం ఒత్తిడిలో ఉన్న వినియోగదారులకు కొంత ఊరట కలిగించే విషయమని చెప్పవచ్చు. డాలర్?తో పోల్చుకుంటే రూపాయి విలువ పెరగడం, మార్కెట్‌లో స్థిరత్వం వంటి పలు అంశాల కారణంగా దేశీయ మార్కెట్లో పసిడి ధరలు తగ్గే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో జూన్ 23, 2025న గుడ్?రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ఉదయం 6.30 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.100,740గా ఉంది. ఈ రేటు నిన్నటితో పోల్చుకుంటే రూ. 10 తగ్గింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 92,340కి చేరింది. ఇదే సమయంలో ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.100,890కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 92,490గా ఉంది.

వెండి రేట్లు ఇలా..మరోవైపు వెండి ధరలు కూడా తగ్గిపోయాయి. ఢిల్లీలో కేజీ వెండి ధర రూ. 100 తగ్గి రూ.1,09,900 స్థాయికి చేరుకుంది. ఇక చెన్నై, హైదరాబాద్?లో రూ. 1,19,900గా ఉంది. మరోవైపు పూణేలో రూ.109,900లో ఉండగా, బెంగళూరు, వడోదర, కేరళ, ఢిల్లీలో కూడా రూ.109,900 స్థాయిలో ఉంది. స్టాక్ మార్కెట్లు ప్రారంభమైన తర్వాత బంగారం, వెండి రేట్లలో మార్పులు జరిగే అవకాశం ఉంది. కాబట్టి వీటిని కొనుగోలు చేసే ముందు వీటి ధరలను తప్పక తెలుసుకోవాలి.

## అప్రమత్తంగా ఉండటం బెటర్



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ వారం ఇన్వెస్టర్లు మరింత అప్రమత్తతో వ్యవహరించటం మంచిది. ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో అమెరికా చేరిపోవటంతో ఇరాన్ మద్దతు దేశాలు జోక్యం చేసుకునే పరిస్థితులు నెలకొనాన్నయి. ఇది ప్రపంచ మార్కెట్లలో అస్థిరతకు దారి తీసే అవకాశం ఉంది. దీంతో సూచీలు తీవ్ర ఆటుపోట్లకు గురయ్యే అవకాశం ఉంది. ట్రంప్ ప్రకటించిన 90 రోజుల టారిఫ్ ఉపశమనం గడువు సమీపిస్తుండటంతో ఫార్మా, మెటల్, ఎనర్జీ షేర్లపై ఒత్తిడి కనిపిస్తోంది.

**స్టాక్ రికమండేషన్స్**

భారత్ ఎలక్ట్రానిక్స్: ఈ షేరు జీవితకాల గరిష్ఠం వద్ద ట్రేడవుతోంది. కొన్ని రోజులుగా మూమెంటమ్ బాగుంది. వాల్యూమ్ గణనీయంగా పెరుగుతోంది. కొత్త ఆర్డర్లు వస్తుండటంతో ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. గత శుక్రవారం 2.4 శాతం లాభంతో రూ.408 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.400 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.445/480 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.365 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

ఇండస్ టవర్: ఈ షేరుకు చాలా అనుకూలతలు కనిపిస్తున్నాయి. వీక్లీ, మంత్లీ, క్వార్టర్లీ, ఇయర్లీ కాల వ్యవధుల్లో నిఫ్టీ రిటర్న్‌ను క్రమంగా అధిగమిస్తోంది. ప్రస్తుతం ఈ షేరు చక్కని రిస్క్ రివార్డు రేషియోతో అందుబాటులో ఉంది. గత శుక్రవారం 3.76 శాతం లాభంతో రూ.400 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.380/390 శ్రేణిలో ప్రవేశించి రూ.470 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.360 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

సీడీఎస్ఎల్: తాజా బ్రేకౌట్ తర్వాత ఈ షేరు పుల్‌బ్యాక్ అయ్యింది. ప్రస్తుతం కన్సాలిడేషన్ కొనసాగుతోంది. నిఫ్టీతో పోలిస్తే పటిష్ఠతను కనబరుస్తోంది. గత శుక్రవారం రూ.1,685 వద్ద క్లోజైన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,650 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,900 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,630 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

రిలయన్స్ ఇండస్ట్రీస్: ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయంగా కనిపిస్తోంది. రూ.1,450 స్థాయిలో కన్సాలిడేట్ అవుతోంది. ఒడుదొడుకులకు లోనవ్వటం లేదు. పైగా గత నెల గరిష్ఠాన్ని బ్రేక్ చేయటమే కాకుండా నిఫ్టీతో పోలిస్తే మెరుగ్గా ట్రేడవుతోంది. గత శుక్రవారం రూ.1,466 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,430/1,450 స్థాయిలో ప్రవేశించి రూ.1,560 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,400 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

పవర్‌గ్రిడ్: కొన్ని నెలలుగా డౌన్‌ట్రెండ్‌లో కొనసాగిన ఈ షేరు మార్చినుంచి టర్న్ అరౌండ్ అయ్యింది. 30 శాతం వరకు పెరిగాక మళ్లీ హెడ్‌లైన్ సప్లయ్ రావటంతో తగ్గాయి. గత శుక్రవారం గణనీయమైన వాల్యూమ్‌తో 2.2% లాభంతో రూ.293 వద్ద క్లోజైంది. ఇన్వెస్టర్లు ఈ కౌంటర్‌లో రూ.280 పై స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.355 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.270 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# ఆల్ టైమ్ కనిష్టానికి ఓలా షేర్లు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఓలా ఎలక్ట్రిక్ షేర్లు వరుస సెషన్లలో పతనం అవుతూనే ఉన్నాయి. సోమవారం సెషన్‌లో కూడా ఇంట్రాడేలో ఏకంగా 5 శాతానికిపైగా పడిపోయిన ఈ స్టాక్ తాజాగా 52 వారాల కనిష్ట స్థాయికి చేరింది. బ్లాక్‌డీల్, వినియోగదారుల ఫిర్యాదులు, తీవ్ర పోటీ, ఆర్థిక నష్టాల కారణంగా ఇలా జరుగుతోంది. సోమవారం రోజు.. 0.8% వాటాకు సమానమైన 44 లక్షల షేర్లు చేతులు మారాయి. ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు సోమవారం కనిష్ట స్థాయికి పడిపోయాయి. బ్లాక్‌డీల్ కారణంగా షేర్లు పెద్ద మొత్తంలో చేతులు మారడం, వినియోగదారుల ఫిర్యాదులు, ప్రభుత్వ దర్యాప్తులు, పోటీ పెరగడం, ఆర్థిక నష్టాలు వంటి కారణాల వల్ల షేరు విలువ పడిపోయింది. 2024 ఆగస్టు 9న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయిన ఓలా ఎలక్ట్రిక్ షేరు విలువ ప్రారంభంలో రూ. 91.20 వద్ద ఉండగా, ప్రస్తుతం రూ. 43.20కి పడిపోయింది. ముఖ్యంగా బ్లాక్‌డీల్ కారణంగానే కంపెనీ షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. దీంతో షేరు విలువపై ఒత్తిడి పెరిగింది. కంపెనీలో దాదాపు 0.8 శాతం వాటాకు సమానమైన 44 లక్షల షేర్లను ఒక్కోటి రూ. 44.1 వద్ద విక్రయించారు. ఈ బ్లాక్ డీల్ కారణంగానే సోమవారం ఉదయం %దీూజు%లో కంపెనీ షేరు విలువ 6 శాతం పతనమై రూ. 43.20 వద్ద కనిష్ట స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం వార్త రాస్తున్న సమయంలో మధ్యాహ్నం 2 గంటలకు దాదాపు 5 శాతం నష్టంతో రూ. 43.78 వద్ద ఉంది. మార్కెట్ విలువ చూస్తే రూ. 18.29 వేల కోట్లుగా ఉంది. 30 ఏళ్ల క్రితం రైతు వద్ద రూ.500 లంచం.. రిటైర్ అయిన తర్వాత దోషిగా తేలడంతో జైలు

ఓలా ఎలక్ట్రిక్ 2017లో ప్రారంభమైంది. 2024 ఆగస్టు 9న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయింది. ఐపీఓ ధర కేవలం రూ. 76 కాగా, రూ. 91.20 వద్ద లిస్ట్ అయింది. కానీ, ఆ తర్వాత షేరు విలువ పడిపోతూ వస్తోంది. దీనికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయి.

ఓలా స్కూటర్ల నాణ్యత, బ్యాటరీ సమస్యలు, సర్వీసింగ్‌పై చాలా మంది వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇది కంపెనీపై నమ్మకాన్ని తగ్గిస్తోంది. అలాగే, ప్రభుత్వ నియంత్రణ సంస్థల నుంచి కొన్ని దర్యాప్తులు జరుగుతున్నాయి. దీనివల్ల పెట్టుబడిదారులు ఆందోళన చెందుతున్నారు. బజాజ్, టీవీఎస్ వంటి పెద్ద ఆటోమొబైల్ కంపెనీలు కూడా ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి రావడంతో ఓలాకు పోటీ పెరిగింది. దీంతో మార్కెట్లో ఓలా వాటా తగ్గుతోంది. గత 12 నెలల్లో ఓలా ఎలక్ట్రిక్ షేరు విలువ 51 శాతం తగ్గింది. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో కంపెనీ రూ.870 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. ఇది అంతకుముందు సంవత్సరం కంటే రెట్టింపు కావడం గమనార్హం. బ్లాక్‌డీల్ జరగడంతో కంపెనీ షేర్లపై ఒత్తిడి పెరిగింది. మరోవైపు భారత స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ఉండటం కూడా ఓలా షేర్ల పతనానికి కారణం. వార్త రాసే సమయంలో సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా నష్టంతో 82 వేల మార్కు వద్ద ఉంది. నిఫ్టీ 80 పాయింట్లు తగ్గి 25 వేల వద్ద కొనసాగుతోంది.

# రూ. 35 లక్షల కోట్ల సంపద.. అయినా సాదాసీదా జీవితం గడుపుతున్న ఎలాన్ మస్క్.



**న్యూఢిల్లీ-నవభూమి:** టెస్లా, స్పేస్ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) వంటి దిగ్గజ సంస్థల అధినేత ఎలాన్ మస్క్.. తనకున్న అపారమైన సంపదకు భిన్నంగా చాలా సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. ఆయన దాదాపు 409 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో రూ. 35 లక్షల కోట్లకుపైగా) నికర విలువ కలిగిన వ్యక్తి. అయినా విలాసవంతమైన ఇళ్లు, ఖరీదైన ఆహారం, కార్ల వంటి వాటిపై డబ్బు ఖర్చు చేయకుండా వాటికి దూరంగా ఉంటున్నారు. చాలా తక్కువ, సింపుల్ వస్తువులతో నిరాడంబరంగా జీవించడానికి ఇష్టపడతారు. 2020లో తన ఆస్తులన్నీ అమ్మేసి ఇల్లు కూడా లేకుండా స్నేహితుల ఇళ్లలో ఉన్నారు. దీనికి గల కారణాలను ఆయన స్వయంగా వెల్లడించారు. వస్తువులు బరువుగా మారుస్తాయని, దాడి చేసే సాధనంలా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన ఎప్పుడూ సొంతం చేసుకోకూడదని భావించిన ఐదు విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఎలాన్ మస్క్ చాలా సాధారణ జీవితాన్ని గడపడానికి ఇష్టపడతారు. ఆయన తన సంపదనంతా తన కంపెనీల అభివృద్ధికి ఉపయోగిస్తారు. వ్యక్తిగత అవసరాలకు పెద్దగా ఖర్చు చేయరు. చాలామంది బిలియనీర్లు విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి ఇష్టపడతారు. కానీ మస్క్ మాత్రం అందుకు భిన్నం. మస్క్ 2020- 2021 మధ్య కాలిఫోర్నియాలోని తన ఏడు ఇళ్లను దాదాపు 100 మిలియన్ డాలర్లకు అమ్మేశాడు. ఆ తర్వాత టెక్సాస్‌లోని స్పేస్ఎక్స్ సైట్ దగ్గర ఒక చిన్న ఇంట్లోకి మారారు. ఇది కేవలం 375 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. దీని విలువ 50 వేల డాలర్లు. “నేను దాదాపు అన్ని భౌతిక వస్తువులను అమ్ముతున్నాను. నాకు ఇల్లు ఉండదు” అని ఆయన ట్వీట్ చేశారు. అంటే ఆయనకు అప్పుడు సొంత ఇల్లు కూడా లేదు.

మస్క్ తన చిన్ననాటి రోజుల్లో చాలా పేదరికంలో జీవించారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను ఫాస్ట్ ఫుడ్‌పై ఆధారపడి జీవించానని.. తన దగ్గర ఉన్న డబ్బునంతా తన వ్యాపారం కోసమే ఖర్చు చేసేవాడినని తెలిపారు. 17 ఏళ్ల వయసులో ఆహారం కోసం రోజుకు ఒక డాలర్‌తో జీవించగలనా అని పరీక్షించుకున్నానని ఆయన చెప్పారు. “అమెరికాలో మిమ్మల్ని మీరు బ్రతికించుకోవడం చాలా సులభం. కాబట్టి నా జీవనశైలి చాలా తక్కువ స్థాయిలో ఉండేది. నా కంప్యూటర్‌తో ఒక చిన్న అపార్ట్‌మెంట్‌లో ఉంటే పర్వాలేదు, ఆకలితో ఉండను అని అనుకున్నాను” అని మస్క్ అన్నారు. అంటే ఆయన ఖరీదైన ఆహారం కూడా తినరు.

# యుద్ధంలోకి అమెరికా.. భగ్గుమన్న ‘చమురు’ ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలోకి అగ్రరాజ్యం అమెరికా అడుగుపెట్టింది. ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై దాడి చేసింది. ఈ క్రమంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు సోమవారం ఒక్కసారిగా పెరిగాయి. 2 శాతానికి పైగా దూసుకెళ్లాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య వివాదం తీవ్ర స్థాయికి చేరడంతో సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందనే ఆందోళనలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని, దేశంలో తగినంత ముడి చమురు సరఫరా ఉందని, పలు మార్గాల ద్వారా చమురు అందుబాటులో ఉందని తెలిపింది. సోమవారం ఉదయం 7:45 గంటల ప్రాంతంలో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర బ్యారెల్‌కు 78.66 డాలర్లకు ఎగబాకింది. ఇది మునుపటి ముగింపు ధర కంటే 2.14 శాతం ఎక్కువ. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ఫ్యూచర్స్ ధర 2.06 శాతం పెరిగి బ్యారెల్‌కు 75.36 డాలర్లకు చేరుకుంది. పశ్చిమ ఆసియా యుద్ధంలో అమెరికా ప్రత్యక్షంగా పాల్గొనడంతో, ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసే అవకాశాల ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఈ జలసంధి ద్వారా ప్రపంచ ముడి చమురులో దాదాపు 20 శాతం రవాణా జరుగుతుంది. ఇరాన్ పార్లమెంట్ ఇప్పటికే హార్ముజ్ జలసంధిని దిగ్బంధించాలని ఓటు వేసిందని ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. అయితే, ఈ ప్రతిపాదనకు దేశంలోని సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆమోదం అవసరం. ప్రస్తుతం ఇరాన్ రోజుకు 3.3 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును ఉత్పత్తి చేస్తోంది, ఇందులో 1.8-2.0 మిలియన్ బ్యారెళ్లను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇరాన్ చమురు సౌకర్యాలపై దాడులు జరిగినట్లు సమాచారం. అయితే నష్టం ఎంత జరిగిందనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. గల్ఫ్‌లోని ఇతర ప్రధాన చమురు ఉత్పత్తిదారులను కూడా ఈ ప్రాంతీయ వివాదంలోకి లాగే ప్రమాదం ఉంది.

అమెరికా ఆంక్షల కారణంగా భారతదేశం నేరుగా ఇరాన్ నుంచి ముడి చమురును కొనుగోలు చేయడం లేదు. అయితే జలసంధిని దిగ్బంధిస్తే భారతదేశంపై గణనీయమైన వ్యయ భారం పడే అవకాశం ఉంది. ఇరాక్, సౌదీ అరేబియా, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి హార్ముజ్ జలసంధి ద్వారా వచ్చే ముడి చమురు సరఫరాలు భారతదేశ మొత్తం దిగుమతుల్లో దాదాపు సగానికి సమానం. దేశ సహజ వాయువు దిగుమతుల్లో దాదాపు 60 శాతం ఈ మార్గం గుండానే వస్తోంది. ఈ సంఘటనలు ఇంధన మార్కెట్‌పై, భారత్ వంటి చమురు దిగుమతిదారులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం పశ్చిమ ఆసియాలోని సంఘర్షణను నిశితంగా పరిశీలిస్తోంది. దేశం గత కొన్నేళ్లుగా సరఫరాలను వైవిధ్యపరిచిందని, దాని సరఫరాల్లో ఎక్కువ భాగం హార్ముజ్ జలసంధి ద్వారా రాదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి అన్నారు. విదేశాంగ విధానం, వాణిజ్య మంత్రిత్వ శాఖలతో సహా సంబంధిత మంత్రిత్వ శాఖలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. పరిస్థితిని అంచనా వేయడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

**దేశీయంగా పెట్రోల్ ధరలు ఇవే..**

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగినా ప్రస్తుతానికి దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం హైదరాబాద్ ప్రాంతంలో లీటర్ పెట్రోల్ ధర రూ.107.45 స్థాయిలో ఉంది. లీటర్ డీజిల్ ధర రూ.95.69 వద్ద ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో చూసుకుంటే లీటర్ డీజిల్ ధర రూ. 87.71 స్థాయిలో ఉంది. అలాగే లీటర్ పెట్రోల్ ధర దేశ రాజధానిలో రూ. 94.81 వద్ద అమ్ముడవుతోంది.

## జూలై 2025లో బ్యాంకు సెలవులు.. ఇదే పూర్తి లిస్ట్..




**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు జూలై నెలలో బ్యాంకులకు సంబంధించి ఏదైనా పని కోసం వెళ్లాలని చూస్తున్నారా. అయితే అంతకు ముందే జూలై నెలలో బ్యాంకులు ఎప్పుడు బంద్ ఉంటాయి, ఎప్పుడు పనిచేస్తాయనే విషయాలను తెలుసుకోండి మరి. లేదంటే సెలవుల రోజు మీరు తెలియకుండా బ్యాంకు పనుల కోసం వెళితే మాత్రం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రతి నెల ప్రారంభానికి ముందు బ్యాంకు సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేస్తుంది. దీని ప్రకారం ఈసారి జూలై నెలలో 13 రోజులు బ్యాంకులకు సెలవు ఉంటుంది. ఈ క్రమంలో భారతదేశంలోని ఏ రాష్ట్రం లేదా నగరంలో, ఏ కారణంతో బ్యాంకులు మూసివేయబడతాయో తెలుసుకోవచ్చు.

3 జూలై 2025- ఖర్చీ పూజ సందర్భంగా అగర్తలాలో బ్యాంకులు మూసివేయబడతాయి

5 జూలై 2025- గురు హర్‌గోబింద్ జీ పుట్టినరోజు సందర్భంగా జమ్మూ శ్రీనగర్‌లో బ్యాంకులు బంద్ ఉంటాయి

6 జూలై 2025- ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

12 జూలై 2025- నెలలో రెండో శనివారం దేశంలోని అన్ని బ్యాంకులకు హాలిడే

13 జూలై 2025- ఆదివారం కారణంగా అన్ని బ్యాంకులకు వారాంతపు సెలవు

14 జూలై 2025- బెహ్ దీంక్లాం కారణంగా షిల్లాంగ్‌లో బ్యాంకులకు సెలవు

16 జూలై 2025- హరేలా పండుగ కారణంగా డెహ్రాడూన్‌లో బ్యాంకులు మూసివేయబడతాయి

17 జూలై 2025- ఉ తిరోత్ సింగ్ వర్ధంతి సందర్భంగా షిల్లాంగ్‌లో బ్యాంకులకు సెలవు

19 జూలై 2025- కేర్ పూజ సందర్భంగా అగర్తలాలో బ్యాంకులకు హాలిడే

20 జూలై 2025- ఆదివారం వారాంతపు సెలవు

26 జూలై 2025- ఈ నెలలో నాలుగో శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

27 జూలై 2025- ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు హాలిడే

28 జూలై 2025- ద్రుక్పా షె జీ సందర్భంగా గాంగ్‌టక్‌లో బ్యాంకులు బంద్ ఉంటాయి

**బ్యాంకులు 13 రోజులు బంద్**

ఆదివారం, రెండో, నాలుగో శనివారం కాకుండా, ఇతర ప్రత్యేక కారణాల వల్ల కూడా బ్యాంకులు మూసివేయబడవచ్చు. బ్యాంకు సెలవు రోజుల్లో, మీరు ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకుని మీ ఆర్థిక పనులను సులభంగా నిర్వహించుకోవచ్చు. డిజిటల్ చెల్లింపులు చేయడం, బ్యాంక్ అకౌంట్ బ్యాలెన్స్ తనిఖీ చేయడం వంటి సేవలు బ్యాంకు సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటాయి. ఈ విధంగా, బ్యాంకు సెలవులు మీకు అనుకూలంగా లేకపోయినా, ఆన్‌లైన్ సదుపాయాలు మీ అనేక పనులను సాఫీగా, వేగంగా చేసుకోవడానికి సహాయపడతాయి.

## గుడ్ న్యూస్.. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ హెూంలోన్ వడ్డీ రేట్ల తగ్గింపు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ కస్టమర్లకు గుడ్ న్యూస్ తెలిపింది. శనివారం కొత్త గృహ రుణాలపై వడ్డీ రేటును 50 బేసిస్ పాయింట్లు (0.50%) తగ్గించినట్లు ప్రకటించింది. ఈ సవరణతో కొత్త గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఇప్పుడు 7.50% నుంచి మొదలవుతాయి. ఈ మార్పు జూన్ 19 నుంచి, సంస్థ 36వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అమలులోకి వచ్చింది. ఈ నిర్ణయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ ఇటీవల ప్రకటించిన రెపో రేటు తగ్గింపులను అనుసరించి తీసుకున్నారు. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఈ ప్రయోజనాన్ని కొత్త గృహ రుణ కస్టమర్లకు అందజేస్తూ, రుణాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మా సంస్థ 36వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గృహ యాజమాన్యాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ త్రిభువన్ తెలిపారు. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు, ఆర్‌బీఐ నిర్ణయాలకు అనుగుణంగా కస్టమర్లకు ప్రయోజనాలను అందిస్తున్నారు. ఈ చర్యతో మధ్యస్థ ఆదాయ విభాగాలలో గృహ డిమాండ్‌కు మరింత ఊపు వస్తుందని ఆయా వర్గాలు భావిస్తున్నాయి.

ఇతర బ్యాంకులు కూడా..ఈ వారం ప్రారంభంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రెపో రేటు తగ్గింపును అనుసరించి తన రుణ రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ తగ్గింపుతో ఎస్‌బీఐ రెపో లింక్డ్ లెండింగ్ రేట్ 7.75%కి చేరుకుంది. అలాగే, ఎస్‌బీఐ ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్డ్ లెండింగ్ రేట్ కూడా 8.65% నుంచి 8.15%కి తగ్గించారు. ఈ సవరణలు జూన్ 15 నుంచి అమలులోకి వచ్చాయి. ఆర్‌బీఐ చర్యను అనుసరించి, చాలా బ్యాంకులు తమ రుణ రేట్లను తగ్గించాయి. తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా తన రుణ రేటును తగ్గించి, 3 కోట్ల రూపాయల కంటే తక్కువ మొత్తంతో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు గరిష్టంగా 6.6% వడ్డీ రేటును అందిస్తోంది.

# ఆర్‌బీఐ మరో గొప్ప నిర్ణయం.. ఇక అలాంటి వారికి చెక్

**న్యూఢిల్లీ-నవభూమి:**మన దేశంలో డిజిటల్ పేమెంట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) అందుబాటులోకి వచ్చిన తర్వాత డిజిటల్ చెల్లింపులో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. అయితే, అదే స్థాయిలో మోసాలూ పెరిగాయి. డిజిటల్ పేమెంట్లలో సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు సరికొత్త పంథాలో మోసాలు చేస్తున్నారు. పెద్ద మొత్తంలో నగదు కాజేస్తున్నారు. సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలాంటి డిజిటల్ పేమెంట్ల మోసాలను నిరోధించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సన్నద్ధమైంది. సరికొత్త డిజిటల్ ప్లాట్ ఫామ్ తీసుకొస్తోంది. ఆర్‌బీఐ మార్గదర్శకత్వంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గా డిజిటల్ చెల్లింపుల ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్ వ్యవస్థను అభివృద్ధి చేయనుంది. దీనిని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు కలిసి అభివృద్ధి చేస్తాయి. రియల్ టైమ్ ఇంటెలిజెన్స్ షేరింగ్, సమీకరణతో ఈ ప్లాట్ ఫామ్ పని చేస్తూ మోసాలను అరికట్టే వ్యవస్థను బలోపేతం చేస్తుంది. దీంతో మోసపూరిత డిజిటల్ పేమెంట్లను నిరోధిస్తుందని సంబంధిత ఆర్‌బీఐ వర్గాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో ఈ కొత్త డీపీఐపీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపాయి. ప్రతిపాదిత డిపాజిట్ పేమెంట్స్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్‌ను ఖరారు చేసేందుకు ఈ నెల ప్రారంభంలోనే అత్యున్నత స్థాయి సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఇందులో బ్యాంకుల ఉన్నతాధికారులు, ఆర్‌బీఐ ఉన్నతాధికారులు, ఇతర వాటాదారులు పాల్గొన్నట్లు సమాచారం. వచ్చే రెండు నెలల కాలంలో ఈ ప్లాట్ ఫామ్ కార్యకలాపాలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యకలాపాలు ప్రారంభమయ్యాక మోస పూరిత సంస్థలను గుర్తించేందుకు కొత్త వ్యవస్థ డీపీఐపీ పలు మార్గాల్లో డేటాను సేకరించనుంది. అ డేటాను విశ్లేషించనుంది. రియల్ టైమ్ డేటా షేరింగ్ ద్వారా మోసపూరిత సంస్థలు, స్కామ్‌లను గుర్తిస్తుంది. భద్రమైన ట్రాన్సాక్షన్లు జరిగేలా చూస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఈ ఏడాది ప్రారంభం నుంచి వరుసగా మూడు ద్వైమాసిక సమీక్ష సమావేశాల్లో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పించింది. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారాన్ని తగ్గించింది. రెపో రేటును వరుసగా 25, 25, 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది.

## ఆ సీక్వెన్స్ 'పెద్ది'కి మేజర్ హైలెట్



గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న చిత్రం 'పెద్ది' నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం భారీ యాక్షన్ నైట్ సీక్వెన్స్ షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాకు డీఓపీగా పని చేస్తున్న రత్నవేలు 'పెద్ది' సెట్స్ నుంచి పవర్ ఫుల్ మోమెంట్‌ను షేర్ చేశారు. గ్లోబల్ స్టార్‌తో భారీ నైట్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నట్లు తెలియజేశారు. ఈ స్టిల్‌లో రామ్ చరణ్ ఇంటెన్స్ అండ్ బీస్ట్ మోడ్‌లో కనిపించారు. ప్రస్తుతం ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫొటో వైరల్ అవుతుంది. సినిమాలో ఈ సీక్వెన్స్ మేజర్ హైలెట్‌గా ఉండబోతోందని టీమ్ చెబుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.



## యాయిరే యాయిరే వారేవా ఇది ఏం జోరే



యాయిరే యాయిరే వారేవా ఇది ఏం జోరే... యాయిరే యాయిరే ఈ జోరుకు నా జోహారే.. కళ్ళలో కలలుంటే గుండెల్లో దమ్ముంటే... రోజు రంగేళిలే రంగ్ రంగ్ రంగేళిలే.. యాయిరే యాయిరే వారేవా ఇది ఎంజోరె... యాయిరే యాయిరే ఈ జోరుకు నా జోహారే కళ్ళలో కలలుంటే గుండెల్లో దమ్ముంటే ..... రోజు రంగేళిలే రంగ్ రంగ్ రంగేళిలే..... రంగీలా సినిమాలోని ఈ పాటను కానీ, ఇందులో అభినయించిన ఊర్మిళను కానీ 90ల నాటి యూత్ ఇంకా మర్చిపోలేదు. ఇప్పటికీ ఈ పాట యూట్యూబ్ లో ట్రెండ్ సెట్టర్. ఊర్మిళ మటోండ్కర్ అందమైన హావభావాలు, టీజింగ్ యాటిట్యూడ్ కి ఫిదా కాని వారు లేరు. సినిమా హిస్టరీలో తమకంటూ ఒక పేజీని లిఖించుకున్న అరుదైన నటీమణులు కొందరే ఉంటారు. అందులో ఊర్మిళ పేరు కూడా ఉంది అంటే దానికి కారణం రంగీలా సినిమా. రకుల్ సమ్మోహన రూపానికి ఫిదా ఇటీవల ఊర్మిళ నటనలోకి రీఎంట్రీ కోసం తహతహలాడుతున్నారని కథనాలొచ్చాయి. దీనికోసం పర్ఫెక్ట్ ఫిట్ లుక్ కి మారారని కూడా ముంబై మీడియా ఊదరగొడుతోంది. తాజాగా ఊర్మిళ లుక్ కి సంబంధించిన కొన్ని ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారాయి. ఈ అందమైన వెటరన్ నటి ఎంతో ప్లెజెంట్ గా చుట్టూ ఉన్న పరిసరాలను ఆస్వాధిస్తోంది. బ్లాక్ ఫ్రాక్ ధరించి ఊర్మిళ ఎంతో ఫిట్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది.

## రష్మికపై ప్రశంసలు..



నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధిం చాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడు దలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. డే బై డే టికెట్లు తెగుతూనే ఉన్నాయి. షోలు యాడ్ అవుతూనే ఉన్నాయి. స్క్రీన్ల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.'కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, "శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది" అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణం లో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ " నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా . సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది.

## ట్రెడిషనల్ అవతార్‌తో ఆకర్షిస్తున్న ప్రియా ప్రకాష్



ప్రియా సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ సంపాదించింది. తాజాగా ఈ బ్యూటీ అందమైన ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఒకే ఒక్క వింక్ తో వరల్డ్ ఫేమస్ అయింది ప్రియా ప్రకాష్ వారియర్. నటించిన మొదటి సినిమా 'ఒరు అదార్ లవ్' సక్సెస్ సాధించకపోయినా, ప్రియా ప్రకాష్ కెరీర్‌కి ఎలాంటి ఇబ్బందీ ఎదురవ్వలేదు. ప్రస్తుతం మాలీవుడ్, కోలీవుడ్‌తో పాటు ఇరుగు పొరుగు పరిశ్రమల్లోను అవకాశాలు అందుకుంటోంది. ప్రియా సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ సంపాదించింది. తాజాగా ఈ బ్యూటీ అందమైన ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈ ఫోటోషూట్ లో పూర్తిగా ట్రెడిషనల్ అవతార్ లో కనిపించింది. బంగారం నీలం రంగు మెరుపుల చమ్కీలతో రూపొందించిన బ్లౌజ్, కాంబినేషన్ పరికిణీలో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ప్రియా నేచురల్ అందాలు యువతరాన్ని ఆకర్షించాయి. %శూశ్రీంశీ =ఘుం% - యాయిరే యాయిరే వారేవా ఇది ఏం జోరే ప్రియా తదుపరి రెండు హిందీ థ్రిల్లర్ చిత్రాలతో అభిమానుల ముందుకు వస్తోంది. సహజ ఆకర్షణ, మృధువైన వ్యక్తిత్వంతో ఆకర్షించే ప్రియా హిందీ చిత్రసీమలో నిలదొక్కుకోవాలని కలలు కంటోంది. ప్రస్తుత ప్రయత్నాలు ఏ మేరకు సఫలమవుతాయో వేచి చూడాలి.

## పవన్ కళ్యాణ్ రేంజే వేరు.. ఆయన ధరించిన చెప్పుల ధర ఎంతో తెలుసా?

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకవైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా ఉన్నారు. ఆయన ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ అనే చిత్రం చేసున్నాడు. ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటూనే మధ్య మధ్యలో పలు రాజకీయ కార్యక్రమాలకి హాజరు అవుతున్నారు. ఇటీవల యోగాంధ్ర కార్యక్రమానికి హాజరైన పవన్ రీసెంట్‌గా మదురైలో జరిగిన మురుగన్ భక్తుల సదస్సులో పాల్గొని ఉజ్వలమైన ప్రసంగం చేశారు. "మురుగన్ నామస్మరణతో ఏ శత్రువైనా పారిపోతాడు" అనే ఆశయాన్ని ప్రతిపాదిస్తూ ధర్మం మార్గంలో ముందుకెళ్లాలంటూ పిలుపునిచ్చారు. వీరవేల్ మురుగన్ పై ఆత్మవిశ్వాసంతో విజయాన్ని సాధించవచ్చని చెప్పారు. అయితే పవన్ కళ్యాణ్ లుక్ ఇటీవల చర్చనీయాంశంగా మారింది. ఆ మధ్య కుంభమేళాకి వెళ్లిన సమయంలో పవన్ లుక్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. కాని కొద్ది రోజుల నుండి పవన్ చాలా హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడు. పవన్ బరువు కూడా తగ్గడంతో ఆయన లుక్ అందరిని ఆకట్టుకుంటుంది. అయితే పవన్ కళ్యాణ్ తాజాగా వైట్ అండ్ వైట్ పంచె, షర్ట్, బ్లాక్ గాగుల్స్ ధరించి విమానం దిగి నడుచుకుంటూ వస్తుండగా, ఆయన స్వాగ్ చూసి పవన్ అభిమానులు పిచ్చెక్కిపోతున్నారు. ఏమున్నాడురా బాబు అంటూ నెటిజన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మరోవైపు



పవన్ ఇదే సమయంలో ధరించిన చెప్పులు అందరి దృష్టిని ఆకర్షించాయి. చూడడానికి చాలా స్పెషల్‌గా ఉన్న ఈ చెప్పులు నిక్ కామ్ బ్రాండ్ కు చెందినవి.వీటి ధర రూ. 7 వేలు. ఈ ధర చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఒక స్టార్ హీరో, డిప్యూటీ సీఎం అయిన పవన్ ఈ మాత్రం ధర ఉన్న చెప్పులు ధరించకపోతే ఎలా అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే, పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హరీశ్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ , సుజీత్ డైరెక్షన్‌లో సఓజీ చిత్రాల్లో నటిస్తున్నారు.ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఇక క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. ఈ సినిమాను జులై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నారు.

## దిల్ రాజు భార్యలో టాలెంట్ మాములుగా లేదు..



ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన మొదటి భార్య అనిత అనారోగ్యంతో చనిపోవడంతో తేజస్విని అనే యువతిని రెండో వివాహం చేసుకున్నాడు. ఆమె అసలు పేరు వైఘారెడ్డి కాగా, ఇద్దరి జాతకాలను బట్టి పేరును మార్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. మొదటి భార్య అనిత మరణాంతరం దిల్ రాజు ఒంటరిగా ఉంటున్నేపథ్యంలో అతనికి తోడుగా ఉండేందుకు జీవిత భాగస్వామి అవసరమని కుటుంబ సభ్యులు ఒత్తిడి చేయగా, ఆయన రెండో పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు ఈ దంపతులకి ఓ బుడతడు కూడా ఉన్నాడు. అయితే తేజస్విని సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో అప్పుడప్పుడు పోస్టులు షేర్ చేస్తూ ఉంటారు.ఇంతకు ముందు ఎక్కువగా భర్త దిల్ రాజు, తనయుడు అన్వి రెడ్డితో కలిసి దిగిన ఫొటోలు లేదా వీడియోలు షేర్ చేసేది. కానీ ఇటీవలి కాలంలో ఆవిడ పర్సనల్ ఫొటోలు ఎక్కువగా షేర్ చేస్తున్నారు. అలాగే భర్తతో కలిసి ఫారిన్ వెకేషన్ వెళ్ళినప్పుడు సైతం అక్కడ తీసుకున్న ఫొటోలు వీడియోలు షేర్ చేస్తూ నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తుంది. గతేడాది ఇంత ఎక్కువగా సోషల్ మీడియాలో పోస్టులు చేయని తేజస్విని ఈ మధ్య మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. శనివారం జూన్ 21 న ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా దేశమంతా ఘనంగా యోగా డే సెలబ్రేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అనేకమంది సెలబ్రిటీలు యోగాసనాలు వేసి ఆ ఫోటోలను తమ సోషల్ మీడియాలో షేర్ చేసారు.ఈ నేపథ్యంలో దిల్ రాజు భార్య తేజస్విని కూడా యోగా డే సందర్భంగా ప్రత్యేకమైన వీడయో షేర్ చేసింది.

## అరుదైన అవార్డును అందుకున్న రాజాసాబ్ బ్యూటీ



మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ అరుదైన అవార్డును అందుకుంది. ముంబైలో జరిగిన ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్ లో పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ గా అవార్డును దక్కించుకుంది. ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్.. ఓటీటీ, వెబ్ ఎంటర్ టైన్ మెంట్ కు సంబంధించిన బిగ్గెస్ట్ అవార్డ్స్ గా ఈ సంస్థకు పేరుంది. ఇక ఈ అవార్డును అందుకున్న మాళవిక.. తన ఆనందాన్ని అభిమానులతో పంచుకుంది. ఆ వేడుకకు సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తూ.. ఐడబ్ల్యూఎంబజ్ డిజిటల్ అవార్డ్స్ బృందానికి ధన్యవాదాలు తెలిపింది. అంతేకాకుండా తనను ఇంత గ్లామర్ గా చూపించడం తో పాటు ఆ వేడుక మొత్తం తనను ఎంతో సరదాగా, మరింత ఫన్ గా ఉంచిన తన టీమ్ కు పెద్ద హగ్ ఇస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం మాళవిక ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారాయి. మాళవిక మోహనన్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ గుహన్ కుమార్తెగా మాళవిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అయితే సొంతగడ్డపై విజయాన్ని అందుకోలేకపోయిన మాళవిక తమిళ్ లో విజయ్ సరసన మాస్టర్ సినిమాతో ఎంట్రీ ఇచ్చి ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ తరువాత ధనుష్, విక్రమ్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక ది రాజాసాబ్ సినిమాతో మాళవిక తెలుగుకు పరిచయం కానుంది. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి మారుతీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ది కుమార్ కూడా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన టీజర్ లో మాళవిక హైలైట్ గా కనిపించింది.

## సంబరాల నిబంధనలు కఠినతరం




**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్ విజేత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సంబరాలు తీవ్ర విషాదంగా మారిన నేపథ్యంలో బీసీసీఐ కఠిన నిబంధనలు ప్రవేశపెట్టింది. ఇక మీదట ఐపీఎల్ విక్టరీ ఈవెంట్‌ను నిర్వహించాలనుకొంటే బోర్డు రూపొందించిన నిబంధనలను కచ్చితంగా అనుసరించాల్సిందేనని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశాడు. బోర్డు రూల్స్ ప్రకారం ఇక మీదట టైటిల్ నెగ్గిన 3-4 రోజుల్లోపు సంబరాలకు అనుమతిలేదు. అలాగే హడావుడిగా ఏ కార్యక్రమాన్నీ నిర్వహించకూడదు. ఏ విధమైన సెలెబ్రేషన్స్ చేయాలన్నా బీసీసీఐ నుంచి ముందస్తుగా లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు, స్థానిక సంస్థల నుంచి క్లియరెన్స్ తప్పనిసరి. పరేడ్‌లో పాల్గొనే జట్టుకు 4-5 అంచెల భద్రతను ఏర్పాటు చేయాలి. ఎయిర్‌పోర్ట్ నుంచి ఈవెంట్ వేదిక వరకు తగినంత భద్రత ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఈవెంట్ సందర్భంగా ఆటగాళ్లకు, సహాయ సిబ్బందికి కట్టుదిట్టమైన రక్షణ ఉండేలా చూసుకోవాలి. ఈనెల 4న బెంగళూరులో నిర్వహించిన ఆర్సీబీ విక్టరీ సంబరాల్లో తొక్కిసలాట కారణంగా 11 మంది మృతి చెందగా.. ఎంతో మంది గాయాలపాలయ్యారు. ప్రమాదాన్ని ముందే ఊహించిన బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు అనుమతి నిరాకరించినా.. ఫ్రాంచైజీ మాత్రం విక్టరీ పరేడ్‌ను ప్రకటించింది. చిన్నస్వామి స్టేడియం వద్దకు సామర్థ్యానికి మించి ఫ్యాన్స్ చేరుకోవడం తొక్కిసలాటకు దారితీసింది. ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కర్ణాటక ప్రభుత్వం బీసీసీఐ, ఫ్రాంచైజీనే దీనికి బాధ్యత వహించాలని చెప్పింది.

## ఆధిక్యం స్వల్పమే



**న్యూఢిల్లీ-నవభూమి:** ఫీల్డింగ్ వైఫల్యానికి తోడు బుమ్రా (5/83) మినహా ఇతర బౌలర్లు పెద్దగా రాణించకపోయినా... భారత్‌కు ఆరు పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఊరట దక్కింది. తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ 90/2 స్కోరుతో ఆడుతోంది. క్రీజులో రాహుల్ (47), కెప్టెన్ గిల్ (6) ఉన్నారు. ఇప్పటికి 96 పరుగుల ఆధిక్యంలో ఉన్న భారత్‌కు నాలుగో రోజు ఆట కీలకం కానుంది. బ్యాటర్లు ఏ మేరకు క్రీజులో నిలుస్తారన్నదానిపై ఇంగ్లండ్ ఛేదన ఆధారపడి ఉంటుంది. గెలుపుపై ఆశలు పెట్టుకోవాలంటే కనీసం 300 లక్ష్యమైనా ఆతిథ్య జట్టు ముందుంచాలి. ఇక హ్యారీ బ్రూక్ (99) ఎదురుదాడికి టెయిలెండర్లు కూడా సహకరించడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది. పోప్ (106), స్మిత్ (40), వోక్స్ (38) రాణించారు. బుమ్రాకు 5, ప్రసిద్ధ్‌కు 3, సిరాజ్‌కు 2 వికెట్లు పడ్డాయి. అయితే ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో భారత ఫీల్డర్లు మొత్తం ఐదు క్యాచ్‌లను వదిలేయగా ఇందులో బుమ్రా బౌలింగ్‌లోనివే నాలుగు ఉండడం గమనార్హం. జైస్వాల్ మూడింటిని నేలపాలు చేశాడు.

## చాన్సిస్తే కోచ్‌గా పనిచేస్తా



**న్యూఢిల్లీ-నవభూమి:** భవిష్యత్‌లో టీమిండియా ప్రధాన కోచ్‌గా పనిచేయాలనుందని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తెలిపాడు. అలాగే రాజకీయాల్లోకి వెళ్లాలన్న ఆసక్తి తనకెంతమాత్రం లేదని తేల్చాడు. '2013లో క్రికెట్ నుంచి తప్పుకొన్నాక బీసీసీఐ అధ్యక్షుడిగా పనిచేశా. నాకింకా 53 ఏళ్లే కాబట్టి భవిష్యత్ ఎలా ఉంటుందో చూద్దాం. నాకైతే కోచ్‌గా చేయాలని ఉంది. కోచ్ గంభీర్‌కు అంకితభావం ఎక్కువ. ఈ ఇంగ్లండ్ సిరీస్ అతడికి కీలకం కానుంది. ఇక రాజకీయాలపై ఎలాంటి ఆసక్తి లేదు. ముఖ్యమంత్రి పదవిస్తానన్నా అందులోకి వెళ్లను' అని గంగూలీ స్పష్టం చేశాడు.
విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027లో జరిగే వన్డే వరల్డ్‌కప్ దాకా ఆడడం అంత సులువైన విషయం కాదని గంగూలీ అన్నాడు. 'వరల్డ్‌కప్‌నకు ముందు భారత జట్టు సుమారు 27 వన్డేలు ఆడుతుంది. అంటే ఏడాదికి సుమారు 15 మ్యాచ్‌లు ఆడాల్సిరావడం వారిద్దరికీ కష్టమైన విషయం' అని సౌరవ్ చెప్పుకొచ్చాడు. మరోవైపు 2003 వన్డే వరల్డ్‌కప్ జట్టుకు ఎంపిక చేయనందుకు లక్ష్మణ్ తనతో మూడు నెలలపాటు మాట్లాడలేదని అప్పట్లో కెప్టెన్‌గా ఉన్న దాదా చెప్పాడు. ఆ వరల్డ్‌కప్‌లో లక్ష్మణ్ స్థానంలో దినేష్ మోంగియాను తీసుకున్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**